8వ తరగతి విద్యార్థులు, టీచర్లకు..
ఉచితంగా ట్యాబ్‌లు..
రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న 4,59,564 మంది విద్యార్థులు, బోధించే 59,176 మంది ఉపాధ్యాయులకు రూ.778 కోట్ల బైజూస్ ప్రీలోడెడ్ కంటెంట్ తో రూ.688 కోట్ల విలువైన 5,18,740 శామ్‌సంగ్ ట్యాబ్‌లు ఉచితంగా పంపిణీ.. మొత్తం రూ.1,466 కోట్ల లబ్ధి..
నేడు బాపట్ల జిల్లా, చుండూరు మండలం, యడ్లపల్లిలో లాంఛనంగా ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
21-12-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 321, పేజీలు : 12 వెల : 6.50

8వ తరగతి విద్యార్థులు, టీచర్లకు..
ఉచితంగా ట్యాబ్‌లు..
దాదాపు రూ. 16,500కు పైగా మార్కెట్ విలువ గల ట్యాబ్, దాదాపు రూ. 15,500 విలువ గల కంటెంట్‌తో కలిపి ప్రతి 8వ తరగతి విద్యార్థికి రూ. 32 వేల లబ్ధి..

ఇంగ్లీషు మీడియం తీసుకువస్తూ, క్లాస్ రూమ్ లో సబ్జెక్ట్ టీచర్ కాన్సెప్ట్ తెస్తూ, క్లాస్ బయట కూడా ట్యాబ్‌ల ద్వారా 24 /7 విద్యార్థులు సబ్జెక్ట్ ను నేర్చుకోవడానికి వీలు కల్పిస్తూ.. కేవలం స్థితిమంతుల పిల్లలకే అందుబాటులో ఉన్న ఈ అవకాశాన్ని రాష్ట్రంలోని పేద పిల్లలకు ఒక మంచి మేనమామలా అందిస్తూ.. వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ జగనన్న అందిస్తున్న కానుక..



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
**శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి**

8వ తరగతి విద్యార్థులు, టీచర్లకు..

# ఉచితంగా ట్యాబ్‌లు..

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న **4,59,564** మంది విద్యార్థులు, బోధించే **59,176** మంది ఉపాధ్యాయులకు రూ.**778** కోట్ల బైజూస్ ప్రీలోడెడ్ కంటెంట్ తో రూ.**688** కోట్ల విలువైన **5,18,740** శామ్‌సంగ్ ట్యాబ్‌లు ఉచితంగా పంపిణీ.. మొత్తం రూ.**1,466** కోట్ల లబ్ధి..

నేడు బాపట్ల జిల్లా, చుండూరు మండలం, యడ్లపల్లిలో లాంఛనంగా ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..


## రాష్ట్రవ్యాప్తంగా వారం రోజుల పాటు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం..

పేద విద్యార్థులను గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దేలా, డిజిటల్ విధానంలో పాఠ్యాంశాలు మరింత సులభంగా అర్థమయ్యేలా.. మెరుగైన చదువుల దిశగా.. ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతిలోకి అడుగు పెట్టిన పిమ్మట ప్రతి విద్యార్థికి...

**..ఇకపై ప్రతి ఏటా బైజూస్ కంటెంట్ తో కూడిన ఉచిత ట్యాబ్‌ల పంపిణీ.. ఆఫ్‌లైన్‌లో కూడా పనిచేసే విధంగా చర్యలు తీసుకుంటూ..**

దాదాపు రూ. **16,500**కు పైగా మార్కెట్ విలువ గల ట్యాబ్, దాదాపు రూ. **15,500** విలువ గల కంటెంట్‌తో కలిపి ప్రతి 8వ తరగతి విద్యార్థికి రూ. **32** వేల లబ్ధి..



**4** నుండి **10** వ తరగతి చదువుతున్న **32** లక్షల మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి కంటెంట్ రూపేణా దాదాపు రూ.**15,500** విలువైన రూ.**4,960** కోట్ల బైజూస్ కంటెంట్ ఉచితం..

ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు 2025 విద్యా సం॥లో సీబీఎస్ఈ విధానంలో ఇంగ్లీష్ మీడియంలో 10వ తరగతి పరీక్ష రాసేలా పిల్లలను సన్నద్ధం చేస్తున్న జగనన్న ప్రభుత్వం..

## జగనన్న ప్రభుత్వం బైజూస్ కంటెంట్ తో అందిస్తున్న ట్యాబ్ ప్రత్యేకతలు

పేద విద్యార్థులకు సైతం డిజిటల్ విధానంలో విద్యను అందుబాటులోకి తెస్తూ, తరగతి గదుల్లో చెప్పే పాఠాలను ఇళ్లకు వెళ్లాక కూడా పిల్లలు మరింత క్షుణ్ణంగా, సులభంగా నేర్చుకునేందుకు వీలుగా బైజూస్ కంటెంట్ తో కూడిన ట్యాబ్‌లు ఉచితంగా పంపిణీ...

స్కూళ్లలో ఇంటర్నెట్ సౌకర్యం.. ఇంటి వద్ద ఇంటర్నెట్ సౌకర్యం లేని విద్యార్థులకు ఆఫ్ లైన్ లో కూడా ఎక్కడైనా, ఎప్పుడైనా 24X7 పాఠ్యాంశాలు అందుబాటులో ఉండేలా 8, 9 తరగతుల కంటెంట్ మెమొరీ కార్డు ద్వారా ట్యాబ్ లలో ప్రీలోడ్..

జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో మన విద్యార్థులు మరింత మెరుగ్గా రాణించేలా సన్నద్ధం చేస్తూ సీబీఎస్ఈ సిలబస్ ఆధారంగా యాప్ లో పాఠ్యాంశాల రూపకల్పన..

బైజూస్ ప్రీమియం యాప్ ద్వారా విద్యార్థులకు మ్యాథ్స్, ఫిజిక్స్, బయాలజీ, కెమిస్ట్రీ, హిస్టరీ, జియాలజీ, సివిక్స్ సబ్జెక్ట్ లలో అభ్యసన సులువుగా ఉండేలా ఉచిత ఈ-కంటెంట్.. ప్రతి చాప్టర్‌ను కాన్సెప్ట్ లుగా విభజించి 57 చాప్టర్లలోని 472 కాన్సెప్ట్‌లపై 300 వీడియోలు, 168 సాల్వ్‌డ్ క్వశ్చన్ బ్యాంక్ లు అందుబాటులో..

అర్హులందరికీ క్రమం తప్పకుండా కుల, మత, పార్టీ వివక్షలేకుండా, లంచాలకు తావు లేకుండా పారదర్శకంగా పథకాలు అందిస్తూ..

ఇది విద్యా రంగంలో కేవలం సంస్కరణలపై మాత్రమే
**జగనన్న ప్రభుత్వం గత మూడున్నరేళ్లలో చేసిన వ్యయం...**

| పథకం పేరు | లబ్ధిదారుల సంఖ్య | అందించిన మొత్తం రూ. కోట్లలో |
|---|---|---|
| జగనన్న అమ్మ ఒడి | 44,48,865 | 19,617.53 |
| జగనన్న విద్యా దీవెన | 24,74,544 | 9,051.57 |
| జగనన్న వసతి దీవెన | 18,77,863 | 3,349.57 |
| జగనన్న విద్యా కానుక | 47,32,065 | 2,368.33 |
| 8వ తరగతి విద్యార్థులు, టీచర్లకు ట్యాబ్‌లు (డిసెంబర్ 21 న పంపిణీ... ఇక పై ప్రతి ఏటా 8వ తరగతిలోకి వచ్చే విద్యార్థులకు..) | 5,18,740 | 688.00 |
| జగనన్న గోరు ముద్ద | 43,26,782 | 3,239.43 |
| పాఠశాలల్లో "నాడు - నేడు" మొదటి దశ | 15,634 (స్కూల్స్) | 3,669.00 |
| రెండో దశ | 22,344 (విద్యా సంస్థలు) | 8,000.00 |
| మూడు దశల్లో రూ.16,450 కోట్ల వ్యయంతో మొత్తం 56,572 విద్యా సంస్థల్లో అభివృద్ధి పనులు.. | | |
| వైఎస్సార్ సంపూర్ణ పోషణ | 34,19,875 | 4,895.45 |
| స్వేచ్ఛ (శానిటరీ నాప్ కిన్స్) | 10,01,860 | 32.00 |
| మొత్తం | | 54,910.88* |

★ 17 మెడికల్ కాలేజీలు, ఒక ఫిషరీస్ యూనివర్సిటీ, ఒక ట్రైబల్ ఇంజినీరింగ్ కాలేజ్ కి చేస్తున్న వ్యయం అదనం..

పిల్లలకు సులభంగా పాఠ్యాంశాలు అర్థమయ్యేలా టెక్స్ట్ రూపంలో మాత్రమే కాకుండా మంచి చిత్రాలు, వీడియో, ఆడియో, త్రీ డైమన్షన్ (త్రీడీ) ఫార్ములా, యానిమేషన్లతో రూపొందించిన కంటెంట్..

పిల్లలు తమ అభ్యసనా స్థాయిని స్వయంగా అంచనా వేసుకునేలా అసెస్ మెంట్ విధానం.. ప్రతి చాప్టర్ తరువాత 40-50 ప్రశ్నలు.. వివిధ గ్రేడ్‌లలో మాక్ పరీక్షలు..

ట్యాబ్‌లలో అవాంఛనీయ సైట్లు, యాప్స్‌ను నిరోధించే ప్రత్యేక సాఫ్ట్ వేర్.. 3 ఏళ్ల పాటు సంపూర్ణ వారంటీ.. ఏదైనా సమస్య తలెత్తితే సమీపంలోని సచివాలయాల్లో ఇవ్వండి.. ఒక వారంలో వారు రిపేర్ చేసైనా ఇస్తారు లేదా మార్చి వేరేదైనా ఇస్తారు.. బాధ్యత సచివాలయాలదే..!

ఈ జూన్ కల్లా "నాడు-నేడు" ఫేజ్ 1లో పూర్తయిన 15,634 స్కూల్స్‌లోని 6వ తరగతి పైన 30,032 క్లాస్ రూమ్స్‌లో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ (డిజిటల్ డిస్‌ప్లే బోర్డుల ద్వారా చదువులు).. ఫౌండేషన్, ఫౌండేషన్ ప్లస్ స్కూళ్లలో స్మార్ట్ టీవీల ఏర్పాటు దిశగా అడుగులు..



**థాంక్యూ జగన్ మామయ్య..**

శ్రీ బొత్స సత్యనారాయణ, విద్యా శాఖా మాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారు 21 డిసెంబర్, 2022 నాడు ఉదయం 11 గంటలకు బాపట్ల జిల్లా చుండూరు మండలం యడ్లపల్లి హైస్కూల్ లో ఉచిత ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్ల లైవ్ లో వీక్షించవచ్చు..

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
21-12-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 321, పేజీలు : 12 వెల : 6.50

సిరిల్ రాంఫోసాకే మళ్లీ దక్షిణాఫ్రికా పగ్గాలు 5లో

చిరుధాన్యాల వంటకాలతో ప్రధాని మోడీ లంచ్

# రాష్ట్రంలో 70 ఆక్వా హబ్‌లు

## అనుబంధ రిటైల్ దుకాణాల ద్వారా 40 వేల మందికి ఉపాధి


## పశువులకోసం 175 అంబులెన్స్‌లు నియోజకవర్గానికి ఒకటి ఏర్పాటు: సిఎం జగన్



విజయవాడ, డిసెంబరు20, ప్రభాతవార్త ప్రతినిధి:. ఆక్వారంగంలో మౌలిక సదుపాయాలను మెరుగుపర్చేదిశలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తి స్థాయి కార్యచరణను చేపట్టింది. ఆక్వారంగాల్లో రాష్ట్ర ఆర్థికంగా పరిపుష్టమయ్యే రీతిలో ఈ ప్రణాళిక సిద్ధమగుతుంది. ఆక్వారంగంపై సిఎం జగన్ ఎప్పటికప్పుడు అధికారులనుంచి కీలక సమాచారాన్ని తీసుకుంటూ, పలు మార్గదర్శకాలను జారీ చేస్తున్నారు. ఈ సందర్భం లోనే వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించడంతో పాటుగా, మంచి గిట్టుబాటు ధరలు అందేవిధంగా అధికారులు దృష్టి పెట్టాలని ఆదేశించారు. తద్వారా రైతులకు అదనపు ఆదాయాలు లభించాల న్నారు. ఆక్వారంగానికి సాయం చేస్తుందన్నారు. బోర్ల కింద వరిని సాగుచేసే చోట చిరుధాన్యాలతో పాటుగా, ఇతర ప్రత్యామ్నయ పంట లను వేసేందుకు ప్రోత్సహం ఇవ్వాలన్నారు.

రాష్ట్రంలో 7 ఫిషింగ్ హార్బర్లు, 5 ఫిష్ ల్యాండ్ సెంటర్లలో పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. ఫిషింగ్‌హార్బర్లు, 1ఫిష్‌ల్యాండ్ సెంటర్‌లో పనులు ప్రారంభమయ్యాయన్న అధికారులు మిగిలిన చోట్ల కూడా పనులు ప్రారంభించాలని సిఎం ఆదేశించారు. వచ్చే ఏడాది జూన్-జూలై నాటికి నాలుగు హార్బర్లు ప్రారంభిస్తామన్నారు, రైతులకు పంటలకు మంచి ధర రప్పించాలన్నదే ప్రభుత్వ సంకల్పం అన్నారు. రైతులకు ధరల విషయంలో ఎక్కడ నిరాశ జనక పరిస్థితులు ఉన్నా అధికార యంత్రాంగం కచ్చితంగా మార్కెట్లో జోక్యం చేసుకోవాలన్నారు. ధరల స్థిరీకరణ నిధి ద్వారా రైతులను ఆదుకునే చర్యలు దూకుడుగా ఉండాల న్నారు. మనం మంచి ఉద్దేశంతో రైతు భరోసా కేంద్రాల వ్యవస్థను అందుబాటులో తెచ్చామన్నారు. ఈ వ్యవస్థకు దేశ వ్యాప్తంగా ప్రశంసలు లభిస్తున్నాయన్నారు. ఈ కేంద్రాల ద్వారా నాణ్యత ఉన్న ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు రైతులకు మంచి ధరలకు లభిస్తున్నాయ న్నారు. బయట మార్కెట్లో డీలరు అమ్మే ధరల కన్నా తక్కువ రేట్లకే లభిస్తున్నాయన్నారు. రేట్లలో మోసం లేదన్నారు.

క్వాలిటీలో మోసం ఉండదన్నారు. దేశంలో పరిస్థితులు ఎలా ఉన్నప్ప టికి రాష్ట్రంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు, రైతు భరోసా కేంద్రాల్లో ఆర్డర్లుప్లేస్ చేయగానే వాటిని అందించేందుకు వీలుగా కీలక చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా వ్యవసాయ తరుణాల్లో రైతుల అవసరాలను దృష్టిలో ఉంచు కుని ముందస్తుచర్యలు తీసుకోవాలన్నారు. దీంట్లోభాగంగానే పోటాష్‌ను కుడా తెప్పించుకున్నామన్నారు. ఆర్బీకెలపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు. వారికి ఈ కేంద్రాల ద్వారా ఎమ్మార్పీ ధరలకే నాణ్యమైన సీడ్, ఫీడ్, ఎరువులు రైతులకు అందుబాటులోకి రావడం వారికి ఇష్టంలేనట్లుకన్పిస్తోందన్నారు. అధిక ధరల్లో రైతులు ≫2



## కరోనాపై కేంద్రం హై అలర్ట్

### పలు దేశాల్లో మళ్లీ విజృంభిస్తున్న వైరస్

**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** ప్రపంచంలోని అభివృద్ధిచెందిన దేశాల్లో కరోనా కేసులు పెరుగుతుండటంతో భారత్ ఇపుడు అన్ని రాష్ట్రాలను అప్రమత్తంచేసింది. జపాన్, అమెరికా, బ్రెజిల్, చైనాదేశాల్లో కరోనాకేసులు పెరుగుతున్నాయి. కరోనాపరంగా చైనాలో అయితే వచ్చే ఏడాది నాటికి 60శాతానికిపైగా కరోనా వ్యాప్తిచెందుతుందన్న అధికారిక గణాంకాలు ఉన్నాయి. అలాగే ప్రభుత్వం చెపుతున్న లెక్కలకంటే అనధికారికంగా చైనాలో మరింతమంది మృతి చెందారని పేర్కొంటున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతివారం కనీసం 35 లక్షల కొవిడ్ కేసులు నమోదవుతున్నాయి. ఇన్సాకాగ్ నెట్‌వర్క్‌ను పరికిస్తే కరోనా వైరస్ కేసులను ఎక్కువ ట్రాక్ చేయగలుగుతున్నట్లు తెలుస్తోంది. భారత్‌లోని సార్స్ కోవ్2 జనోమిక్స్ కన్సార్టియం లేదా ఇన్సాకాగ్ మొత్తం 50 ప్రయోగశాలల నెట్‌వర్క్‌ను కలిగిఉంది. కొవిడ్ 19 వైరస్ జన్యు మూలాలను అద్యయనంచేస్తోంది. జపాన్, అమెరికా, కొరియా, బ్రెజిల్ చైనాల్లో ఇపుడు కేసులు పెరుగుతున్నట్లు కేంద్రం గుర్తించింది. అందువల్ల వెంటనే శాంపిల్స్ సేకరించి జన్యు మూలాలను కూడా అధ్యయనం చేయాలని ఇన్సాకాగ్ నివేదించినట్లు ≫2




## విజయవాడ, తిరుపతి రాజమండ్రి ఎయిర్‌పోర్టుల ప్రైవేటీకరణ

**విజయవాడ, డిసెంబరు20, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రం లోని విజయవాడ, తిరుపతి, రాజమండ్రి ఎయిర్‌పోర్టులు ప్రైవేటీకరణ కానున్నాయి. ఇందుకు సంబంధించి పార్లమెంట్‌లో కీలక ప్రకటన చేసింది. నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్ కింద కేంద్ర ప్రభుత్వం 2022-25 మధ్య కాలంలో దేశంలోని 25 విమానాశ్రయాలను లీజుకు ఇవ్వాలని నిర్ణయించగా అందులో ఈ మూడు ఎయిర్ పోర్టులు చోటు చేసుకున్నాయి. విమానాశ్రయాల ప్రైవేటీకరణపై రాజ్యసభలో కేరళ సిపిఎం సభ్యుడు ఎలమారం కరీం ప్రశ్నకు బదులుగా కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి వీకే సింగ్ ఈ విషయం తెలిపారు. ఇప్పటి వరకు దేశంలోని 8 విమానాశ్రయాలను పిపిపి విధానంలో లీజుకు ఇచ్చినట్లు మంత్రి ≫2



సెమి క్రిస్మస్ వేడుకల్లో క్యాండిల్ లైట్ సర్వీస్‌లో సిఎం జగన్

## అధికారంలో ఉన్నవారు ప్రజలకు ఒదిగి ఉండాలి

### సెమీ క్రిస్మస్ వేడుకల్లో సిఎం జగన్

**విజయవాడ, డిసెంబరు20, ప్రభాతవార్త ప్రతినిధి:** అధికారంలో ఉన్న వారు ప్రజలకు ఒదిగి ఉండాలని సిఎం జగన్ వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్రిస్మస్ సందర్భంగా విజయవాడ ఏప్లస్ కన్వెన్షన్‌లో ప్రత్యేక వేడుకలను నిర్వహించింది. క్రైస్తవ సంఘాలకు చెందిన బోధకులు, క్రిస్టియన్ మైనార్టీ ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొని క్రిస్మస్ సందేశాన్ని అందించారు. ఈ వేడుకల్లో భారీ క్రిస్మస్ కేకును సిఎం జగన్ కోశారు. క్యాండిల్ లైట్ ఉత్సవాలను ప్రారంభించారు. వివిధ రంగాల్లో క్రైస్తవ ప్రముఖులకు క్రిస్టియన్ మైనార్టీశాఖ ద్వారా అవార్డులను అందజేసారు. అంతకు ముందు ఆయన సభలో మాట్లాడుతూ కొంత ఉద్వేగానికి లోనవుతూ దేవుని దయ వలన, ప్రజల దీవెలనతో తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలను స్వీకరించాం న్నారు. ఇప్పుడు అధికారంలో ఉన్న మన నుంచి దేవుడు ఆశించేది ఒక్కటేనన్నారు. అధికారం వలన దర్పం పెరగ కూడదు. ప్రజలకు దగ్గరయ్యే కొద్ది ఒదిగి ఉండాలన్నారు. అధికారంలో ఉన్న వాళ్ల ప్రజలకు సేవకులు, వారి అవసరాలకు అనుగుణంగా ఇంకా, ఇంకా ఒదిగి పనిచేయాలన్నారు. ప్రజలకు అవసరమైన సేవలను అందించాలన్నారు. దేవుడి దయ, ప్రజలందరి చల్లని దీవెనలత తాను ఈ స్థానంలో ఉన్నానన్నారు. ఇంకా గొప్ప సేవ చేసే అవకాశం తనకు ఇవ్వాలని మనసారా కోరుకుంటున్నట్లు ఆయన ఆకాంక్షించారు. దేవుని దయ, ప్రజల చల్లనిదీవెన ఉన్నంతకాలం పారదర్శకంగా ప్రభుత్వాన్ని నడిపిస్తారన్నారు. ≫2



## ఐఐటి ఫ్యాకల్టీ రిజర్వేషన్లు పాటించండి

### కేంద్రానికి 'సుప్రీం' ఆదేశాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** దేశంలోని అన్ని ఐఐటిల్లో బోధనావిబాగంలో రిజర్వేషన్లు పాటించాలని కేంద్రానికి సుప్రీంకోర్టు ఆదేశించింది. కొత్త నియామకాలు, పదోన్నతులు, రీసెర్చి డిగ్రీ పథకాలు, కేంద్ర విద్యాసంస్థల్లో టీచర్ల కేడర్‌లో రిజర్వేషన్ల చట్టం 2019ని అమలుచేయాలని ఆదేశించింది. ఎస్ఎన్ పాండే అనే ప్రముఖుడు దాఖలుచేసిన పిటిషన్‌ను విచారించిన సుప్రీం ధర్మాసనం వెంటనే కేంద్రంతో పాటు ఐఐటిలన్నింటికీ కూడా వర్తించేలా ఆదేశాలు జారీచేసింది. ఐఐటిలు పూర్తిస్థాయిలో రిజర్వేషన్ విధానాలు అమలుచేయాలని కోరింది. ఇప్పటి వరకూ మార్గదర్శకాలను ఉల్లంఘించినట్లు సుప్రీం గుర్తించింది. జస్టిస్ ఎంఆర్‌షా, సిటి రవికుమార్ న్యాయమూర్తులున్న బెంచ్‌పైకి విచారణకు వచ్చిన ఈ పిటిషన్‌పై వాదోపవాదనలువిన్న తర్వాత కేంద్ర విద్యాసంస్థలు టీచర్స్ కేడర్ రిజర్వేషన్ చట్టం 2019ను తప్పకుండా అమలు ≫2



ప్రమాదస్థలంలో మృతిచెందిన కూలీలు

## రోడ్డు మరమ్మతు కూలీలపై దూసుకెళ్లిన లారీ

### నెల్లూరు జిల్లా గుడ్లూరులో ఘోర ప్రమాదం

### నలుగురు అక్కడికక్కడే మృతి, పలువురికి గాయాలు

**గుడ్లూరు(నెల్లూరు), డిసెంబరు 20, ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని గుడ్లూరు వద్ద 5వ నెంబరు జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం మంగళవారంజరిగింది. ఈ ప్రమాదంలో రోడ్డు మరమ్మత్తు పనులు చేస్తున్న కూలీలు నలుగురు దుర్మరణం చెందారు. వివరాల్లోకి వెళ్తే... మాధవరావు (45), ఎస్‌కే కాశీం (40), ఓ.సుబ్బానాయుడు(45), సాయి(28), పడమేకల రవీంద్రలు కాంట్రాక్టర్ దగ్గర రోడ్డు పనులు చేస్తుంటారు. ఈ క్రమంలోనే గుడ్లూరులోని జాతీయ రహదారిలో రోడ్డు మరమ్మత్తు పనులు చేస్తుసున్నారు. వీరు మధ్యాహ్నం భోజనంచేసి మళ్లీపనులు ప్రారంభించారు. పనులు చేస్తున్న వారి మీదుగా కావలి-నుంచి ఒంగోలు వెళ్తున్న లారీ అతి వేగంతో దూసుకెళ్లింది. డ్రైవర్ నిద్రమత్తులో అతివేగంతో లారీని నడపడం వల్ల ఆ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. ఉలవపాడుమండలం చాగొల్లు గ్రామా నికి చెందిన మెండ సాయి(28), ≫2

## రాజ్యసభ వైస్‌చైర్మన్ ప్యానెల్లో విజయసాయి

### ప్రకటించిన రాజ్యసభ చైర్మన్



**విశాఖపట్నం (అల్లిపురం), డిసెంబరు 20, ప్రభాత వార్త:** రాజ్య సభ సభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నేత విజయసాయి రెడ్డిని రాజ్యసభ వైస్ చైర్మన్ ప్యానెల్‌లోకి తీసుకుంటున్నట్టు రాజ్యసభ చైర్మన్ జగదీప్‌ధంఖర్ మంగళవారం రాజ్య సభలో ప్రకటించారు. వైస్-చైర్మెన్ల ప్యానెల్‌కు తిరిగి నామినేట్ చేసినందుకు రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్‌దంఖర్, ప్రధాని నరేంద్రమోడీ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిలకు కృతజ్ఞతలు తెలియ జేశారు. తన తోటి సమాచారసభ్యులు సంతృప్తి చెందేలా రాజ్యసభ సజావుగా జరిగేలా తనవంతు ప్రయత్నిస్తానని ఆయన ట్విట్టర్‌లో పేర్కొన్నారు.



## హైడ్రోజన్‌తో నడిచే వందే మెట్రో రైళ్లు

### వచ్చే డిసెంబర్‌లో పట్టాలపైకి

**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** భారత్ రైల్వేలు ఆధునీకరణ దిశగా జట్‌స్పీడుతో పరుగులు పెడుతున్నాయి. వచ్చే ఏడాదికల్లా దేశీయంగా తయారుచేస్తున్న మొట్టమొదటి హైడ్రోజెన్ ఇంధన ఆధారిత ట్రైన్‌ను ప్రవేశపెడుతున్నారు. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ ఈ రైలుకు వందే మెట్రో అని పేరుపెట్టినట్లు తెలిపారు. 1950లోను, 1960లలో డిజైన్ చేసిన రైళ్ల స్థానంలో ఈ వందే మెట్రోలు ఇక పట్టాలపై పరుగులుపెడతాయని చెప్పారు. 2023 డిసెంబరునాటికల్లా మొదటిరైలు పట్టాలెక్కుతుందన్నారు. ఈ డిజైన్ వచ్చే మే లేదా జూన్ నాటికి ఆమోదం పొందుతుందని అన్నారు. వందే మెట్రోరైలు మధ్యతరగతి, నిరుపేదలకు సైతం అందుబాటులోకి వస్తుందని కేంద్ర మంత్రిచెప్పారు. సంపన్నకేటగిరీల కోసం ఎప్పుడూ రైల్వే ఫోకస్ పెట్టడంలేదన్నారు. వారికోసం అనువైన కేటగిరీ ≫2



మంగళవారం మీడియాతో మంత్రి అంబటి

## నాపై ఆరోపణల్లో నిజం లేదు

### మంత్రి అంబటి

**సత్తెనపల్లి (పల్నాడుజిల్లా), డిసెంబరు 20, ప్రభాతవార్త :** ప్రతిపక్షాలు తనపై చేస్తున్న ఆరోపణల్లో ఏ మాత్రం నిజంలేదని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు అన్నారు. మంగళవారం ఇక్కడి విలేకరులతో ఆయన మాట్లాడుతూ చనిపోయిన వారి దగ్గర నుండి డబ్బులు వసూలు చేసే దుర్బుద్ధి, కల్మషమైన మనస్సు తనకు లేదని మంత్రి రాంబాబు అన్నారు. జనసేన పార్టీ నాయకులు వక్రభాష్యం చెప్పి తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. డ్రైయినేజీలో పడి మృతి చెందిన అనీల్‌తో పాటు మరొక వ్యక్తి వీరబ్రహ్మం, రెస్టారెంట్ యజమాని కొండలరావులు కూడా మృతిచెందారని మూడు కుటుంబాలకు న్యాయం చేయాలని తాను ఆలోచించానన్నారు. మృతి చెందిన కార్మికులకు రెస్టారెంట్ యజమాని కొండలరావు కుటుంబసభ్యులు ఒక్కొక్కరికి రూ.2.50 లక్షల చొప్పున మధ్యవర్తుల ద్వారా ఇప్పించారని, అయితే బిల్డింగ్ యజమాని కూడా చనిపోవడంతో ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందగానే ఆ రెండున్న లక్షలు రెస్టారెంట్ ≫2

## ఐక్యంగా దళిత సామాజిక వర్గాలు

### ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి

### మంత్రి మండలిలోనూ 72 శాతం ఆవర్గాలకే




ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

**విజయవాడ, డిసెంబరు20, ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయాలకతీతంగా దళిత సామాజిక వర్గాలు ఐక్యంగా ఉండాలని ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి ఉద్బోధించారు. దళిత నడుమ ఉపకులాల సమస్యలేకుండా అంతా సంఘీభావం, సమన్వయంతో కలిసి ఉన్నప్పుడే సంక్షేమాభివృద్ధి ఫలాలు చేతికి అందుతాయన్నారు. మహిళాభ్యుదయ, పేదవర్గాలకు విద్యా, వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకుని వచ్చిన ఘనత సిఎం జగన్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, మహిళల సంక్షేమానికి ఇచ్చిన ప్రాధాన్యను ఇస్తున్నారన్నారు. ఈ వర్గాలకు ఆయన సొంతం(ఓన్) చేసుకున్నార న్నారు. మంగళవారం ఎన్టీఆర్ జిల్లా నందిగామలో దళిత చైతన్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగిస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఉండే సాధించలేనిదన్నారు. సీఎం జగన్ ఈ వర్గాలన్ని తనవని, వారు విద్యాపరంగా అభివృద్ధి చెందితే పేదరికం ఉండదని భావిస్తారని తెలిపారు.

తమ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ వర్గాలకు పాలన, ఆర్థిక స్వాలంబన, సామాజిక రంగాల్లో అండగా సీఎం జగన్ నిలుస్తున్నారన్నారు. తమ మంత్రి మండలిలో 72 శాతం ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ వర్గాలకు ప్రాధాన్యతను ఇచ్చారన్నారు. రాష్ట్రంలో పరిపాలనా సౌలభ్యం కోసం జిల్లాల పునర్విభజన చేసి అనేక ఫలితాలను సాధిస్తున్నారన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా మూడేళ్లపాలన సాగిందన్నారు. హక్కులు అందరికి సమానంగా ఉండాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నారన్నారు. హక్కులు, వాటి అమలు మధ్య తేడాలను రూపుమాపాలని చర్యలు చేపట్టారన్నారు. రేపు అనేది ప్రతి ఒక్కరికి భవిష్యత్తుపై భరోసా ఇవ్వాలన్నారు.

తన సుదీర్ఘపాదయాత్రలో ఎన్నో సమస్యలను గమనించానన్నారు. వివిధ వర్గాల ప్రజలు ఏంకోరుకుంటున్నారన్నది గమనించానన్నారు. మన రైతులు వారి రెక్కలకు మరింత బలం కావాలని కోరుకుంటున్నారన్నారు. అనేక కారణాలతో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల వారు మంచి భవిష్యత్తు ఉండాలని, వారిలో ఆత్మవిశ్వాసం నింపాలని కోరుకున్నారన్నారుస్థానిక శాసనసభ్యులు డాక్టర్ మొండి జగన్మోహనరావు, శాసనమండలి సభ్యుడు డాక్టర్ మొండితోక జగన్మోహనరావులు విద్యావంతులైనందున, అణచివేతను తెలిసిన వారైనందున రాజకీయాలకతీతంగా ఆత్మీయ సమ్మేళాన్ని నిర్వహించారన్నారు, అందుకే నిర్వాహకుల విజ్ఞప్తి మేరకు తాను రాజకీయాల కతీతంగామాట్లాడుతున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలువర్గాలన్ని కలిసి ఉండాలనే సదుద్దేశం మంచిదన్నారు. ఎక్కడా ఉప కులాలంటూ వేర్పాటు ఉండకూడదన్నారు. ≫2

## కాప్ -15 సదస్సులో జీవ వైవిధ్య ఒప్పందానికి ఆమోదం 5లో



## 23 నుంచి ప్రపంచ తెలుగు మహాసభలు

### దేశ విదేశాలనుంచి 1500 పైగా ప్రతినిధులు రాక

**విజయవాడ, డిసెంబరు20, ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలో 5వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు ఏర్పాటుకు సర్వంసన్నద్ధమైంది. కృష్ణా జిల్లా తెలుగు రచయితల సంఘం, తానా, సిలికానంద్ర సిద్దార్ధ అకాడమీల సంయుక్త సహాకారంతో ప్రపంచ తెలుగు రచయితల సంఘం ఆధ్వర్యంలో ఈ సభలు ఈ నెల 23న ప్రారంభమవుతాయి. 24వ తేది ముగుస్తాయి. సిద్దార్ధ ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియం(రాజరాజ నరేంద్ర సభా ప్రాంగణం)లో ఈ పోటీలు 23 ప్రారంభమవుతాయి. ప్రారంభసభకు మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయడు ముఖ్యఅతిధిగా హాజరవుతారు. ఈ సందర్భంగా ఆదికవి నన్నయ్య వేదికపై జరిగే సభకు పూర్వపు అధికార భాషా సంఘం అధ్యక్షులు డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ అధ్యక్షత వహిస్తారు. తెలంగాణా ప్రభుత్వ గౌరవ సలహాదారు డాక్టర్ కెవి రమణాచారి సభలో ప్రసంగిస్తారు. స్వాగత ప్రసంగం గుత్తి ≫2

వార్త

శిక్ష లేని తప్పు చేయగలవాడు
రాజకీయవేత్త.
-జాన్ లాసెటర్

-ఉమాపతి పద్మనాభశర్మ

# ఆర్థిక విధానాలపై ఏదీ ఆత్మపరిశీలన?

శక్తికి మించిన సహాయంకానీ సహకారం కానీ చివరకు కార్యక్రమాలు చేయడం అంత మంచిది కాదంటారు. మోయలేని భారం తలకెత్తుకుంటే అసలుకే మోసం వచ్చే ప్రమాదం విస్మరించకూడదు. ఏదో ఒకటి రెండు సందర్భాల్లో అయితే అర్థం చేసుకోవచ్చు. కానీ అదేపనిగా ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకోకుండా అందినకాడికి అప్పులు తెచ్చి ఇష్టానుసారంగా వెచ్చిస్తుంటే అది వ్యక్తికి కానీ, సంస్థకు గానీ, ప్రభుత్వానికిగానీ ఒకనాటికి చేతులు ఎత్తకతప్పదు. దివాలా బాటపట్టే అవకాశాలులేకపోలేదు. ఎన్నోసంస్థలు, వ్యక్తులు ఒకనాడు దేదీప్యమానంగా వెలుగొంది అప్పుల బాటలో నడిచి పతనావస్థకు చేరుకున్న ఉదాహరణలు కోకొల్లలు. దివాలా అనేది వ్యక్తినిగానీ, కుటుంబాన్నిగానీ సమాజం ఎలా చూస్తుందో వేరే చెప్పక్కర్లేదు. భారతదేశంలో తెలుగురాష్ట్రాలతో సహా ఎన్నో రాష్ట్రప్రభుత్వాలు వెచ్చిస్తున్ననిధులు, ఖర్చులు వస్తున్న ఆదాయం, చేస్తున్న అప్పులు తదితర అంశాలు పరిశీలిస్తే అప్పుల బాట వైపు పయనిస్తున్నాయేమోనని ఆర్థిక నిపుణులే ఆందోళనవ్యక్తం చేస్తున్నారు. అప్పుల మీద అప్పులు తెచ్చుకుంటున్నారు. ఇష్టానుసారంగా ఖర్చులు పెడుతున్నారు. ఇలా ఎంత కాలం కొనసాగిస్తారు? అప్పులు పుట్టని పరిస్థితి వస్తే ఏం చేస్తారు? ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకొని వ్యయాన్ని పటిష్టమైన ప్రణాళిక ప్రకారం వెచ్చించాలి. కానీ కొన్ని రాష్ట్రాలు ఆ బాటలో పయనించటం లేదేమోనని అనిపిస్తున్నది. దేశంలోని వివిధ రాష్ట్రాల అప్పుల జాబితాపై పార్లమెంటు శీతాకాల సమవేశాల్లో భాగంగా సోమవారం లోక్‌సభలో కేంద్రం వివరాలను ప్రకటించింది. రాష్ట్రాల అప్పుల గురించి కొందరు పార్లమెంటు సభ్యులు అడిగిన ప్రశ్నలకు కేంద్రం ఆర్థిక శాఖా సహాయశాఖ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వకంగా వెల్లడించారు.దేశంలోనే అప్పుల్లో తమిళనాడు దాదాపు ఆరు లక్షల యాభై తొమ్మిది వేల కోట్లు అప్పుతో మొదటి స్థానంలో ఉంది. ఉత్తరప్రదేశ్ ఆరు లక్షల యాభై మూడు కోట్లతో రెండో స్థానంలో ఉండగా, మహారాష్ట్ర ఆరు లక్షల ఎనిమిది వేల కోట్లతో మూడో స్థానంలో నిలిచింది. ఇక తెలుగురాష్ట్రాల విషయం పరిశీలిస్తే ఎనిమిదో స్థానంలో ఆంధ్రప్రదేశ్, పదకొండో స్థానంలో తెలంగాణా రాష్ట్రాలు ఉన్నాయి. తెలంగాణా రాష్ట్రం అప్పులు భారీగానే పెరుగుతున్నాయి. అయిదేళ్లలో రాష్ట్రం అప్పులు తొంభై నాలుగు శాతానికి పెరిగినట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. 2018లో లక్షా అరవై వేల కోట్లు ఉన్న అప్పులు 2020 నాటికి మూడు లక్షల పన్నెండు వేల కోట్లకు చేరుకున్నట్లు కేంద్రం వివరించింది. గత మూడేళ్లలో రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తిలోనూ అప్పుల శాతం పెరుగుతున్నట్లు తెలిపింది. ఇక ఆంధ్రప్రదేశ్ పరిస్థితి ఆర్థికంగా అత్యంత దారుణంగా ఉంది. నెల నెలా జీతాలు ఇవ్వడానికి కూడా వెతుక్కోవలసి వస్తున్నది. 'పిట్టను కొట్ట పొయ్యిలో పెట్ట' అన్నట్టుగా ఉంది. మనది సంక్షేమ ప్రభుత్వమే. సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాల్సిందే. దారిద్ర్య రేఖకు దిగువన వున్న లక్షలాది నిరుపేద బడుగు బలహీన వర్గాలకు చేయూతనివ్వాల్సిందే. వారికి అన్ని రకాల సహకారం అందించాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావు లేదు. ప్రజాస్వామ్యవాదులెవరూ దీనిని వ్యతిరేకించరు, వ్యతిరేకించలేరు కూడా. కానీ వారి పేరు మీద జరుగుతున్న దోపిడీ మాటేమిటి? సంక్షేమ పథకాల్లోగానీ, అటు ప్రాజెక్టుల నిర్మాణాల్లోగానీ కోట్లాది రూపాయల ప్రజాధనం దళారుల పాలవుతున్న మాట వాస్తవం కాదా? బీడు భూములకు నీరు అందించి సస్యశ్యామలం చేసే పవిత్రాశయంతో చేపట్టిన నీటి ప్రాజెక్టుల విషయంలో ఎంతఅవినీతి జరుగుతున్నదో మనసుపెట్టి ఆలోచించాలి. ఇదేదో కొత్తగా వచ్చిందని చెప్పడం లేదు. ఎప్పటినుంచో వున్నా ఇటీవల కాలంలో పెరిగిపోతున్నది. సంక్షేమ కార్యక్రమాల్లో పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి గ్రామీణాభివృద్ధి శాఖ కొన్ని లక్షల కోట్ల రూపాయలు నిరుపేదల అభ్యున్నతికి దేశవ్యాప్తంగా వెచ్చించారు. ఏపద్దు కింద ఎన్ని వేల కోట్ల రూపాయలు వెచ్చించారో అధికారులకే లెక్కలు తెలియని పరిస్థితి. దారిద్ర్య రేఖకు దిగువన వున్న లక్షలాది కుటుంబాలను ఆదుకొని వారిని ఆ దుర్భర పరిస్థితులను దాటించామని అంకెలతో సహా వివరిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో నిరుపేదలు 20శాతానికి మించరని చెప్తున్నారు. కానీదారిద్ర్య రేఖకు దిగువన వున్న తెల్లకార్డుల సంఖ్య పరిశీలిస్తే 80 శాతం పేదలేనని బయట పడుతుంది. అటు గ్రామీణాభివృద్ధి శాఖ చెప్తున్న లెక్కలు, ఇటు పౌర సరఫరాల శాఖ చెప్తున్న లెక్కలు రెండూ రికార్డుల పరంగానే అందిస్తున్నారు. రెండూ ప్రభుత్వ విభాగాలే. ఇందులో ఏది సత్యం? ఏది అసత్యం? పాలకులకు తెలియంది కాదు. దళారుల ఆట కట్టించలేని దౌర్భాగ్య పరిస్థితి. ఇక పొదుపన్నది ఏనాడో మరిచిపోయారు. పైకి ఏమీ చెప్పకున్నా, మరింత గంభీరంగా వున్నా రెండు రాష్ట్రాల్లోనూ ఆర్థిక ఇబ్బందులు ఎప్పుడో ప్రారంభమయ్యాయి. అందుకే పాలకులు చేస్తున్న వాగ్దానాలు అమలు చేయాలంటే నిధుల కొరత అడ్డు వస్తున్నది. తెలుగురాష్ట్రాల్లో ఎన్నో పథకాలు నిధుల కొరతతో నత్తనడకన నడుస్తున్నాయి. మరొక పక్క చేసిన అప్పులకు వడ్డీయే వేలాది రూపాయలు చెల్లించాల్సి వస్తున్నది. పథకాలు, ప్రాజెక్టులు పూర్తిచేయాలంటే అప్పులు రెట్టింపు అయ్యే అవకాశాలున్నాయి. అవి ఎలా తీర్చాలి? నిధులు ఎక్కడ నుంచి తెస్తారు? తదితర అంశాలను పెద్దలు ఆలోచించాలి. ప్రభుత్వ విధానాలు, పథకాలు ఆహ్వానించదగినవే. కానీ అందుకు తగిన నిధులు గూర్చి కూడా దృష్టిలో పెట్టుకుని అడుగులు వేయాలి.

తాను చెప్పిన మాటలపై రాజకీయవేత్తకు నమ్మకం ఉండదు. కాబట్టి ఇతరులు వాటిని నమ్మితే అతను ఆశ్చర్యపోతాడు.




చార్లెస్ డిగాల్

సినీ నటులు ముఖానికి రంగు పూసుకుని అవసరమైనప్పుడు మాత్రమే నటిస్తారు. కానీ రాజకీయ నాయకులు ఎల్లవేళలా నటిస్తారు.



కోన ప్రభాకరరావు

## ప్రజావాక్కు



### పెరుగుతున్న కాలుష్యనగరాలు

ప్రపంచవ్యాప్తంగా అత్యంత కాలుష్యనగరాలుగా పేరుపడిన మొదటి వందనగరాలలో ఢిల్లీ,పూణె, అహ్మదాబాద్, హైదరాబాద్‌తోసహా అయిదు నగరాలు స్థానం సంపాదించుకొని బోలెడంత అప్రతిష్ట మూటగట్టుకున్నాయి.ఒకప్పుడు పచ్చని పంట పొలాలతో కళకళలాడుతుండే గ్రామాలకు నేడు పరిశ్రమలే ప్రధానకాలుష్య కారకాలుగా మారాయి.ఏళ్లతరబడిగా పరిశ్రమలు వెదజల్లేవాయు, రసాయనిక కాలుష్యంతో ప్రజలకు అంతు చిక్కని వ్యాధులు పుట్టుకొస్తున్నాయి. అభివృద్ధి అనే ముసుగులో జరుగుతున్న పర్యావరణ విధ్వంసం దీనికి తోడవుతున్నది. ప్రాణాంతకమైన రసాయన వ్యర్థాలు భూమి మీద పచ్చటి పంట పొలాలను, చెరువులను, కుంటలను, గాలిని కలుషితం చేస్తున్నా,ప్రజలఉసురుతీస్తున్నా పరిశ్రమల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవడంలో నియంత్రణా వ్యవస్థలు విఫలమవుతున్నాయి.ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు స్పందించి పర్యావరణ పరిరక్షణ కోసం కాలుష్యకారకాలుగా ఉన్న పరిశ్రమలపై కొరడా ఝుళిపించి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### మాటలే కానీ చేతలు లేవు

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అవినీతి అక్రమాలపై ప్రసంగాలు ఆపార్టీపై అనేక విమర్శలు చేస్తుంటుంది.బిజెపి ప్రతిపక్షాలు ప్రభుత్వాలను కూడా అదే విధంగా విమర్శిస్తుంటుంది. ఆ పార్టీ అగ్రనాయకులు అందుకోసమే తరచూ రాష్ట్రాలలో పర్యటిస్తుంటారు. అయితే ధరలను తగ్గించలేని, నల్లధనాన్ని వెనక్కి రప్పించలేని పేదల బ్యాంకుఖాతాల్లో డబ్బులు జమ చేయలేని, రెండుకోట్ల ఉద్యోగాలు ఇవ్వలేని రైతుల ఆదాయం రెట్టింపు చేయలేని, ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్కటి నెరవేర్చలేని బిజెపి నాయకులకి రాష్ట్రాల్లో పర్యటిస్తు ప్రతిపక్ష పార్టీలకు చెందిన ప్రభుత్వాలను విమర్శించే హక్కు ఉంటుందా?

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### వెయ్యినోటు ముద్రించాలి

నోట్ల రద్దులో భాగంగారద్దు అయిన వెయ్యి రూపాయల నోటుని ఇప్పటివరకు ప్రభుత్వం తిరిగి ముద్రించకపోవడం ప్రజలకి అసౌకర్యం కలిగిస్తోంది.రద్దుచేసిన ఐదు వందల నోటుతోపాటు కొత్తగా రెండు వేల నోటుని వెంటనే ముద్రించినప్పటికీ వెయ్యి నోటుని మాత్రం ప్రభుత్వం ఇప్పటివరకు ఎందుకు విడుదల చేయలేకపోయిందో అర్థంకావడం లేదు.బ్యాంకులు, ఎటిఎంలలో కూడా రెండువేల నోటు కనిపించడం లేదు. పెద్ద, పెద్ద వ్యాపారాలు, లావాదేవీల్లో ఐదువందల నోట్లని వాడటం చాలా అసౌకర్యంగా ఉంటోంది.

-పసునూరి శ్రీనివాస్,మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

### విద్యుత్ ప్రమాదాలను నివారించాలి

గ్రామాల్లోను, పట్టణాల్లోను తరచుగా విద్యుత్ తీగలు తెగిపడి ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో జనావాసాల మధ్య నుండి ఇళ్ల మీదుగా 33కెవి విద్యుత్ లైన్లు వెళ్లడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి ఇటీవల వైఎస్సార్ కడప జిల్లాలో పొలంలో విద్యుద్ఘాతంతో ఇద్దరు కౌలు రైతులు, ఒక కూలీ చనిపోయారు. కాకినాడలో మూడు సంవత్సరాల బాబు విద్యుద్ఘాతానికి గురైప్రాణాలు కోల్పోయాడు. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్‌సిబ్బంది నిర్లక్ష్యంవల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాలు జరగక ముందే తగిన రక్షణ చర్యలు తీసుకోవడం వల్లనే ప్రాణాలు రక్షించగలం. జనావాసాల మధ్య నుండి ఇళ్ల మీదుగా వెళ్లిన విద్యుత్ లైన్లను వెంటనే మార్పు చేయాలి. పొలాల మధ్యగా వెళ్లిన విద్యుత్ లైన్లు ఎత్తు పెంచేలా చర్యలు చేపట్టాలి. విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే రక్షణ చర్యలు చేపట్టి, ప్రమాదాలను నివారించి ప్రజల ప్రాణాలను కాపాడాలి.

- భావన నరేష్‌చంద్ర, కోనసీమ జిల్లా

### మానవ హక్కుల ఉల్లంఘన

ప్రతి 11 నిమిషాలకు ఒక మహిళ లేదా బాలిక హత్యకు గురవుతోందని ఐక్యరాజ్యసమితి ప్రకటించడం ఆందోళన కలిగిస్తోంది.మహిళలు, బాలికల విషయంలో ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కుల ఉల్లంఘన తీవ్రస్థాయిలో జరుగుతోందని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ ప్రకటించారు. కొవిడ్-19 మహమ్మారి తదితర ఉత్తీర్ణత కారణంగా కుటుంబ ఆర్థికపరిస్థితులు తలకిందులు అవడం వల్ల ఆడవారిపై శారీరక హింసపెరిగింది. ఆన్‌లైన్ ద్వారా కూడా మహిళలు, బాలికలుహింసనుఎదుర్కొంటున్నారు.ఫొటోలమార్ఫిడి, లైంగిక వేధింపులు, అసభ్య పదజాలంతో దూషణలు ఎక్కువైనాయి.

-సి.చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### వ్యవస్థలు బలోపేతం కావాలి!

సమర్థతే కాకుండా దృఢమైన వ్యక్తిత్వం కలవారినే ముఖ్య ఎన్నికల అధికారిగా నియమించాలన్న సుప్రీంకోర్టు సూచన ప్రతి ఒక్కరూ స్వాగతించాలి. ఒక్క ఎన్నికల సంఘమే కాదు, రాజ్యాంగ వ్యవస్థలన్నీ కాలక్రమంలో బలోపేతం అవ్వాల్సిందే. కానీ దురదృష్టవశాత్తు ఏ ప్రభుత్వం వచ్చినా వాటిని తన రాజకీయ అవసరాలకు దుర్వినియోగం చేయడం, బలహీనపరచడం పరిపాటి అయింది. రాజకీయాలకు అతీతంగా ప్రతిఒక్కరూ రాజ్యాంగ వ్యవస్థల బలోపేతానికి తమవంతు సహకారం అందించాలి. ఆ దిశగా గట్టి కృషి జరగాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సమూలంగా మారుతోన్న సమాజ దృశ్యం!

ప్రపంచ దిగ్గజసంస్థల సిఈఓలుగా భారతీయులు తమసత్తా చాటుతుండడంతో ఆప్రభావం భారతీయులపై బలంగా కనిపిస్తోంది. అనేకానేక ఆవిష్కరణలకు అంకురార్పణ ఇక్కడే జరుగుతోంది.చివరకు కరోనా టీకా తయారీ-ఉత్పత్తి, పంపిణీ ఇక్కడి నుంచే ప్రపంచ నలుమూలలా చేరుకోవడంతో ప్రశంసల వర్షంలో భారత్ తడిసిముద్దయిం ది. ఇంత స్పష్టంగా సమాజంలో సమూల మార్పుకనిపిస్తున్నా ఇదంతా ప్రజలబలమైన క్రియాశీల భాగస్వామ్యంతో జరుగుతోం దని అగుపిస్తున్నా ఇదిపెట్టుబడిదారులకు మాత్రమే ఉపకరించే, వారి దోపిడీకి దోహదపడేదని వామపక్ష తీవ్రవాదులు ముఖ్యంగా మావోయిస్టులు సన్నాయినొక్కులు నొక్కడం చూస్తుంటే దేశంలో కోట్లాది మంది కోటీశ్వర్లు, పెట్టుబడిదారులున్నారా? అని విస్తుపోకతప్పదు.



వుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

భారత నైపుణ్యాల నివేదిక-2023 అంచనాల ప్రకారం కొత్త సంవత్సరంలోనూ టెక్ విద్యార్థులే ఎక్కువ ఉద్యోగాలు ఎగురేసుకుపోయే అవకాశముంది. వర్తమాన సంవత్సరంలోనూ వీరే విజయవిహారం చేశారని ఆ నివేదిక వెల్లడించింది. దీంతోమార్కెట్ అవసరం ఏమిటో స్పష్టమవుతోంది. బి.టెక్ తత్సంబంధిత కోర్సుల కోసం కొత్తతరాలు పరుగులు పెడుతున్న దృశ్యం స్పష్టాతీస్పష్టంగా కనిపిస్తోంది. ఒకప్పుడు గురుకులాల్లో గురుశుశ్రూష, శాస్త్రజ్ఞాన సముపార్జన జరిగేది. వర్తమానంలో సమాజానికి ఉపయుక్తమైన విద్య, విజ్ఞానం, శాస్త్రాల పరిజ్ఞాన అధ్యయనం నైపుణ్యంగల విద్యావేత్తల, ప్రొఫెసర్, డీన్ల వద్ద విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులు అధ్యయనం చేస్తున్నారు. ఇటీవల హైదరాబాద్‌లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బి) ద్విదశాబ్ది ఉత్సవాలు ముగిశాయి. ఇందులో ఎందరో ప్రముఖులు పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు, పరిశ్రమలు, సేవల రంగాల్లో ఇతర వ్యాపారాల్లో రాణించిన వారు ఈఉత్సవాల్లో భాగస్వాములై విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు.అటు సాంకేతిక విద్య, ఇటు మేనేజ్‌మెంట్ నైపుణ్యం ఇప్పుడు సంపదసృష్టికి చక్రాల్లా పనిచేస్తున్నాయి. అలా అభివృద్ధి రథం పరుగులు పెడుతున్న తీరు అందరి కళ్లకు కనిపిస్తోంది. ఉన్నత లక్ష్యాలు,ప్రణాళికలు, వాటిని సాకారం చేసుకునేందుకు సాధన నైపుణ్యం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఔపోసన పట్టాల్సిన సందర్భమిది. ఐటి, సాఫ్ట్‌వేర్ రంగాలు సతతహరితంగా కనిపిస్తున్నాయి. కారణం అవి ఆధునిక విజ్ఞానానికి, సాంకేతికతకు పునాదులు కావడం. కొత్త ఆలోచనలు, వాటి ఆధారంగా నూతన ఆవిష్కరణలతో యువత పనిచేయడానికిఆసక్తి చూపుతోందని నాస్కామ్ తాజా నివేదిక చెబుతోంది. 1990-2010 సంవత్సరాల మధ్య పుట్టిన జెడ్ జనరేషన్ అయితే మరింత దూకుడుతో ఐటిరంగంలో తమ ప్రతిభాపాటవాల్ని ప్రదర్శించే వీలుందన్న మాట వినబడుతోంది. అలా లక్షల సంఖ్యలో ఉద్యోగాల్ని పరిశ్రమలు సృష్టించనున్నాయి. వర్తమానంలోనూ పెద్దసంఖ్యలో ఈరంగంలో కొలువుల్ని యువత సంపాదించింది. రీ షేపింగ్ ది ఫ్యూచర్ లక్ష్యంతో అడుగులు పడుతున్నాయి. అందుకు జెడ్ జనరేషన్ కీలక పాత్ర నిర్వహించబోతోంది. 1991-1996 మధ్యకాలంలో జన్మించిన వారిని 'మిలీనియర్స్'గా పిలుస్తున్న విషయం విదితమే. వీరు వర్తమానంలో దుమ్ము రేపుతున్న సంగతి స్పష్టంగా కనిపిస్తోంది. వీరి సంఖ్య ఎక్కువ అన్న విషయం గణాంకాలు చెబుతున్నాయి.వీరిప్రతిభ వైదుష్యం, అవగాహన, అంకితభావం, ఆవిష్కరణల గుణం కొత్త తరాలకు స్ఫూర్తినిస్తోంది. అటు పరిశ్రమలు సంస్థలు,మార్కెట్, వీటి అవసరాలకనుగుణంగా మానవ వనరులను అందించే విద్యాసంస్థలు నైపుణ్య కేంద్రాలు ఇలా ఎకోసిస్టం ఎప్పుడో పురుడుపోసుకుంది. తరం మారినప్పుడల్లా అవసరాలు పెరిగినప్పుడల్లా వాటి ఉన్నతీకరణ జరుగుతోంది. అదిప్పుడు శిఖరాయమానంగా కనిపిస్తోంది.ఇప్పుడు తెలంగాణ ముఖ్యంగా హైదరాబాద్ నగరం దాని శివారు ప్రాంతాలు ప్రపంచ సాంకేతిక పరిమళాలు వెదజల్లుతున్నాయి. అనేక





అంతర్జాతీయ సంస్థలు, కర్మాగారాలు,కార్యాలయాలు ఇక్కడ కొలువుదీరాయి. దాంతో దృశ్యం మొత్తం రెండు దశాబ్దాల్లోనే మారిపోయింది. ద్వితీయశ్రేణి నగరాలు, పట్టణాల్లో హబ్‌లు వెలుస్తున్నాయి. ఎటు చూసినా క్లస్టర్లు, హబ్‌లు, వ్యాలీలు వర్తమాన సాంకేతిక సొబగులతో గుబాళిస్తున్నాయి. స్టార్టప్స్, ఇంక్యుబేటర్ల సంస్కృతి విరాజిల్లుతోంది. కొత్త తరాలకు ఉపాధి వీటి ఆధారంగానే అందుతోంది. తాజా పరిశీలనలో సాఫ్ట్‌వేర్ ఎగుమతుల్లో తెలంగాణ మూడవ స్థానంలో ఉంది. సాఫ్ట్‌వేర్ ఉత్పత్తుల తయారీ ఎగుమతి రంగంలో దశాబ్దానికిపైగా నగరం కీలకస్థానంలో నిలిచింది. నాస్కామ్ లాంటి అధికారిక సంస్థలు ఈ విషయాన్ని ధృవీకరిస్తున్నారు. కేవలం ఐటి,సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్, వాహన తయారీ తదితర రంగాలకే కాక వ్యవసాయరంగంలోనూ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చేందుకు గణనీయమైన కృషి జరుగుతోంది. కొత్త ఆవిష్కరణల కోసం ఎన్నో అంకుర సంస్థలు పనిచేస్తున్నాయి. మేలైన ఫలితాలు కనబడుతున్నాయి. నిజామాబాద్ కన్వాల్ రేఖి రూరల్ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ అండ్ స్టార్టప్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం.ఇలాంటి కేంద్రాలు పలుచోట్ల రాబోతున్నాయి. వివిధ సంస్థలు వివిధ లక్ష్యాలతో ఈ రకమైన అంకుర సంస్థలకు జీవంపోస్తున్నారు.ఆక్సిజన్ అందిస్తున్నారు. వ్యవసాయం, ఆధునిక పద్ధతిలో చేయాలన్న ఆసక్తిగల కొత్తతరం ఇప్పటికే అనేక అద్భుతాలు సృష్టించిన సంగతి ప్రసార-ప్రచార మాధ్యమాల్లో కనిపిస్తూనే ఉంది. క్షేత్రస్థాయిలో రకరకాల యంత్రాలు అందుబాటులో కనిపిస్తున్నాయి. సంప్రదాయేతర పద్ధతిలో రైతులు పసిడిపంటలు పండిస్తున్నారు. ఇక తాజాగా ప్రపంచ టెక్నాలజీ దిగ్గజం ఆపిల్‌సంస్థ సహకారంతో టాటా సంస్థ భారత్‌లో 'ఐఫోన్' తయారు చేయబోతోంది.అలాగే సెమికండక్టర్లు తయారు చేయనున్నది.ఇప్పటికే వేదాంత గ్రూపు తైవాన్‌కుచెందిన ఫాక్స్‌కాన్‌తో కలిసి గుజరాత్‌లో సెమీకండక్టర్ల తయారీకి రంగం సిద్ధం చేసింది. మచ్చుకు మాత్రమే ఈ సమాచారం. ఇలాంటి ప్రాజెక్టులు అన్ని రంగాలలో దర్శనమిస్తున్నాయి. పెద్దఎత్తున ప్రభుత్వ ప్రైవేట్ రంగాల్లో భారీ పెట్టుబడులు పెడుతున్నారు. ఉత్పాదకత పెరుగుతోంది. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా భారత్‌లోనే వృద్ధిరేటు ఎక్కువగా ఉండటమంటే భారత సమాజం సమూలంగా మారుతున్నదనేగా అర్థం. ఫైబర్ కేబుల్ ద్వారా గ్రామపంచాయతీలను అనుసంధానం చేస్తూ సైబర్ విప్లవం వెల్లువెత్తుతోంది. ఇంటింటా ఇంటర్నెట్‌లు ప్రపంచాన్ని తెరముందుకు తీసుకొస్తోంది. 4జి, 5జిసేవలు ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా గరిష్టంగా భారత్‌లోనే ప్రజలు వినియోగిస్తున్నారు. డేటా ఛార్జీలు చాలా తక్కువ కావడం అదనపు ఆకర్షణగా కనిపిస్తోంది. ప్రపంచ దిగ్గజసంస్థల సిఈఓలుగా భారతీయులు తమసత్తా చాటుతుండడంతో ఆప్రభావం భారతీయులపై బలంగా కనిపిస్తోంది.అనేకానేక ఆవిష్కరణలకు అంకురార్పణ ఇక్కడే జరుగుతోంది.చివరకు కరోనా టీకా తయారీ-ఉత్పత్తి, పంపిణీ ఇక్కడి నుంచే ప్రపంచ నలుమూలలా చేరుకోవడంతో ప్రశంసల వర్షంలో భారత్ తడిసిముద్దయింది. ఇంత స్పష్టంగా సమాజంలో సమూల మార్పుకనిపిస్తున్నా ఇదంతా ప్రజలబలమైన క్రియాశీల భాగస్వామ్యంతో జరుగుతోందని అగుపిస్తున్నా ఇదిపెట్టుబడిదారులకు మాత్రమే ఉపకరించే, వారి దోపిడీకి దోహదపడేదని వామపక్ష తీవ్రవాదులు ముఖ్యంగా మావోయిస్టులు సన్నాయినొక్కులు నొక్కడం చూస్తుంటే దేశంలో కోట్లాది మంది కోటీశ్వర్లు, పెట్టుబడిదారులున్నారా? అని విస్తుపోకతప్పదు. వారి విశ్లేషణకు ఓ నమస్కారం చెప్పలేక ఉండలేం. వారు పట్టిన కుందేలుకు మూడేకాళ్లు అని వాదించే వారినుంచి ఇంతకుమించి ఏమి ఆశించగలంగనుక. ●

# ఆరోగ్య భద్రత అందరికీ అందాలి

రావుశ్రీ

ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా భారతదేశంలో అందరికీ ఆరోగ్య భద్రత చేకూరాలి. 2030 నాటికి ఈ లక్ష్యం చేరాలని నిర్ణయించుకున్నారు.అయితే నేటికీ మనదేశంలో 41 శాతంలోపు మాత్రమే ఆరోగ్య భద్రత అందుకున్నట్లు జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ఇటీవల తెలిపింది. దీనిలో 30శాతం మహిళలు, 37శాతం మగవారు ఆరోగ్యభద్రత కలిగి ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ముఖ్యంగా మనదేశంలో సిక్కు, ముస్లిం మైనారిటీల ప్రజలు, ఇతర బడుగు బలహీన వర్గాల ప్రజలు, గిరిజన ప్రజలు ఆరోగ్య భద్రతలో అట్టడుగున ఉన్నారు. యూనివర్సల్ హెల్త్ కవరేజ్ (యు.హెచ్.సి) అందరికీ అందుబాటులోకి తేవలసిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉన్నది. అయితే ఇటీవల వచ్చిన కొవిడ్ మహమ్మారి వలన ఎన్నో లక్షల మంది అకాల మరణం పొందటంతో మన ప్రభుత్వ ఆరోగ్యరంగం ఎంత బలహీనంగా ఉందో అందరికి తెలియవచ్చింది. ఇటువంటి పరిస్థితుల్లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తమతమ బడ్జెట్లో నిధులు ఎక్కువగా కేటాయించాలి. ఆరోగ్య భారత్, ఆయుష్మాన్ భారత్ అనే పేర్లతో అందరికీ ఆరోగ్యం అని ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం పయనిస్తోంది. అయితే సరైన మౌలిక సదుపాయాలు, ఆస్పత్రులు, వైద్యులు, నర్సింగ్ స్టాఫ్ అవసరాలకు అనుగుణంగా లేకపోతే ఆశించిన ప్రయోజనం చేకూరదు అని గ్రహించాలి. 2018 సెప్టెంబర్ నెలలో ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన పథకం ప్రవేశపెట్టినా 2020-21లో కరోనా కాలంలో ఎన్ని ప్రాణాలు గాల్లో కలిసిపోయాయో ఇకనైనా సమీక్ష చేసుకోవాలి. పథకాలు ప్రవేశపెట్టడం ద్వారా ఆరోగ్య భారత్‌ని నిర్మించలేం. తగినన్ని సదుపాయాలు, వైద్యులు, ఆస్పత్రులు, ఆర్థిక పరిపుష్టత ద్వారా



నే సాధ్యం అని గ్రహించాలి. రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌కు ఎక్కువ ప్రాధాన్యత కల్పించాలి. శాస్త్రీయ విజ్ఞానం కలిగించే విధంగా పాఠ్యాంశాలు ఉండాలి. మూఢనమ్మకాలు ప్రబోధించే వారిని దూరంగా ఉంచాలి. ఈరోజుకి ప్రభుత్వ ఆస్పత్రిలో తగినన్ని సదుపాయాలు, వైద్యులు లేరు. కనీసం అన్ని రకాల రక్తపరీక్షలు, ఎక్స్‌రే, స్కానింగ్, క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు లేవు. స్పెషలిస్ట్ డాక్టర్లు లేరు. అందుచేతనే ప్రతీఒక్కరూ ప్రతీ చిన్న అనారోగ్యానికి ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల చుట్టూ తిరుగుతూ, జేబులు ఖాళీ చేసుకుంటున్నారు. అక్కర్లేని పరీక్షలు చేస్తూ డబ్బులు దోచుకుంటున్న వైనం సర్వసాధారణంగా కనిపిస్తుంది. కొవిడ్ కాలంలో డోలో 650 మాత్రలు, జింక్ సప్లిమెంటరీ వంటి టాబ్లెట్ల ద్వారా డాక్టర్లు, ఫార్మా కంపెనీలు ఎన్ని కోట్ల రూపాయలు ఆర్జించినారో ఇటీవల పలు నివేదికలు చెబుతున్నాయి.ప్రజల్లో చాలా మందికి దాదాపు 87 శాతం మందికి ఆరోగ్య భద్రత చేకూర్చడంలో దేశంలోనే కేరళ, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్ ముందువరుసలో ఉండగా, బీహార్ 17 శాతం ప్రజలకు, డబుల్ ఇంజన్ సర్కారు అని చెబుతున్న ఉత్తరప్రదేశ్ 16 శాతం మంది ప్రజలకు మాత్రమే ఆరోగ్య భద్రత చేకూర్చడం జరిగింది అని నివేదికలు చెబుతున్నాయి. నార్వే, స్వీడన్, ఫిన్లాండ్ వంటి దేశాలను ఆదర్శంగా తీసుకుని మన ప్రభుత్వాలు ప్రజలకు కావలసిన విద్య,వైద్యం అందించేందుకు కృషి చేయాలి. క్యూబా, వియత్నాం, వంటి దేశాలు ఎలా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నాయో మనం కూడా ఆ బాటలోనే పయనించాలి. అప్పుడు మాత్రమే మన స్వాతంత్ర్య సమర యోధులు, రాజ్యాంగ నిర్మాతలు ఆశించిన విద్య, వైద్యం అందరికీ అందుతుంది. తద్వారా దేశం అభివృద్ధి చెందుతుంది అని పాలకులు ప్రభుత్వాలు గ్రహించాలి. ●

# సామాజిక సమీకరణాలు బిజెపికి లాభిస్తాయా!



ఐ.వి.మురళీకృష్ణ శర్మ

భారతీయ జనతాపార్టీ బలం ఉత్తరాది రాష్ట్రాలకే పరిమితం అనే భావనను చెరిపేయడానికి దక్షిణాది రాష్ట్రాల్లో అధికార పగ్గాలు చేపట్టాలని ఆ పార్టీ ఎంతో పట్టుదలగా ఉన్నా ఇప్పటివరకూ కర్ణాటక రాష్ట్రానికే పరిమితమైంది. దక్షిణాది కర్ణాటకయేతర రాష్ట్రాలలో బలోపేతం కావాలంటే ఆ పార్టీకి వచ్చే సంవత్సరం మొదటి త్రైమాసికంలో రాబోయే కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు ఎంతో కీలకమైనవి. కర్ణాటక ఎన్నికల తర్వాత దక్షిణాన 2023 చివరిలో తెలంగాణ, 2024లో లోక్‌సభ ఎన్నికలతోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఎన్నికలు జరగనున్నాయి. కర్ణాటకలో గత మూడున్నర దశాబ్దాలుగా వరుసగా రెండోసారి ఏపార్టీ అధికారం చేపట్టలేదు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు ఎప్పటికప్పుడు ప్రభుత్వ వ్యతిరేకతను ఎండగడుతూ అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని ప్రతిపక్షంలో కూర్చోబెడుతున్నారు.ఈ ప్రభుత్వమార్పు సంప్రదాయ అధికార బిజెపికి ముచ్చెమటలు పట్టిస్తోంది.కర్ణాటకలో చరిత్రను తిరగరాసి బిజెపి దక్షిణాన కూడా బలోపేతం అవుతుందని నిరూపించాలని ఆ పార్టీ పట్టుదలగా ఉంది. ఇక్కడ విజయం సాధిస్తే ముఖ్యంగా తెలంగాణలో అధికారంపై దృష్టి కేంద్రీకరించిన ఆ పార్టీకి మానసిక బలం చేకూరుతుందని, ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ ప్రభావం నామమాత్రంగాఉన్నా వచ్చేలోక్‌సభ ఎన్నికల్లోదక్షిణాదిలో ఆశించిన మేరకు అధికసీట్లు పొందడానికి అవకాశం ఉంటుందని బిజెపి అధిష్టానం భావిస్తోంది. రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే ప్రభుత్వం ఉండాలని 'డబుల్ ఇంజిన్' నినాదాన్ని బిజెపి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తోంది.అయితే రాష్ట్రంలో బిజెపి అనేక ఒడిదుడుకులతో పలు సవాళ్లను ఎదుర్కొంటుంది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 224 స్థానాలకుగాను బిజెపి 104 స్థానాలతో అతిపెద్ద పార్టీగా ఆవిర్భవించింది. అవసరమైన మెజార్టీని పొందలేకపోయింది. అధికార కాంగ్రెస్ 80స్థానాలకే పరిమితం కాగా 37స్థానాలు సాధించిన జెడిఎస్ కీలక పాత్ర పోషించింది. యడుయూరప్ప నేతృత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన బిజెపి బల నిరూపణలో విఫలమై వారం రోజుల్లో ప్రతిపక్షంలో కూర్చోవాల్సి వచ్చింది. జెడిఎస్‌కు తక్కువ స్థానాలున్నా ఆపార్టీ నేత కుమారస్వామికి ముఖ్యమంత్రిగా అవకాశమిచ్చి కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటులో ప్రధాన భూమికను పోషించింది. అనతికాలంలోనే సంకీర్ణ ప్రభుత్వంలో అసమ్మతి ఏర్పడటంతో నాటకీయ పరిణామాల మధ్య కుమారస్వామి ప్రభుత్వం 14నెలల్లోనే కుప్పకూలింది. అత్యధిక స్థానాలున్నా అధికారానికి దూరంగా ఉన్న బిజెపి అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంది. కాంగ్రెస్, జెడిఎస్ సంకీర్ణ ప్రభుత్వంలోని అసమ్మతి ఎమ్మెల్యేలు రాజీనామాచేసి బిజెపిలో చేరడంతోవచ్చిన 15స్థానాల ఉప ఎన్నికలలో బిజెపి 12గెలిచి సంపూర్ణ మెజార్టీని సాధించింది. యడుయూరప్ప రెండోసారి సిఎం పగ్గాలు చేపట్టిన రెండు సంత్సరాల అనంతరం ప్రభుత్వంపై పలు అవినీతి ఆరోపణలు రావడం, కొవిడ్ సమయంలో ప్రభుత్వం స్పందించిన తీరుపై పలువిమర్శలు రావడంతో ఆయన ముఖ్యమంత్రి పదవికి రాజీనామాచేశారు. 15వఅసెంబ్లీలో ముచ్చటగా మూడోసారి బిజెపి సరికొత్త ప్రభుత్వం బసవరాజు బొమ్మై నేతృత్వంలో ఏర్పాటు అయింది. రెండు సంవత్సరాల్లో సాధారణ ఎన్నికలున్న దశలో ముఖ్యమంత్రి మార్పు ఆ పార్టీకి మేలు చేకూరుస్తుందో లేదో ముఖ్యమంత్రులను మార్చే పార్టీగా నష్టం చేకూరుతుందో అనే ఆందోళన ఆ పార్టీ వర్గాల్లో నెలకొంది. బొమ్మైప్రభుత్వం ఏర్పాటై 15 నెలలు గడిచినా నిలదొక్కలేపోయింది. బలమైన నేత యడుయూరప్ప స్థానంలో ఆయన అధికారం చేపట్టడంతో ఆ వర్గం సహాయసహకారాలు పూర్తిస్థాయిలో అందడం లేదు. దీనికితోడు పార్టీలో ఐక్యత కొరవడింది. బిజెపికి వెన్నుదన్నుగా నిలిచే సంఘ్ పరివార్‌తో బొమ్మైకి సత్సంబంధాలు కూడా అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఇటీవల జరిగిన పార్టీ యువనేత హత్య, దేశవ్యాప్తంగా సంచలనం రేపిన హిజాబ్ ఘటనలతో రాష్ట్రంలో శాంతిభద్రతలు విఫలమయ్యాయనే అసంతృప్తి ప్రజల్లో నెలకొంది. రాష్ట్రంలో అవినీతిపై పెద్దఎత్తున దుమారం రేగడంతో బిజెపిప్రభుత్వం ఆత్మరక్షణలో పడింది. ప్రధానంగా పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ల నియామకాల్లో ప్రభుత్వంపై పలు ఆరోపణలు వచ్చాయి. బిజెపి నేతలు, ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రభుత్వ టెండర్లలో 40 శాతం కమిషన్ల కోసం వేధిస్తున్నారని ఇటీవల కర్ణాటక రాష్ట్ర కాంట్రాక్టర్ల అసోసియేషన్ ఆరోపించింది. మరోవైపు ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రతిపక్ష కాంగ్రెస్ ప్రజల్లోకి వెళ్తుంది. ఆపార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన జోడోయాత్ర కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది. దీనికితోడు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులుగా ఎన్నికైన రాష్ట్రానికి చెందిన సీనియర్‌నేత మల్లికార్జున్ ఖర్గే కర్ణాటకలో పార్టీని అధికారంలోకి తేవడానికి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. ఒక్కలిగుల సామాజిక వర్గంలో గట్టిపట్టున్న జెడిఎస్ పార్టీతో కూడా సిఎం బొమ్మైకి పలు సవాళ్లు ఎదురవుతున్నాయి. రాబోయే ఎన్నికల్లో టికెట్ల కేటాయింపుతో బిజెపిలో అంతర్గత రాజకీయాలు మరింత వేడెక్కనున్నాయి. పార్టీలో ఇప్పటికే ఉన్న గ్రూపులకు అసంతృప్తులు, అసమ్మతి తోడయితే పార్టీ పెద్దల తల బొప్పికట్టడం ఖాయం.గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో 38 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టికెట్ నిరాకరించిన బిజెపి అధిష్టానం కర్ణాటకలో కూడా ఇదే ఫార్ములాను పాటించాలని కర్ణాటక రాష్ట్రానికి చెందిన రాజ్యసభ సభ్యులు లేహర్ సింగ్ సోరియా ఇప్పటికే డిమాండ్ చేశారు. సీనియర్ల స్థానంలో యువతకు ప్రాధాన్యం ఇవ్వాలనే డిమాండ్లు పెరుగుతున్నాయి. రానురాను పార్టీ టికెట్లపై మరింత దుమారం రేగి పార్టీకి నష్టం కలిగించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. రాబోయే ఎన్నికల్లో గట్టెక్కడంతో అంత తేలిక కాదని గుర్తించిన బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని అనేక వర్గాలను ఆకర్షించడానికి కృషి చేస్తుంది. వివిధవర్గాలను కూడగట్టుకునేందుకు సోషల్ ఇంజినీరింగ్‌తోపాటు పలు సంక్షేమ అభివృద్ధి వరాలను గుప్పిస్తోంది. వివిధ సామాజిక వర్గాలకు దగ్గరయ్యేందుకు చేపట్టిన చర్యలలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా జనసంకల్ప యాత్రను చేపట్టింది. రాష్ట్ర కేబినెట్ ఎస్సీలకు రెండు శాతం,ఎస్టీలకు నాలుగుశాతం రిజర్వేషన్లు పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది.అంతేకాక ఓబిసి,ఎస్టీ, ఎస్సీ, మహిళా, యువత, రైతులు, మైనార్టీ, చేనేత వర్గాలతో సమావేశాల నిర్వహణకు రాష్ట్రస్థాయిలో ఎనిమిది కమిటీలను ఏర్పాటు చేసింది. ప్రధానంగా కాంగ్రెస్‌కు వెనుదన్నుగా ఉంటున్న ఓబిసి,ఎస్సీ,ఎస్టీలపై బిజెపి ప్రత్యేక దృష్టిసారించింది. అగ్రవర్ణాలలో ఆర్థికంగా వెనుకబడిన వారికి రిజర్వేషన్లు కల్పించిన బిజెపి, దీనిపై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో లాభం పొందాలని ఆ అంశాన్నిప్రజల్లో విస్తృతంగా ప్రచారంచేస్తోంది. రాష్ట్రంలో బలంగా ఉన్న విభిన్న సామాజిక వర్గాలైన లింగాయత్‌లను, ఒక్కలిగులను ఆకట్టుకునేందుకు బిజెపి వ్యూహాత్మకంగా అడుగులేస్తోంది. రాష్ట్ర చరిత్రలో ఇప్పటివరకూ లింగాయత్‌లు బిజెపి వెన్నుదన్నుగా ఉంటుండగా, ఒక్కలిగులు మాత్రం ఆ పార్టీకి చేరవవడం లేదు. ఒక్కలిగులైన జెడిఎస్ నేత కుమారస్వామి, కాంగ్రెస్ నేత డికె. శివకుమార్‌లకు పోటీగా అదే వర్గానికి చెందిన ఉప ముఖ్యమంత్రి డా.అశ్వథ్ నారాయణ ఆ వర్గాన్ని బిజెపికి చేరువ చేసేందుకు యత్నిస్తున్నారు. వచ్చేఎన్నికల్లో లింగాయత్‌ల మద్దతు తిరిగి లభిస్తుందని భావిస్తున్న బిజెపి ఒక్కలిగులను కూడా ఆకర్షించడానికి ప్రయత్నిస్తోంది. సిలికాన్ నగరమైన బెంగళూరులోని 28 అసెంబ్లీ నియోజకవర్గాలపై బిజెపి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది. ఇక్కడ జరిగిన అభివృద్ధి ప్రచార అంశంగా ఎన్నికల్లో వెళ్లడానికి ఆ పార్టీ ప్రణాళికలు రూపొందించింది. గతంలో ప్రధానమంత్రి సబర్బన్ రైలుప్రాజెక్టుతోపాటు పలుఅభివృద్ధి ప్రాజెక్టులను ప్రకటించారు. చెన్నై-బెంగళూరు మధ్యదక్షిణ భారతదేశ తొలి వందేభారత్ రైలును ప్రధాని ప్రారంభించారు.ఈఅభివృద్ధి పనులతో బెంగళూరు వాసులు బిజెపిని చేరదీస్తారని ఆపార్టీ ఆశావహదృక్పథంతోఉంది. ●

# కాప్ 15 సదస్సులో జీవ వైవిధ్య ఒప్పందానికి ఆమోదం

## భారత్ సహా 200 దేశాల సానుకూలత

మాంట్రియెల్,డిసెంబర్ 20: జీవ వైవిధ్య ఒప్పందానికి కాప్ 15 సదస్సులో భారత్‌సహా దాదాపు 200 దేశాలు ఆమోదం తెలిపాయి. భూగోళంపై పర్యావరణాన్ని కాపాడటమే ఈ ఒప్పందం లక్ష్యం. గత నాలుగేళ్లపై దీనిపై వాదోపవాదాలు జరుగుతున్నాయి. భూతాపానికి కళ్లెం వేయాలన్న పారిస్ ఒప్పందం తరహాలోనే ఇది కూడా ఉంటుంది. అభివృద్ధి చెందుతున్న దేశాలకు అధిక నిధులు ఇవ్వాలన్న కాంగో డిమాండ్‌ను కాప్ 15 జీవ వైవిధ్య శిఖరాగ్ర సదస్సు అధ్యక్షుడు, చైనా పర్యావరణశాఖమంత్రి హుయాంగ్ రన్‌కైవ్ తోసిపుచ్చారు. కాలుష్యం, వాతావరణ మార్పుల నుంచి భూమిని కాపాడటం, మహాసముద్రాలు, రకరకాల జీవుల్ని కాపాడటం ఈ ఒప్పందం ప్రధాన ఉద్దేశం. 1970తో పోలిస్తే క్షీరదాలు, పక్షులు, ఉభయచర జీవులు, సరీసృపాలు, చేపల సంఖ్యలో 69 శాతం తగ్గుదల ఉందని నివేదికలు చెబుతున్నాయి. దీనికి అడ్డుకట్ట వేయడానికి అవసరమైన నిధుల సమీకరణ ఎలా అన్నదానిపైనే సుదీర్ఘ చర్చలు జరిగాయి. 2030 వరకెల్లా యేటా 20,000 కోట్ల డాలర్లు సమీకరించాలనేది ఒప్పందంలో ఒక అంశంగా ఉంది. జీవ వైవిధ్యానికి నష్టం కలిగించే రాయితీలను 2030నాటికి తొలగించడం లేదా సంస్కరించడం అవసరమని మాంట్రియల్ ఒప్పందం చెబుతోంది. ఆమేరకు బహుళజాతి కంపెనీలు, ఆర్థిక సంస్థలు తమ కార్యకలాపాల వివరాలను పారదర్శకంగా వెల్లడించాల్సి ఉంటుంది.

ఒప్పందంలోని మరో కీలకాంశం..2030 వరకెల్లా జీవ వైవిధ్యానికి సంబంధించిన 30 శాతం చొప్పున నేల, సముద్ర ప్రాంతాలకు రక్షణ కల్పించాలి. దీనినే 30 బై 30 అంటారు. ప్రస్తుతమిది 17 శాతం నేల, 10 శాతం సముద్రభాగాలుగా ఉంది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 110, ఒకరి మృతి

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,76,199

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్20:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 110 కేసులు నమోదయ్యాయి. ఒకరు మృతి. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,76,199కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,42,032 మంది కోలుకోగా 3490మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,677కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,348కి చేరగా,79,87,791 మంది వరకు కోలుకున్నారు.1,48,412మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,27,699కి చేరింది.అందులో 67,54,713 మంది కోలుకున్నారు.71,538మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,694కి చేరింది.అందులో 40,30,112మంది కోలుకున్నారు.40,307మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,316కి చేరింది.అందులో 35,56.218 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

## నిఘా ఉపగ్రహం పరీక్షలు తుదిదశకు చేరాయి: ఉత్తరకొరియా

**సియోల్, డిసెంబర్ 20:** తమ దేశం పరీక్షించిన నిఘా ఉపగ్రహం తీసిన ఫోటోలు నాసిరకంగా ఉన్నాయన్న విశ్లేషణలను ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్‌జోంగ్ సోదరి కిమ్ యో జాంగ్ ఖండించారు. తమ నిఘా ఉపగ్రహం పరీక్షలు చివరి దశకు చేరుకున్నాయని ఆమె తెలిపారు. ఆదివారం ఉత్తర కొరియా నిఘా ఉపగ్రహం దక్షిణకొరియాకు సంబంధించిన ఫోటోలను తీసింది. వాటిని పరిశీలించిన దక్షిణ కొరియా నిపుణులు అవి నాసిరకంగా ఉన్నాయన్నారు. అందుకు జాంగ్ మంగళవారం కౌంటర్ ఇచ్చారు. దక్షిణ కొరియాపై నిరంతర నిఘా కోసం గూఢచర్య ఉపగ్రహాన్ని ప్రయోగించాలనేది కిమ్‌జోంగ్ లక్ష్యాలలో ఒకటి. దేశీయంగానే దానిని రూపొందిస్తున్నామని



ఉత్తరకొరియా అధికారులు సోమవారం వెల్లడించారు. ఆదివారం దానిని ప్రయోగాత్మకంగా పరీక్షించామని తెలిపారు. ఆ ఉపగ్రహం తీసిన కొన్ని చిత్రాలను విడుదల చేశారు. దక్షిణ కొరియా రాజధాని సియోల్, ఇంచియాన్ వాటిలో కనిపించాయి. ఆ ఫోటోలు నలుపు, తెలుపు రంగుల్లో ఉన్నాయి. వాటి రిజల్యూషన్ కూడా తక్కువే అని దక్షిణ కొరియా నిపుణులు విశ్లేషించారు. అయితే, మరింత స్పష్టమైన చిత్రాలను అందించేలా గూఢచర్య ఉపగ్రహాన్ని ఉత్తరకొరియా తీర్చిదిద్దగలదని అంచనా వేస్తున్నారు.

# చిరుధాన్యాల వంటకాలతో



# ప్రధాని మోడీ లంచ్!


**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** పార్లమెంటు సమావేశాల సందర్భంగా వ్యవసాయ మంత్రి నరేంద్రసింగ్ తోమర్ ఇచ్చిన విందుకు ప్రధానిమోడీతోపాటు ప్రముఖులందరూ హాజరయ్యారు. సుమారు 40 నిమిషాలపాటు ప్రధానిమోడీ కూడా ఈ విందులోనే ఉపరాష్ట్రపతి, ఇతర కేంద్ర మంత్రులతో ముచ్చటిస్తూ భోజనంచేసారు. ప్రధాని నరేంద్రమోడీతోపాటు వ్యవసాయ మంత్రి నరేంద్రసింగ్ తోమర్, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్‌థంకర్, మాజీ ప్రధాని హెచ్‌డె దేవెగౌడలు కూడా ఉన్నారు. అంతేకాకుండా చిరుధాన్యాలతో తయారుచేసిన రోటీ, మిఠాయిలు ఈ విందులోప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జొన్నలు, రాగులు,సజ్జలను కలిపి చేసిన ఈ వంటకాలను ప్రధాని మోడీ ఎంతో ఇష్టంగా స్వీకరించారు. వ్యవసాయశాఖ సహాయ మంత్రి శోభాకరాండ్లజే మాట్లాడుతూ ప్రధాని చిరుధాన్యాల మధ్యాహ్న భోజనాన్ని ఎంతో ఇష్టంగా స్వీకరించారని హర్షం ప్రకటించారు. రాగి దోశ, రాగి రోటి, జొన్నల రోటి, హల్దీ కూర, సజ్జలు, చుర్మా వంటి వాటిని సిద్ధంచేసారు. సజ్జలతోకూడిన ఖీర్, జొన్నలతో రూపొందించిన కేక్ వంటివికూడా ఉన్నాయి. అంతకుముందు బిజెపి పార్లమెంటరీ పార్టీ సమావేశంలో మోడీ మాట్లాడుతూ అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా 2023ను నిర్వహించాలని సూచించారు. చిరుధాన్యలతో లభించే పోషక విలువలను విస్తృత ప్రచారం చేయాలని కోరారు. ప్రధాని చొరవతోనే ఐక్యరాజ్యసమితి 2023 సంవత్సరాన్ని చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించింది. భారత ప్రభుత్వం 2018లోనే పౌష్టికాహారం విలువలను చేర్చేందుకు చిరుధాన్యాలను చేర్చింది. అలాగే కేంద్రం విస్తృతంగా ప్రచారం చేస్తున్న పోషన్‌మిషన్ అభియాన్ కింద చిరుధాన్యాలను కూడా చేర్చింది. ఆహారభద్రత మిషన్‌కింద పోషక విలువలున్న తృణధాన్యాలు, చిరుధాన్యాలను కూడా 14 రాష్ట్రాల్లోని 212 జిల్లాల్లో అమలుచేసింది. ఆసియా, ఆఫ్రికా వంటి దేశాల్లో వీటిని ఎక్కువగా ఉత్పత్తి, వినియోగం కూడా చేస్తున్నాయి. చిరుధాన్యాల పంటలను ఎక్కువ సాగుచేస్తున్నాయి. భారత్, నైగర్, సూడాన్, నైజీరియా వంటి దేశాల్లోకూడా భారీ స్థాయిలో చిరుధాన్యాలు సాగవుతున్నాయి. భారత్‌తోపాటే ఇతర దేశాల్లో కంగ్ని, కుట్కి చిరుధాన్యాలుగా రాగులు, సజ్జలు, జొన్నలు వంటి వాటిని కూడా సాగుచేస్తారు.

దేశంలోని చాలా రాష్ట్రాలు ఎక్కువ రకాల చిరుధాన్యాలను సాగుచేస్తున్నాయి. గడచిన ఐదేళ్లలో భారత్ అత్యధిక ఉత్పత్తి చేసింది. 13.71నుంచి 18 మిలియన్ టన్నుల కంటే ఎక్కువ చిరుధాన్యాలను ఉత్పత్తి చేసిందని వ్యవసాయ శాఖ వెల్లడించింది.

## 'శునకమైనా చనిపోయిందా?'

# ఖర్గే వ్యాఖ్యలపై దద్దరిల్లిన రాజ్యసభ

**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** కేంద్ర ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన 'శునకం' వ్యాఖ్యలపై రాజ్యసభ దద్దరిల్లింది. ఖర్గే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ బిజెపి సభ్యులు ఆందోళనకు దిగారు. ఇందుకు కాంగ్రెస్ నేత ససేమిరా అనడంతో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ పరిణామాలపై రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ దన్‌ఖడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. భారత్ జోడో యాత్రలో భాగంగా రాజస్థాన్‌లోని అల్వార్‌లో జరిగిన ర్యాలీలో ఖర్గే మాట్లాడుతూ,దేశం కోసం కాం గ్రెస్ ఎంతో చేసింది. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీతో పాటు మరెందరో కాంగ్రెస్ నాయకులు ప్రాణత్యాగాలు చేశారు. బిజెపి దేశం కోసం కనీసం ఒక్క శునకాన్ని కూడా కోల్పోలేదు. అయినా కూడా తాము దేశభక్తులనే వారు చెబుతున్నారు. మేమైనా అంటే దేశ ద్రోహులుగా ముద్రవేస్తారు అని విమర్శలు గుప్పించారు. ఈ వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర దుమారానికి దారితీశాయి. మంగళవారం పార్లమెంట్ ప్రారంభం కాగానే,బిజెపి నేతలు ఖర్గే వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ ఆందోళన లేవనెత్తారు. రాజ్యసభలో కేంద్రమంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన ఖర్గే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అటు లోక్‌సభలోనూ బిజెపి, కాంగ్రెస్ నేతల మధ్య వాగ్వాదం జరిగింది. ఖర్గే వ్యాఖ్యలతో రాజ్యసభలో కొంతసేపు గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. కాంగ్రెస్ నేత క్షమాపణలు చెప్పాలంటూ బిజెపి సభ్యులు నినాదాలు చేశారు. ఈ క్రమంలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. కొందరు బల్లలపై నిల్చుని నిరసనలు చేశారు. ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ వారించినా వారు



వినిపించుకోలేదు. దీంతో ధన్‌ఖడ్ అసహనానికి గుర య్యారు. సభలో ఇలాంటి ప్రవర్తన మనకు చాలా చెడ్డపేరు తెస్తుంది. సభ నడిచే తీరుతో బయట ప్రజలు నిరుత్సాహానికి గురవుతున్నారు. కనీసం సభాపతి సూచనలను కూడా పట్టించు కోవట్లేదు. ఎంతటి బాధాకర పరి స్థితిని సృష్టిస్తున్నాం. నమ్మండి.. మనల్ని చూసి 135 కోట్ల మంది ప్రజలు నవ్వుతున్నారు అని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. అది పార్లమెంట్ వెలుపల జరిగింది. దాని గురించి సభలో ఆందోళలు సరికాదు, పక్షాల మధ్య అభిప్రాయబేధాలు ఉండొచ్చు. కానీ రాజ్యసభ పక్ష నేత మాట్లాడు తున్నప్పుడు ప్రతిపక్ష ఎంపీలు ఆటంకం కలిగించడం ప్రతిపక్ష నేత మాట్లాడుతుంటే మరో పక్షం అడ్డుకోవడం, అవన్నీ ఏంటీ? మనమేం పిల్లలం కాదు అని సభ్యులపై మండిపడ్డారు.



## బలమైన గాలులతో విమానంలో ఎగిరిపడ్డ ప్రయాణికులు

### పలువురికి తీవ్ర గాయాలు

**హోనొలులు, డిసెంబరు 20:** విమానాశ్రయంలో దిగడానికి కొద్దిసేపటి ముందు బలమైన గాలులు కుదిపేయడంతో పలువురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడిన ఘటన హవాయిలో చోటు చేసుకుంది. ఫీనిక్స్ నుంచి హోనొలులుకు బయల్దేరిన ఈ విమానం హవాయి ఎయిర్‌లైన్స్‌కు చెందినది. దీనిలో 300 మంది ప్రయాణిస్తున్నారు. సీటుబెల్టులు సరిగా ధరించనివారు పైకెగిరి, విమానం పై కప్పును ఢీకొట్టి కింద పడ్డారు. మరికొందరు అటూఇటూ ఊగిపోయి కిటికీలను, ముందున్న సీట్లను ఢీకొట్టారు. సీట్ల నుంచి విడివడి గాలలో ఎగిరినట్లయిందని పలువురు ప్రయాణికులు చెప్పారు. విమానం ఎత్తు రెండుసార్లు అకస్మాత్తుగా తగ్గిపోయిందన్నారు. మొత్తం మీద 36 మంది ప్రయాణికులు గాయాలపాలయ్యారు. 20 మందిని ఆసుపత్రులకు తరలించాల్సి వచ్చింది. కుదుపులకు గురైన విమానం అత్యవసరంగా కిందికి దిగేందుకు అనుమతించారు.

## ఆస్తి పన్ను రూ.1.9కోట్లు కట్టాలి

### తాజ్ మహల్‌కు ఆగ్రా మున్సిపాలిటీ నోటీసులు

**ఆగ్రా, డిసెంబరు 20:** ప్రపంచ ప్రఖ్యాతి పొందిన చారిత్రక కట్టడం తాజ్ మహల్‌కు ఆస్తి పన్ను చెల్లించాలంటూ అధికారులు నోటీసులు పంపారు. పెండింగ్‌లో ఉన్న వాటర్ బిల్లులను కూడా వెంటనే చెల్లించాలని సూచించారు. నిర్ణీత సమయంలోగా బిల్లులు చెల్లించకుంటే తాజ్‌ను సీజ్ చేస్తామని హెచ్చరిస్తూ ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఎఎస్ఐ)కు నోటీసులు పంపారు. ఆగ్రా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు చేసిన నిర్వాకమిది.



నోటీసులు అందుకున్న ఎఎస్ఐ అధికారులు అవాక్కయ్యారు. ఇలాంటి నోటీసులు అందుకోవడం ఇదే తొలిసారి అని, ఇదేదో పొరపాటుగా జరిగి ఉంటుందని చెప్పారు. ఎందుకంటే, పురాతన, చారిత్రక కట్టడాలకు పన్నులు వర్తించవని వివరించారు. వాటర్ బిల్లు కూడా తాజ్‌కు వర్తించదని అధికారులు పేర్కొన్నారు. తాజ్ మహల్ ఆవరణలో పచ్చదనాన్ని కాపాడేందుకు నీటిని ఉపయోగిస్తున్నామని తెలిపారు. ఆగ్రా మున్సిపల్ కార్పొరేషన్ జారీచేసిన నోటీసుల ప్రకారం, తాజ్ మహల్‌కు సంబంధించి రూ.1.9 కోట్ల ఆస్తి పన్ను, రూ.1.5లక్షల వాటర్ బిల్ పెండింగ్‌లో ఉన్నాయి. దీనిపై కమిషనర్ నిఃల్ స్పందిస్తూ, ఆగ్రా మాత్రమే కాదు, రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ డ్రైవ్‌ను ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టం సర్వే చేసి, పన్నులు లెక్కించామని తెలిపారు. వాటి ఆధారంగా ఆగ్రా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కట్టడాలకు నోటీసులు పంపామన్నారు. ఎఎస్ఐ నుంచి వచ్చే జవాబు ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని నిఃల్ వివరించారు.



## సైన్యానికి అందుబాటులోకి రానున్న 'ప్రళయ్' బాలిస్టిక్ క్షిపణులు

### చైనాను అడ్డుకునేలా క్షిపణికి ఆధునిక హంగులు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 20:** చైనా దూకుడుకు అడ్డుకట్ట వేయడానికి భారత రక్షణ దళాలు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. 150 నుంచి 500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించే ప్రళయ్ఞ్ బాలిస్టిక్ మిస్సైల్‌ను సైన్యానికి అందించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. దీనికి సంబంధించి చురుగ్గా పనులు జరుగుతున్నాయని రక్షణవర్గాలు తెలిపాయి. ప్రళయ్‌ని అందుబాటులోకి తేవాలని రక్షణ దళాలు ప్రతిపాదించగా, రక్షణ మంత్రిత్వశాఖ చురుగ్గా పరిశీలిస్తున్నదని అధికారిక వర్గాలు తెలిపాయి. దేశ రక్షణ కోసం రాకెట్ ఫోర్స్‌ను సృష్టించాలని రక్షణ దళాలు గతంలోనే ప్రతిపాదించాయి. దాంతో ప్రళయ్ ప్రతిపాదన ప్రాధాన్యత సంతరించుకుంది. ఉపరితలం నుంచి ఉపరితలానికి ప్రయోగించే ప్రళయ్ బాలిస్టిక్ క్షిపణిని 2021 డిసెంబర్ 22న, 23న రెండుసార్లు విజయవంతంగా ప్రయోగించారు. ఓ క్షిపణికి వరుసగా రెండురోజులు పరీక్షలు నిర్వహించడం రక్షణశాఖ చరిత్రలో అదే తొలిసారి అన్నది గమనార్హం. అప్పటి నుంచీ సైనిక అవసరాలకు అనుగుణంగా ప్రళయ్ క్షిపణులను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ క్షిపణిని ప్రయోగించినపుడు అడ్డుకునేందుకు శత్రువులు ప్రయోగించే ఇంటర్‌సెప్టార్ మిస్సైల్స్‌ను తప్పించుకొని వెళ్లేలా ఆధునీకరిస్తున్నారు.

## సిరిల్ రాంఫోసాకే మళ్లీ దక్షిణాఫ్రికా పగ్గాలు



**జొహన్నెస్‌బర్గ్, డిసెంబరు 20:** నగదు అక్రమ చలామణి ఆరోపణలపై అభిశంసనకు గురికాకుండా తప్పించుకున్న కొద్దిరోజులకే దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసా ఆపలక ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీకి మళ్లీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. దీంతో ఆయన రెండోసారి దేశాధ్యక్షుడిగా ఎన్నికయ్యే అవకాశాలు పెరిగాయి. రమఫోసా సొంత వ్యవసాయక్షేత్రం ఫాలా ఫాలాలో జూన్‌లో విదేశీ కరెన్సీ కట్టలు దొరకడంపై పార్లమెంటు సంఘం దర్యాప్తు జరిపింది. ఆ డబ్బు తన వ్యవసాయక్షేత్రంలోని అపురూప జంతువులను కొనడానికి ఒక విదేశీయుడు ఇచ్చినదని రమఫోసా వాదించారు. ఆ విదేశీ కొనుగోలుదారుడి ఆచూకీ ఇంతవరకు తెలియలేదు. రమఫోసా దేశాధ్యక్షుడిగా తన రాజ్యాంగ బాధ్యతలను ఉల్లంఘించారని ఆరోపణలు వెల్లువెత్తాయి. వీటిపై పార్లమెంటు సంఘం దర్యాప్తు ఇంకా కొనసాగుతూనే ఉంది. రమఫోసా మాత్రం తాను ఏ తప్పు చేయలేదంటున్నారు. ఈ నెల 13న పార్లమెంటులో రమఫోసాపై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టారు. నలుగురు సీనియర్ పార్టీ సభ్యులు తమ పార్టీ ఆదేశాల ప్రకారం తీర్మానానికి అనుకూలంగా ఓటు వేయడానికి నిరాకరించడంతో రమఫోసా అభిశంసన నుంచి తప్పించుకున్నారు. అనంతరం పాలక ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో రమఫోసాతో మాజీ ఆరోగ్య మంనరతి జ్వెలి మిఃజే పోటీ పడ్డారు. ఆయన అనుచరులు కొవిడ్ 19 విజృంభణ కాలంలో కోట్లాది రాండ్‌ల కుంభకోణానికి పాల్పడ్డారని ఆరోపణలు రావడంతో జ్వెలీ పదవి నుంచి తప్పుకోవలసి వచ్చింది. అయినా పార్టీ అధ్యక్ష ఎన్నికలో ఆయన రమఫోసా కన్నా ముందంజలో ఉన్నట్లు మొదట్లో వార్తలు వచ్చాయి. చివరకు పార్టీ ప్రతినిధులు ఓట్ల కొనుగోలుకు భారీగా డబ్బు చేతులు మారాయని, అదే రమఫోసా గెలుపునకు కారణమైందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## గుజరాత్‌లో అధికార పార్టీ బిజెపికి స్వతంత్ర ఎమ్మెల్యేల మద్దతు

# గవర్నర్ దేవవ్రత్‌కు మద్దతు లేఖలు



**గాంధీనగర్, డిసెంబరు 20:** గుజరాత్ అసెంబ్లీకి ఇటీవల జరిగిన ఎన్నికల్లో ముగ్గురు బిజెపి తిరుగుబాటు నాయకులు స్వతంత్ర ఎమ్మెల్యేలుగా గెలిచారు. అయితే వీరు రాష్ట్రంలోని అధికార బిజెపికి మంగళవారం తమ మద్దతు ప్రకటించారు. కొత్తగా ఏర్పాటైన 15వ లెజిస్లేటివ్ అసెంబ్లీ గాంధీనగర్‌లో మంగళవారం ఉదయం మొదటి సమావేశం ప్రారంభించాడానికి ముందే ఈ ముగ్గురు ఇండిపెండెంట్ ఎమ్మెల్యేలు.. ధావల్‌సిన్హ్ జలా, ధర్మేంద్రసిన్హ్ వాఘేలా, మావ్‌జీభాయి దేశాయి రాజ్‌భవన్‌లో గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌తో భేటీ అయ్యారు. తాము అధికార బిజెపికి మద్దతు ఇస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆ ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలు గరవ్నర్‌కు దేవవ్రత్‌కు అధికార పార్టీకి తమ మద్దతు తెలుపుతున్నట్లు లేఖలు కూడా అందజేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ అవలంబిస్తున్న ప్రజానుకూలమైన పనులకు ప్రేరణ పొందామని, అందుకే తాము అధికార బిజెపికి మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నామని వారు గవర్నర్‌కు ఇచ్చిన లేఖల్లో పేర్కొన్నారు. ఆ తర్వాత, ఆ ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలు కొత్తగా ఎన్నికైన అసెంబ్లీ స్పీకర్ శంకర్‌చౌదరిని కలిసి అధికార పార్టీకి తమ మద్దతు కొనసాగించాలన్న నిర్ణయాని ్న తెలిపారు. ఈసారి బిజెపి రాష్ట్రంలోని మొత్తం 182 అసెంబ్లీ స్థానాలకు గాను 156 సీట్లు గెలుపొంది అధికారాన్ని కైవసం చేసుకున్నది. ఇదిలా ఉండగా.. కాంగ్రెస్ పార్టీకి 17 సీట్లు దక్కగా, ఆమ్ ఆద్ మ్ పార్టీకి ఐదు, ఇండిపెండెంట్లకు మూడు, సమాజ్‌వాదీ పార్టీకి ఒక సీటు లభించాయి. ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేయాలన్న నిర్ణయానికి ముందు ఆ ముగ్గురు జలా, వాఘేలా, దేశాయి బిజెపితోనే ఉండేవారు. వారు ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్నందుకు వారిని బిజెపి పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఇదిలా ఉండగా.. ఆరావలి జిల్లాలోని బయాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జలా, వడోరలోని వాఘోదియా స్థానం నుంచి వాఘేలా, బనస్కంటాలోని ధనేరా సీటు నుంచి దేశాయిలకు బిజెపి టికెట్లు నిరాకరించడంతో వారు ఇండిపెండెట్లుగా పోటీచేసి గెలిచారు. కాగా, రాజ్‌భవన్ వెలుపల ఆ ముగ్గురు ఎమ్మెల్యేలు మీడియాతో మాట్లాడుతూ తమ తమ నియోజకవర్గాల అభివృద్ధికి అధికార పార్టీకి మద్దతు ఇవ్వాలన్న నిర్ణయాన్ని సమర్థించుకున్నారు. తాము ఎటువంటి స్వార్థ ప్రయోజనాలను ఆశించకుండా కేవలం తమ తమ నియోజక వర్గాల్లో అభివృద్ధిపనులు సజావుగా అమలయ్యేందుకు తాము అధికారపార్టీకి మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నామని జలా అన్నారు. అలాగే వాఘేలా కూడా ఇటువంటి అభిప్రాయాన్నే వ్యక్తీకరించారు. తాను మొదటి నుంచి బిజెపితోనే ఉన్నానని వాఘేలా అన్నారు.

# పౌరహత్యల్లో ప్రమేయమున్న

## ముగ్గురు ఉగ్రవాదుల హతం

**శ్రీనగర్, డిసెంబరు 20:** తెల్లవారుజామునే జమ్మూ-కశ్మీర్ తుపాకుల కాల్పులతో దద్దరిల్లిపోయింది. ఇక్కడి సోపియాన్ జిల్లాలో భద్రతా బలగాలను, ఉగ్రవాదులకు మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. మృతులను లష్కరే తోయిబాకు చెందిన స్థానిక ఉగ్రవాదులుగా గుర్తించారు. వీరిలో ఇద్దరికి జమ్మూ-కశ్మీర్‌లో జరిగిన పౌర హత్యల్లో ప్రమేయం ఉందని కశ్మీర్ జోన్ పోలీసులు వెల్లడించారు. లతీఫ్ లోన్ అనే ఉగ్రవాది, కశ్మీరీ పండిట్ పురాణ కృష్ణ భరత్ హత్యలో పాల్గొన్నాడని, ఉమర్ నజీర్‌కు నేపాల్‌కు చెందిన టిల్ బహదూర్ థాపా హత్య కేసుతో సంబంధం ఉందని పోలీసులు ట్విట్టర్ వేదికగా తెలిపారు. మరో ఉగ్రవాదిని గుర్తించాల్సి ఉందన్నారు. సోపియాన్‌లోని ముంజే మార్గ్ ప్రాంతంలో మంగళవారం తెల్లవారు జామున భద్రతా బలగాలు ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్ నిర్వహిస్తున్న సమయంలో ఈ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఎన్‌కౌంటర్ అనంతరం, ఘటనా స్థలం నుంచి ఒక ఏకే 47 రైఫిల్, రెండు పిస్తోళ్లను స్వాధీనం చేసుకున్నట్లు కశ్మీర్ ఎడిజిపి వెల్లడించారు.

## 31.92 లక్షల కోట్లకు చేరిన నగదు చెలామణి

### లోక్‌సభలో వెల్లడించిన కేంద్ర ఆర్థిక మంత్రి సీతారామన్

**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** ఈ నెల రెండో తేదీ నాటికి దేశంలో వార్షిక నోట్ల చలామణి 7.98 శాతం పెరిగి రూ.31.92 లక్షల కోట్లకు చేరుకుంది. ఈ మేరకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ నిన్న లోక్‌సభకు తెలిపారు. నగదు చలామణిని వీలైనంత వరకు తగ్గించడం, నల్లధనాన్ని అరికట్టే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం, భారతీయ రిజర్వు బ్యాంకు డిజిటల్ కరెన్సీని ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. డెబిట్ కార్డు లావాదేవీలపై ఎండిఆర్ చార్జీలు విధించకుండా బ్యాంకులను ఆదేశించినట్లు చెప్పారు. అక్టోబరులో 7.01 శాతంగా ఉన్న ద్రవ్యోల్బణం నవంబరు నాటికి 4.67 శాతానికి దిగి వచ్చినట్లు ఆర్థిక శాఖ సహాయమంత్రి పంకజ్ చౌధరి తెలిపారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు గతేడాది 81,973 మిలియన్ డాలర్లుగా ఉండగా, ఈ యేడాది అవి 84,835 మిలియన్ డాలర్లకు పెరిగినట్లు పేర్కొన్నారు. అలాగే మనీలాండరింగ్ కేసులకు సంబంధించి క్రిప్టో ఏజెన్సీలకు చెందిన రూ.907 కోట్ల ఆస్తులను ఇడి అటాచ్ చేసిందని, దీంతో సంబంధం ఉన్న ముగ్గురు అరెస్ట్ అయ్యారని తెలిపారు.

# ప్రపంచదేశాల్లో 65.85 కోట్లకు చేరిన వైరస్ కేసులు

## 66.74 లక్షలకు పెరిగిన కరోనా మరణాలు

**జెనీవా, డిసెంబరు 20:** ప్రపంచదేశాల్లో కరోనాకేసులు పెరుగుతూ పోతున్నాయి. చిన్నదేశాల్లో అందులోనూ వైరస్ సక్రమంగా అందని దేశాల్లో ఈకేసులు మరింతగాపెరుగుతుండటం ఆందోళన పెంచుతోంది. ప్రపంచదేశాల్లో మంగళవారం నాటికి మొత్తం 65.85 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.74 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 63.21కోట్లవరకూ రికవరీలు నమోదుకాగా మరో 1.97 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.16 కోట్లమందికి కరోనాసోకి 19.73 లక్షలమంది చనిపోయారు. మరో 7771 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.54 కోట్లకుపైగా నమోదుకాగా మరో 42.06 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.06 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.73 లక్షలమంది చనిపోయారు. మరో 9150 మందిపరిస్థితి సీరియస్‌గా ఉంది. రికవరీలు 11.55 కోట్లకుపైగా నమోదుకాగా మరో 34.53 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.39 కోట్లకుపైగా కరోనా కేసులునోదుకాగా 15.06 లక్షలమంది చనిపోయారు. మరో 9856 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 19.24కోట్లకుపైగా నమోదుకాగా మరో 99.96 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.62 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా 13.39 లక్షలమంది ఇప్పటికే చనిపోయారు. మరో 10,207 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 11.04 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 2,58,289 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,43,356 మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.34 కోట్లకుపైగ ఆకరోనా కేసులునమోదుకాగా 22,968 మరణాలు సంభవించాయి. రికవరీలు 1.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5,54,890 మంది ఇప్పటికీ వైరస్‌తోసతమతం అవుతూ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు.

## కీవ్‌పై 35 డ్రోన్లతో రష్యా దాడి



**కీవ్, డిసెంబర్ 20:** ఉక్రెయిన్‌ను ఎలాగైనా లొంగదీసుకోవాలన్న లక్ష్యంతో ఉన్న రష్యా మరోసారి దాడులను ఉధృతం చేసింది. రాజధాని కీవ్‌ను లక్ష్యంగా చేసుకొని డ్రోన్లతో విరుచుకుపడింది. ఆ నగర మౌలిక వసతులను ధ్వంసం చేయడానికి 35 కామికేజ్ డ్రోన్లను రంగంలోకి దించింది. పలు ప్రాంతాల్లో విద్యుత్ గ్రిడ్లను నాశనం చేసింది. తాము 30 డ్రోన్లను కూల్చామని ఉక్రెయిన్ దళాలు ప్రకటించాయి. కీవ్‌పై దాడుల్లో ముగ్గురు గాయపడగా, 9 భవనాలు ధ్వంసమైనట్లు అధికారులు తెలిపారు. ఆరు రోజుల్లో కీవ్‌పై మూడోసారి డ్రోన్లతో రష్యా దాడులకు పాల్పడింది. ఈ యుద్ధంలో పొరుగు దేశమైన బెలారస్‌ను తమ తరఫున రంగంలోకి దించేందుకు రష్యా మంతనాలు జరుపుతోంది. అందులో భాగంగా బెలారస్ అధ్యక్షుడు లుకాషెంకోను కలిసేందుకు రష్యా అధ్యక్షుడు పుతిన్ మిన్స్క్‌కు చేరుకున్నారు. పుతిన్ ఆ దేశానికి వెళ్లడం మూడున్నరేళ్లలో ఇదే తొలిసారి. కాగా, బెలారస్‌ను యుద్ధంలోకి దించేందుకే పుతిన్ అక్కడికి వెళ్లారన్న వార్తల్ని రష్యా ఖండించింది.

# కేంద్రమంత్రికి యం.పి. కృతజ్ఞతలు



పిఠాపురం, డిసెంబర్ 20, ప్రభాతవార్త : కేంద్రీయ విద్యాలయం శాశ్వత భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు మంగళవారం విద్యాశాఖా మంత్రి అన్నపూర్ణదేవిని కాకినాడ పార్లమెంట్ సభ్యులు వంగా గీతా విశ్వనాథ్ మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్ సమావేశాలు అనంతరం యం.పి. గీత కేంద్ర మంత్రిని కలిసి కాకినాడ కేంద్రీయ విద్యాలయం శాశ్వత భవన నిర్మాణం కోసం రూ.25 కోట్లు మంజూరు చేసినందుకు విద్యార్థులు, తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు తరుపున ధన్యవాదములు తెలియ చేశారు.అనంతరం యం.పి. గీత కేంద్రమంత్రికి సాలువా కప్పి, పుష్ప గుచ్చాలతో ఘనంగా సత్కరించారు. నిధులు మంజూరైన నేపథ్యంలో త్వరితగతిన నిర్మాణం పూర్తి అయ్యేలా అధికారులును ఆదేశించాలని కేంద్ర మంత్రిని యం.పి. కోరారు.



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# టీడీపీ ఇదేం ఖర్మ



అమలాపురం,డిసెంబరు20,ప్రభాతవార్త : అమలాపురం పట్టణంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిక్కరెడ్డి నేతాజీ ఆధ్వర్యంలో 8 వ వార్డులో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో నియోజకవర్గం ఇంచార్జి,మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు పాల్గొన్నారు.అనంతరం కార్యక్రమంలో పట్టణంలోని ప్రజలతో నేరుగా మాట్లాడి వైసిపి పాలనలో వారు ఎదుర్కొంటున్న సమస్యల్ని, నీటి పన్ను,ఇంటి పన్ను, మరియు పెరిగిన ధరల గురించి ప్రజలకు తెలియజేసి ఇదేం కర్మ మన రాష్ట్రానికి అని తెలిపారు.ఇందుకు మద్దతుగా మిస్డ్ కాల్ ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కర్రీ రామ స్వామి,జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడ సోంబాబు,అల్లవరం మండలం అధ్యక్షులు దెందుకూరి సత్తిబాబు రాజు,నల్లా స్వామి,గుబ్బల మూర్తి,మాక్కిరెడ్డి పూర్ణిమ,భాస్కర్ల రామకృష్ణ, వలవల శివరావు,కుంచె వెంకన్న బాబు, గంధం శ్రీను, గెల్లా మీనా కుమారిపార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 40వ రోజుకు చేరుకున్న జనసేనమహాపాదయాత్ర





కోరుకొండ డిసెంబర్ 20 (ప్రభాతవార్త) కోరుకొండ మండలం, మధురపూడిగ్రామంలో జరిగినజనం కోసం జనసేనమహాపాదయాత్ర 40వ రోజుకుచేరుకుంది. ఈ కార్యక్రమంలో రాజానగరం నియోజకవర్గ జనసేన నాయకురాలు నా సేన కోసం నా వంతు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల కోఆర్డినేటర్,బత్తుల వెంకటలక్ష్మి, ఆధ్వర్యంలో జనసేన సీనియర్ నేతలు,మధురపూడి జనసేన కార్యకర్తలు గ్రామంలో ప్రతి ఇంటికి రాత్రి సమయంలో తిరిగి పవన్ కళ్యాణ్ ఆశయాల కోసం, ఆయన నాయకత్వ పటిమను గూర్చి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ప్రతీ ఒక్కరు బాధ్యతగా ఒక్కసారి పవన్ కళ్యాణ్ కిఅవకాశంఇవ్వాలని కోరారు.వ్యవస్థల్ని నిర్వీర్యం చేస్తున్న ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సమిష్టిగా ఎదుర్కొని ఈ విధ్వంసకర ప్రభుత్వాన్ని గద్దెదించి జనసేన ప్రభుత్వాన్ని స్థాపించడానికి ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలనిపిలుపునిచ్చారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, విధివిధానాల ముద్రించిన కరపత్రాలను పంచారు. కార్యక్రమంలో ఆకుల కొండయ్య, ఆకుల ముత్యాలు,కొనే రామకృష్ణ,నాందే ప్రసాద్ బడుగు వెంకటేష్,ఆకుల ప్రసాద్, మేడిశెట్టి వెంకటేశ్వరావు,చల్లాభత్తులరాంబాబు,తిరుములనాధుని గంగబాబు,వేలివి కృష్ణ,సోడసానివీరనాగేష్,గణేనుల రాంబాబు,ఆకుల కృష్ణ,తోరం సురేంద్ర,బులా బాలకృష్ణ,దారానాగేశ్వరావు,ఆకుల రాముడు, సీనియర్ నేతలు కిమిడి శ్రీరామ్, అడ్డాల శ్రీను,వేగిశెట్టి రాజు, బోయిడి వెంకటేష్, తోరాటి శ్రీను, తోట అనిల్ వాసు,దేవన దుర్గాప్రసాద్, చిట్టిప్రోలు సత్తిబాబు, మట్టా వెంకన్న, మద్దాల ఏసుపాదం, కాంద్రేగుల పోసి రత్నాజీరావు, బండి సత్య ప్రసాద్,కొండేటి సత్యనారాయణ, గంగిశెట్టి రాజేంద్ర,అరిబోలు బాలు, కొత్తపల్లి బుజ్జి, చిక్కిరెడ్డి దొరబాబు,మిరియాల సాయి, నక్కా శివకృష్ణ కిమిడి సత్తిబాబు, పలువురు నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు



పిఠాపురం, డిసెంబర్ 20 ప్రభాతవార్త : పిఠాపురం పట్టణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను వైసిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. పిఠాపురం శాసన సభ్యులు పెండం దొరబాబు ఆధ్వర్యంలో ఈ సందర్భంగా వారు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. దీనిలో భాగంగానే మంగళవారం జగ్గయ్య చెరువులో మొక్కలు నాటారు. స్థానిక రాజావారి కోట ఆవరణలో వైసీపీ కార్యాలయం సమీపంలో మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. బుధవారం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుక పురస్కరించుకుని షటిల్ టోర్నమెంట్, మొక్కల నాటడం, ముగ్గుల పోటీలునిర్వహించారు. ముగ్గుల పోటీలో విజేతలకు ఎమ్మెల్యే దొరబాబు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు, పిఠాపురం, కొత్తపల్లి జడ్పిటిసిలు పిఠాపురం మున్సిపల్ చైర్ పర్సన్ గండేపల్లి సూర్యవతి, వైస్ చైర్ పర్సన్ లు పశ్చిమల్ల జ్యోతి, కొత్తపల్లి పద్మ, అర్బన్ బ్యాంక్ చైర్మన్ బాలపల్లి రామచంద్ర కుమార్, మున్సిపల్ కౌన్సిలర్ లు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఆలయాల చైర్మన్లు, వైసిపి నాయకులు కొత్తపల్లి సత్యనారాయణ, పశ్చిమ అప్పలరాజు, గ్రంధి వెంకట గణేష్, వైసీపీ పట్టణ అధ్యక్షులు బొజ్జ పెదకాపు, బొజ్జ దొరబాబు అయ్యలు, సయ్యద్ మొహిద్దిన్, ముమ్మిడి శ్రీనివాస్, బత్తిన రాజశేఖర్, వజ్రపు వీరేష్, ఉలవల భూషణం తదితరులు పాల్గొన్నారు.

# భావితరాల భవిష్యత్తుకై పర్యావరణాన్ని కాపాడాలి ఎంఎల్ఏ పర్వత ప్రసాద్



శంఖవరం డిసెంబరు 20 ప్రభాతవార్త భావితరాల భవిష్యత్తు కోసం పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరి పైన ఉ ందని ప్రత్తిపాడు శాసనసభ్యు లు పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ హై స్కూల్లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు పర్వత ప్రసాద్ ముఖ్య అతిథి గా పాల్గొన్నారు ఈ సందర్భంగా పర్వత మాట్లాడుతూ . ప్రస్తుత కాలంలో పెరుగుతున్న వాతావరణ కాలుష్యాన్ని ఎదుర్కోవాలంటే పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని దీని కొరకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయంలో గల ఖాళీ స్థలాల్లో అధికారులు పొలాల్లో రైతులు మొక్కలు నాటి వాడిని పెంచే బాధ్యత తీసుకోవాలని ఆయన సూచించారు భావితరాల భవిష్యత్తు కోసం పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరి పైన ఉందని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ పర్వత రాజబాబు, ఏలేశ్వరం రేంజ్ అటవీ శాఖ అధికారి దుర్గా రాంప్రసాద్ శంకవరం అటవీ శాఖ అధికారి ఆనంద్ కుమార్ ఉప సర్పంచ్ చింతమనీడి కుమార్, వైకాపా నాయకులు బుర్ర లచ్చబాబు, మండల అభివృద్ధి అధికారి జే రాంబాబు, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో రాజగోపాల్, ఏపిఎం ఏ వెంకటరమణ, గార్డ్ సత్యనారాయణ నాలుగు మండలాల అటవీ శాఖ అధికారులు అధికారులు వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ఉద్యోగిపై కేసు నమోదు

అమలాపురం రూరల్, డిసెంబర్ 20, (ప్రభాత వార్త): స్వల్పకాలిక రుణంపై డబ్బులు అప్పుగా ఇచ్చి ఆ డబ్బులకు అధిక వడ్డీలు వసూలు చేయడమే కాకుండా మానసికంగా వేధింపులకు గురి చేస్తున్న పోలీస్ ఉద్యోగిపై పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయ్యింది. పూర్తి వివరాల్లోకి వెళితే... అమలాపురం రూరల్ మండలం ఈదరపల్లి గ్రామ పరిధి ఆర్ ఆర్ నగరకు చెందిన సాన బోయిన కనకదుర్గ కుటుంబ సభ్యులకు స్వల్పకాలిక రుణంపై పోలీస్ ఉద్యోగి సురేష్ అప్పుగా డబ్బు ఇచ్చాడు. ఇచ్చిన అప్పుకు వడ్డీతో సహా చెల్లించిన్నప్పటికీ పెనాల్టీ అంటూ వేధింపులకు గురి చేస్తున్నాడని, అతనిపై చర్యలు తీసుకోవాలంటూ సానబోయిన కనకదుర్గ పట్టణ పోలీస్ స్టేషన్లో మంగళవారం ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రభాకర రావు తెలిపారు.

# ఘనంగా సమైక్య యూత్ క్రిస్మస్ వేడుకలు




సఖినేటిపల్లి,డిసెంబర్ 20,ప్రభాత వార్త: అంతర్వేది దేవస్థానం గ్రామంలో సమైక్య యూత్ ఆధ్వర్యంలో బుంగ వారి గ్రూపు నందు క్రిస్మస్ వేడుక ఘనంగా నిర్వహించారు.ప్రఖ్యాత ప్రసంగీకులు పాస్టర్ వి. జేమ్స్ క్రిస్మస్ సందేశాన్ని అందించారు.ముఖ్య అతిథిగా వైకాపా రాష్ట్ర నాయకులు కె యస్ ఎన్ రాజు పాల్గొని మాట్లాడుతో క్రీస్తు బోధనలు విశ్వానికి శాంతి బోధనలని అన్నారు.చిన్నారులు మధుర గీతాలు ఆలపించారు.ఈ కార్యక్రమంలో స్థానిక చర్చి పాస్టర్లు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సమ్మేళనం



అమలాపురం,డిసెంబర్20, ప్రభాతవార్త : రాష్ట్ర సక్షమ్ సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కె.శ్రీమన్నారయణ ఆధ్వర్యంలో దివ్యాంగుల సమ్మేళనం కార్యక్రమం స్టానిక రోటరీ క్లబ్ పంక్షన్ హాల్లో మంగళవారం జరిగింది.ఈ కార్యక్రమంలో దివ్యాంగులలో మానసిక వికలాంగులు, ప్రత్యేకంగా అంధులు వివిధ కార్యక్రమాల ద్వారా 2024 అంధులు లేని భారతావని గా విస్తృత కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.ముఖ్యంగా కార్నియా ఇంప్లాటేషన్ దానికి అనుగుణంగా దాతలు కార్నియా ద్వారా సేకరణ వారి నిర్యాణ (పరమ పదించిన)సమయంలో సేకరించాలని ,అందుకోసం దాతల నుండి దానపత్రం, ఒప్పందపత్రాలను ఇవ్వాలని అన్నారు.ఈ సమ్మేళన సభ సందర్భంగా జిల్లా కార్యదర్శి అతిథులతో పాటు జిల్లా కార్యదర్శి నిమ్మకాయల సురేష్ ను సత్కరించి సన్మానం చేశారు.శోభాయాత్రలో శ్రేయా స్కూల్ విద్యార్థులు,ఆర్ ఎస్ ఎస్,వాలెంటీర్లు ,వైద్యులు పాల్గొన్నారు.సంస్థ ఆశయాలు ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ సంయోజకులు వాద్రేవు కామరాజు,కోనసీమ డివ్యాంగుల సేవా సంక్షేమ సంఘం నిర్వహకులు వంటెద్దు వెంకన్నాయుడు, సప్పా నాగేశ్వరరావు, చొల్లంగి అనిల్ కుమార్, సత్య ప్రియాంక, సక్షమ్ ప్రాంతీయ ప్రచారక్ అధిత్య, జిల్లా సెక్రటరీ రాఘవేంద్ర, ట్రెజరర్ టి.తులసి, బి.జగదీష్ లు ఆధ్వర్యం వహించారు.అలాగే దివ్యాంగ సంఘ నాయకులు మోటూరి వెంకటేశ్వర రావు, నాగావరపు పరశురాముడు, కె.సత్య సుబ్రమణ్యం, గంటా గోవింద్,సుంకర రాజు,పెనుమాల నాగరాజు,బొంతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మహిళ మెడలో నుంచి బంగారు గొలుసు అపహరణ

మామిడికుదురు. డిసెంబర్20 ప్రభాతవార్త : మహిళ మెడలో నుంచి బంగారు గొలుసు అపహరణకు గురైన సంఘటన సోమవారం రాత్రి మండలం లోని మొగలికుదురు గ్రామంలో జరిగింది. నగరం ఎస్సై షేక్ జానీబాషా తెలిపిన వివరాలు ప్రకారం కారుపర్తి జయభారతి అనే మహిళ ఒంటరిగా ఉన్న విషయాన్ని గమనించిన దొంగ ఆమె ముఖంపై చొక్కాను ముసుగుగా వేసి ఆమె మెడలో మంగళ సూత్రాలతో కలసిఉన్న బంగారు గొలుసును లాక్కొని పారిపోయాడు. జయభారతి భర్త చంద్రయ్య15 రోజుల క్రితం హైదరాబాద్ లో ఉంటున్న కుమారుని ఇంటికి వెళ్లారు. అక్కడ నుంచి తిరుపతి వెళ్ళారని ఈ విషయాన్ని గమనించిన దొంగ ఆమె ఇంట్లో ప్రవేశించి దొంగ తనానికి పాల్పడినట్లు ఎస్సై తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా స్వామి రఘువీర నందాజీ కి 2 లక్షలు



అనపర్తి డిసెంబర్ 20 ప్రభాతవార్త : అనపర్తి వివేకానంద సెంటర్ వద్ద రాజమండ్రి ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేస్తున్న శ్రీ రామకృష్ణ భక్త సమ్మేళనానికి అనపర్తి శ్రీ రామకృష్ణ సేవా సమితి సమకూర్చిన 2 లక్షలు రూపాయల విరాళాన్ని అనపర్తి శాసనసభ్యు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా రాజమండ్రి రామకృష్ణ మఠం మేనేజర్ స్వామి రఘు వీరానందాజీ మహారాజ్ కు అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు సమితి అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు పడాల సుబ్బారెడ్డి, సమితి ఉపాధ్యక్షులు సత్తి రామ కృష్ణారెడ్డి (రాంబాబు), సత్తి వెంకటరెడ్డి (బులితమ్మి), తేతలి సుందర రామారెడ్డి, వివిఆర్ సుబ్రహ్మణ్యం, సమితి కార్యదర్శిలు తాడి చంద్రశేఖర్ రెడ్డి, మల్లిడి శ్రీనివాస్ రెడ్డి (లెఫ్ట్), రామకృష్ణ మిషన్ సభ్యుడు దుర్గాప్రసాద్, సమితి సభ్యులు పుల్లేపు వెంకన్న బాబు, తాడి జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 20 కోట్ల రూపాయల ధాన్యం కొనుగోలు

## రైతుల ఖాతాల్లోకి కోటి రూపాయలు



గోకవరం డిసెంబర్ 20 ప్రభాత వార్త : గోకవరం మండలంలో రైతుల వద్ద నుండి ఇప్పటి వరకు 20 కోట్ల రూపాయల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, ఇంకా కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని వ్యవసాయ శాఖ అధికారిణి రాజ రాజేశ్వరి తెలిపారు.. రైతులు కోతలు ప్రారంభించి, నూర్పిడి చేసుకుని, ఆరబెట్టు కుంటున్నారని, ధాన్యాన్ని పరిశీలించి, తేమ శాతాన్ని టెస్ట్ చేసి కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. మండలంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అలాగే కోటి రూపాయల వరకు రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ అయిందని, మిగిలిన డబ్బులు వంతులు వారీగా ఖాతాల్లో పడుతుందని చెప్పారు.. ధాన్యం అమ్మి 21 రోజులు పూర్తి అయిన రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని చెప్పారు. అలాగే కొంతమంది రైతులకు డబ్బులు జమ కాకపోతే వెంటనే సరి చేయడం జరుగుతుందని అన్నారు. మిల్లర్ల వద్ద కొన్ని సమస్యలు కారణంగా డబ్బులు పడడం ఆలస్యం అయిన కంగారు పడాల్సిన పని లేదని చెప్పారు.

# ఎంతో సమర్ధవంతంగా భూముల రి సర్వే చేయాలి



ముమ్మిడివరం, డిశంబర్ 20 (ప్రభాత వార్త) : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీసర్వే ప్రక్రియను ఎంతో సమర్థవంతంగా నిర్వహించాలని ముమ్మిడివరం నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. ముమ్మిడివరం నగర పంచాయతీ కార్యాలయంలో మంగళవారం కమిషనర్ జి లోవరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చైర్మన్ ప్రవీణ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. భూముల రీసర్వేల భాగంగా డ్రోన్ డెమోను చైర్మన్ ప్రారంభించారు. చైర్మన్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్షణ పథకంలో భాగంగా డ్రోన్ల ద్వారా భూముల రీ సర్వే చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం తహశీల్దార్ రాంబాబు, వైస్ చైర్మన్లు వేటుకూరి బోసురాజు, రెడ్డి హేమ సుందరి శివన్నారాయణ, ఫ్లోర్ లీడర్ ములపర్తి బాలకృష్ణ, కౌన్సిలర్ గంజా శ్రీను, వైకాపా నాయకులు పెయ్యల చిట్టిబాబు, గణేషుల బ్రహ్మానందం, కాండ్రేగుల త్రిమూర్తులు, భీమవరపు దుర్గారావు, రాధాకృష్ణ, కో ఆప్షన్ సభ్యులు రామాయణం రాంబాబు, బడుగు శ్రీవాణి, టిడిపి నాయకులు కడలి నాగు, కట్టా సత్తిబాబు, దివి విజయ్, మాదాల ఫణి, మెప్మా సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, నగర పంచాయతీ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# సెట్రాజ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



కాట్రేనికోన డిసెంబర్ 20 ప్రభాతవార్త: సెట్రాజ్ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసం కెరీర్ గైడెన్స్ పై సిద్ధార్థ డిగ్రీ కళాశాల లో మంగళవారం అవగాహన సదస్సు జరిగింది నేటి కాలంలో యువత ఉపాధి అవకాశాలు పొందుటకు వ్యక్తిత్వ వికాసం కమ్యూనికేషన్ స్కిల్స్ అవసరమని వాటిని ప్రతి విద్యార్థి పెంపొందించుకోవడానికి ప్రయత్నం చేయాలని ఒత్తిడికి దూరంగా ఉండాలని సైకాలజిస్ట్ సత్య శిరీష సూచించారు కెరీర్ గైడెన్స్ వ్యక్తిత్వ వికాసం విద్యార్థులకు చాలా అవసరం అని ప్రస్తుతం విద్యార్థి దశలో ఉపాధి అవకాశాలు పొందేందుకు నైపుణ్యాల అవసరమని వాటిని ప్రతి విద్యార్థి నేర్చుకోవాలి అన్నారు డిగ్రీ తర్వాత ఎటువంటి కోర్సులు అభ్యసించాలి ఎటువంటి భద్రతా చర్యలు తీసుకోవాలి అనే విషయాలపై చర్చించారు సెల్ఫోన్ టీవీలు సినిమాల ప్రభావాలకు దూరంగా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యువజన సర్వీసుల శాఖ ద్వారా వ్యక్తిత్వ వికాసం విద్యా ఉద్యోగ దీపిక పుస్తకాలను విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు ఈ కార్యక్రమంలో మేనేజర్ కె ఎస్ వి కాశీ విశ్వేశ్వరరావు సూపరిడెంట్ సివి సూర్యనారాయణ ప్రిన్సిపల్ ఏ శ్రీనివాస్ ఫీల్డ్ ఆఫీసర్ గౌతమ్ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# అందుబాటులో యూరియా



కాట్రేనికోన డిసెంబర్ 20 ప్రభాతవార్త: మండలంలో 2022 రబీ పంటకు సంబంధించి ఎన్ ఎఫ్ సి ఎల్ యూరియా 25 టన్నులు కాట్రేనికోన రైతు భరోసా కేంద్రంలో అందుబాటులో ఉందని మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు 45 కేజీల యూరియా బస్తా ఖరీదు ?266.50 ఉందని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు మండలంలోని మిగతా రైతు భరోసా కేంద్రాల్లో రెండు మూడు రోజుల్లో యూరియా అందుబాటులో ఉంటుందని రైతులు ఎరువులు కొనుగోలు చేసేటప్పుడు ఆధార్ కార్డు తీసుకుని వెళ్లాలని వ్యవసాయాధికారి వివరించారు.

# కొమరిపాలెం లో కంటి వెలుగు



బిక్కవోలు ప్రభాత వార్త డిసెంబర్20. బిక్కవోలు మండలం కొమరిపాలెం గ్రామంలో గ్రామ సర్పంచ్ వానంశెట్టి రవికుమార్ ఉప సర్పంచ్ కొవ్వూరి సత్యనారాయణరెడ్డి సత్తిబాబు ఆధ్వర్యంలో వైయస్సార్ కంటి వెలుగు నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా అవ్వ తాతలకు వైద్య పరీక్షలు నిర్వహించి కళ్ళజోళ్ళు, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రవికుమార్ మాట్లాడుతూ అవ్వ తాతల కళ్ళల్లో వెలుగు చూడడమే జగన్ లక్ష్యమని కంటి చూపు మసక బారిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి కళ్ళజోళ్ళు అవసరమైన బాధితులకు కళ్ళజోళ్ళు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. గ్రామ ఉపసర్పంచ్ కొవ్వూరి సత్యనారాయణ రెడ్డి సత్తిబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఏ వర్గం వారిని ఏ వయసు వారిని వదలకుండా ప్రతి ఒక్కరికి ఏదో విధంగా సంక్షేమం అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని ప్రతి ఒక్కరూ దీనిని గమనించి ఆయన వెంట నడవాలని ఆయన సూచించారు. ఆంధ్ర రాష్ట్రాన్ని అనేకమంది ప్రముఖులు పాలించినా ఇంతటి సంక్షేమాన్ని ఎవరు ప్రవేశపెట్టలేదని అభివృద్ధి ఒకపక్క సంక్షేమం ఒకపక్క చేస్తూ ముందుకు సాగుతున్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సతీష్ శ్రీనివాస్ రెడ్డి ఆరోగ్యశాఖ అధికారులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# లేఔట్ల పేరుతో అక్రమ తవ్వకాల ఇదేం ఖర్మ



సీతానగరం డిసెంబర్ 20 ప్రభాతవార్త : ఇళ్ల స్థలాల పేరుతో మండలంలో కొండలు మాయమయ్యాయని ఈ అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలకు సిద్ధంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ అన్నారు. మంగళవారం రఘుదేవపురంలో సుద్ధమెట్టను పరిశీలించారు. అక్రమంగా కొండలు తవ్వేసి జేబులు నింపుకున్నారని దానికి నిరసనగా మానవహారం నిర్వహించి, కొండలు మాయం ఇదేమి ఖర్మ అంటూ నినాదాలు చేశారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ పేదల ఇళ్ల స్థలాలు చదువు పేరుతో కొండలు మాయంచేసి ఆ కొండల ప్రాంతంలో అవసరమైన దానికంటే లోతుగా తవ్వి తిరిగి మళ్లీ గోతులు పూడ్చినట్లు బిల్లులు పెట్టుకున్నారని అన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా ఉపాధిహామీ పథకం వారిని అడిగిన సందర్భంలో దేవిపట్నం, కోరుకొండ మండలాల నుంచీ మట్టిని తెచ్చి నింపడం జరిగిందని సమాచారమిచ్చారన్నారు. ఇతర ప్రాంతాల నుంచీ తీసుకొస్తే మరి ఈ కొండ మట్టి ఎక్కడికి వెళ్లిందో తీసుకొచ్చిన మట్టి ఎక్కడ నింపారో చెప్పాలని అన్నారు. అనుమతులు లేకుండా తవ్వకాలు చేస్తూన్న సందర్భంలో అధికారులు తప్పులు చేస్తే అపాల్సిన బాధ్యత ఉన్న ప్రజాప్రతినిధులు ప్రత్యక్షంగా అవినీతికి పాల్పడి ప్రోత్సహించడం దారుణమని అన్నారు. ఇరవైకి పైగా కొండలు ఈ నియోజకవర్గంలో మాయమయ్యాయని తిరిగి తాము అధికారంలోకి వచ్చిన తరువాత అవసరమైతే మట్టి నమూనాలు సేకరించి అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. నియోజకవర్గం 2019 ఎన్నికల తరువాత నియోజకవర్గం మట్టి, ఇసుక, గ్రావెల్ అక్రమ రవాణాకు నిలయంగా మారిందని అన్నారు. మిషనరీ కూడా తవ్వలేని పరిస్థితిలో తవ్వకాలు జరిపి ఒక చరిత్ర ఉన్న ప్రాంతాన్ని నాశనం చేశారని అన్నారు. అక్రమ మట్టి బిల్లులు పెట్టుకున్నారని పాదయాత్ర చేసినా కనీసం మీరు ఖండించక పోవడంతోనే జరిగినదంతా అక్రమమని తెలుస్తూన్నదని పెందుర్తి వెంకటేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో గద్దె సురేష్, గారపాటి భాస్కరరావు, గంటా రామకృష్ణ, సంగన పోసియ్య, కూచిపూడి కోటేశ్వరరావు, పుక్కాల శ్రీను, గంగిశెట్టి చంటిబాబు, అడపా వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లాలో 25 వేల టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం : జాయింట్ కలెక్టర్ శివ శ్రీనివాస్.




రాజవొమ్మంగి, డిసెంబర్ 20, ప్రభాతవార్త : అల్లూరి సీతారామరాజు జిల్లాలో 25 వేల టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యమని జిల్లా జాయింట్ కలెక్టర్ జె. శివ శ్రీనివాసు అన్నారు. రాజవొమ్మంగి శాంతినగర్ లో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రస్తుతం 11 ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 160 మంది రైతులు నుండి 1,255 టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ జె. శివ శ్రీనివాసు వెల్లడించారు. రూ.2 కోట్ల 56 లక్షలకు రైతులకు ఇవ్వాల్సి ఉండగా, రూ 72 లక్షలు రైతులు ఖాతాలో వేయడం జరిగిందన్నారు. మంగళవారం హమాలీ చార్జీలు ఇప్పించాలని రైతులు జేసిని కోరారు. అడ్డతీగల, దేవిపట్నం, రాజవొమ్మంగి, రంపచోడవరం, గంగవరం మండలంలో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు జరుగుతుందన్నారు. జిల్లాలో 60 వేల ఎకరాల్లో వరి సాగుకు 1.50 టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం గణేష్ కుమార్, ఏఎస్ఓ శ్రీహరి ,తహసిల్దార్ వై .వి.సుబ్రమణ్యాచారి, వ్యవసాయ శాఖ ఏడి కంకిపాటి సావిత్రి, డిప్యూటీ తహసిల్దారు అల్లు సత్యనారాయణ, ఏ.ఓ రమేష్ నాయుడు, సొసైటీ చైర్మన్ సింగిరెడ్డి. రామకృష్ణ పాల్గొన్నారు.

# జగనన్న పాలనఅన్ని వర్గాల సంక్షేమాభివృద్ధికితోడ్పాటు

కోరుకొండ డిసెంబర్ 20 (ప్రభాతవార్త) రాష్ట్రముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన అన్నివర్గాలసంక్షేమాభివృద్ధికి తోడ్పాటుగా నిలుస్తుందని రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు జక్కంపూడి రాజా పేర్కొన్నారు. కోరుకొండ మండలం మధురపూడి గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గడిచిన మూడున్నర సంవత్సరాల కాలంలో మధురపూడి గ్రామ అభివృద్ధికి 4 కోట్ల37 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించే విధంగా అన్ని చర్యలు చేపట్టారన్నారు.మధురపూడి గ్రామంలో గత పాలకుల నిర్లక్ష్య వైఖరి వలన అభివృద్ధి శూన్యంగా ఉన్న సమయంలో 2019 ఎన్నికల సమయంలో ఈ గ్రామం నుంచి అత్యధిక ఓట్లు పొందడం జరిగిందని ప్రజలు నా మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. గత టిడిపి ప్రభుత్వం హయంలో ఈ గ్రామ అభివృద్ధి కోసం ఐదు సంవత్సరాల కాలంలో 4.67 లక్షల రూపాయలతో అభివృద్ధి చేస్తే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడున్నర సంవత్సరాల కాలంలో ఈ గ్రామ అభివృద్ధి కోసం 4.37 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.ఎయిర్పోర్ట్ సంబంధించిన సమస్యల గురించి ప్రత్యక్షంగా ఢిల్లీ వెళ్లి ఎయిర్పోర్ట్ అథారిటీ ఉన్నతాధికారులను కలిసి వారి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారం చేయమని అడగడం జరుగుతుందన్నారు.వర్షాకాలం ఎయిర్పోర్ట్ ప్రాంగణం క్యాచ్మెంట్ ఏరియా నుండి నీరు బయటకు రావడం వల్ల పంట పొలాలు మునిగిపోవడం వంటి సమస్య, ల్యాండ్ అక్విజేషన్ సమయంలో కెనాల్స్ పాడవడం వల్ల కొన్ని పంట పొలాలకు నీరు అందక పోవడం వంటి సమస్యల శాశ్వత పరిష్కారం చూపే విధంగా అన్నిచర్యలు తీసుకుంటున్నామన్నారు.మధురపూడి గ్రామంలో అర్హత ఉన్న వారందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించడం జరిగిందని మిగిలిన వారు ఎవరైనా ఉంటే కేటాయించే విధంగా అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. ఇదిలా ఉండగా తొలతగా జగనన్న పుట్టినరోజుని పురస్కరించుకొని మూడు రోజులు చేసే వేడుకలలో భాగంగా మధురపూడి గ్రామంలో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా చేతుల మీదుగా మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో మధురపూడి నాయకులు గణేశుల పోశయ్య ఇందుగుమిల్లి సత్యనారాయణ, సుజాత, బత్తిన త్రిమూర్తులు తిరుమలనాధుని పెద్దకాపు ఆకుల శ్రీను,కోరుకొండ నాయకులు జడ్పిటిసి క్రి నాగేశ్వరరావు,నక్కా రాంబాబు,అడపా కనకరాజు, బొరుసు బద్రి, కంటే వినయ్ తేజ, పిట్టా కృష్ణ, ఎంపీడీవో పిఎస్ నరేష్ కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వరరావు, సచివాలయ సిబ్బంది ఈశ్వర్, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ అనంతబాబు బెయిల్, పదవి రద్దు చేయాలి




రాజానగరం ప్రభాతవార్త : వైకాపా ఎమ్మెల్సీ అంతబాబు కోర్టు బెయిల్ రద్దు చేసి ఎమ్మెల్సీ పదవి నుండి. తొలగించాలని దళిత సంఘాలు, సిపిఐ ఎంఎల్ నాయకులు డిమాండ్ చేశారు. సిబిఐతో విచారణ చేసి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. దీనిపై రాజానగరంలో ఆందోళన చేపట్టారు. గాంధీబొమ్మ సెంటర్, బస్టాండ్ సెంటర్ ర్యాలీ చేపట్టి ధర్నా చేశారు. అనంతరం బిఎస్పీ జిల్లా ఎన్ చార్జ్ న్యాయవాది ఇసుకపట్ల రాంబాబు మాట్లాడుతూ ఎమ్మెల్సీ అంతబాబు దళిత యువకుడుని హత్య చేసి నిందితుడుని పోలీసులు ప్రభుత్వాలు కాపాడుతున్నాయని ఆరోపించారు. దళితురాలు హోంమంత్రి కొనసాగితున్న ఈ రాష్ట్రంలో దళితులకు న్యాయం జరగడం లేదన్నారు. టిడిపి అధికారంలో ఉండగా దళితులపై దాడులు చేయలేదా అని ప్రశ్నిస్తున్న అధికార వైకాపా నాయకులు సిగ్గు ఉండాలన్నారు. దళితులపై దాడులు, హత్యలు చేసే అధికారం ఏ రాజకీయ పార్టీకి హక్కులు ఇవ్వలేదని దాడులు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షుడు జనపల్లి సత్తిబాబు మాట్లాడుతూ బెయిల్ పై విడుదలైన ఎమ్మెల్సీ అనంతబాబును కోర్టు నుండి భారీ ఊరేగింపుతో తీసుకుని వెల్లడం ప్రజలకు ఏ సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. హత్యలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందా అని నిలదీశారు. ఈ కార్యక్రమంలో తోకాడ మాజీ సర్పంచ్ బండి వీర్రాజు, ముప్పిడి శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బూత్ కమిటీల్లో పూర్తిస్థాయిలో సభ్యులను చేర్చాలి.. నల్లా పవన్

కొత్తపేట, డిసెంబర్ 20,( ప్రభాత వార్త): కొత్తపేట గ్రామంలో బిజెపి ప్రవాస్ యోజన కార్యక్రమం బిజెపి నియోజకవర్గ కన్వీనర్ సలాది రామకృష్ణ స్వగృహంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా "ప్రవాస్ యోజన" విస్తారక్ మరియు బిజెపి జాతీయ కిసాన్ మోర్చ కార్యవర్గ సభ్యులు నల్లా పవన్ కుమార్ విచ్చేసి పార్టీ కార్యకర్తలకు మండల స్థాయిలో వివిధ బాధ్యతలు అప్పగించారు ముఖ్యంగా మండలసోషల్ మీడియా కన్వీనర్ గా కోటిపల్లి దామోదర్ ని , మండల మన్ కీ బాత్ కన్వీనర్ గా మాదిరెడ్డి వెంకన్న ని , మండల సమస్యల స్పందన కన్వీనర్ గా నల్లా శ్రీరామ్ ప్రసాద్ ని నియమించి ఆయా బాధ్యతలు స్వీకరించి సమర్థవంతంగా పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ బిజెపి కేంద్ర, రాష్ట్ర ఆదేశాల మేరకు బూత్ కమిటీలకి పూర్తిస్థాయిలో సభ్యులను చేర్చి కమిటీలు త్వరితగతిన పూర్తి చేయాలని శక్తి కేంద్రాల ఇన్చార్జిలను కార్యకర్తలను ఆదేశించారు . ఈ కార్యక్రమంలో బిజెపి కొత్తపేట నియోజకవర్గ కన్వీనర్ సలాది రామకృష్ణ ,



బిజెపి మండల అధ్యక్షులు పాలాటి మాధవస్వామి యువమోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు కోటిపల్లి దామోదర్, బిజెపి సీనియర్ నాయకులు కోటిపల్లి వెంకట సుబ్రహ్మణ్యం, బిజెపి జిల్లా ధార్మిక శాఖ కన్వీనర్ భమిడిపాటి లక్ష్మీ నారాయణమూర్తి , బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు నల్లా శ్రీరామ్ ప్రసాద్, బిజెపి కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు ఉద్దరాజు ప్రసాదరాజు , బిజెపి కిసాన్ మోర్చ కొత్తపేటమండల అధ్యక్షులు అంగర గోపాలకృష్ణమాచార్యులు, బిజెపి నాయకులు మాదిరెడ్డి వెంకన్న, మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం లో మొక్కలు నాటిన వైఎస్సార్సీపీ నాయకులు

ఏలేశ్వరం డిసెంబర్ 20 (ప్రభాతవార్త): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా "జగనన్న పచ్చతోరణం" కార్యక్రమంలో భాగంగా ఏలేశ్వరం పంచాయతీలో కప్పలచేరువు లేఅవుట్ నందు మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి చైర్పర్సన్ అలమండ సత్యవతీ చలమయ్య, వార్డ్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, ఇంఛార్జి మున్సిపల్ కమిషనర్ ఆఫీస్ సిబ్బంది సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.అలాగే యర్రవరం గ్రామ సచివాలయంలో స్థానిక సర్పంచ్ బీశెట్టి అప్పలరాజు ఏలేశ్వరం మండల జడ్పిటిసి నీరుకొండ రామకుమారి సత్యనారాయణ, సచివాలయ సిబ్బందితో ఈరోజు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జడ్పిటిసి నీరుకొండ సత్యనారాయణ సర్పంచ్ అప్పలరాజు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత సంక్షేమ పథకాలఅమలుతో పాటు అభివృద్ధి కార్యక్రమాలలో శక్తి వంచన లేకుండా పనిచేస్తున్నారని, తమ అభిమాన నాయకుడు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని



కోరుతూ,ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజుల పాటు వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని,దానిలో భాగంగా సచివాలయంలో సుమారు పది మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజమ రాజు మరియు సచివాలయ సిబ్బంది,ఉప సర్పంచ్ అడపా ఈశ్వరరావు, రామిశెట్టి వెంకటరమణ,బర్రె బాబూరావు,బుద్ధ గణేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## లింగ వివక్ష సమాజ తిరోగమనానికి మూలం.!

అల్లవరం, డిసెంబర్ 20, (ప్రభాతవార్త): లింగ వివక్ష సమాజ తిరోగమనానికి కారణంగా నిలుస్తుందని వక్తలు అన్నారు. మహిళలు, ఆడపిల్లలకు ఎక్కడైతే గౌరవం లభిస్తుందో అక్కడ సమాజ అభివృద్ధి జరుగుతుందన్నారు. లింగ వివక్షకు వ్యతిరేకంగా జాతీయ స్థాయి ప్రచార కార్యక్రమంలో భాగంగా అల్లవరం హైస్కూల్ విద్యార్థులచే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అల్లవరం వైఎస్సార్ కాంగ్రెస్ క్రాంతి పథం ఆధ్వర్యంలో లింగ వివక్షత, ఇంటిలో వివక్ష, పనిచేసూ ప్రదేశంలో వివక్షత, వృత్తి, విద్యలో వివక్ష, పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులు, పరిష్కారం, చట్టాలు తదితర అంశాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమం ఉద్దేశించి ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు, సర్పంచ్ బమ్మి బాలవేణి,



ఎంపీటీసీ నిచ్చెనకోళ్ల మౌనిక, ఎపీఎం షేక్ సయ్యద్ హుస్సేన్, పాఠశాల హెచ్ఎం నయనాల వెంకటేశ్వరరావు తదితరులు హాజరై మాట్లాడారు.

## ఆదిత్య ప్రొఫెసర్.రవి కిషోర్ వేలూరికి డాక్టరేట్

గండేపల్లి డిసెంబర్ 20 (ప్రభాతవార్త): గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యాసంస్థల కు చెందిన ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల నందు సి.ఎస్.ఇ. విభాగం నందు అసోసియేట్ ప్రొఫెసర్ గా సేవలందిస్తున్నరవి కిషోర్ వేలూరి శ్రీ సత్య సాయి యూనివర్సిటీ షెహర్ నుంచి, డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (డాక్టరేట్ ) పొందినట్లు ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డా.నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలియజేసారు. డా. నీరజ్ శర్మ నేతృత్వంలో రవి కిషోర్ వేలూరి సమర్పించిన శీర్షిక: "డివైజింగ్ ఏ హైబ్రిడ్ రూటింగ్ అల్గోరిథం టు మేక్ బ్లూ టూత్ స్కేటర్నెట్ కమ్యూనికేషన్ ఫీజిబుల్ " పై థీసిస్ సమర్పించినందుకు గాను ఈ డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పొందారని తెలిపారు. రవి కిషోర్ వేలూరి .తన జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డా. ఎన్.శేషారెడ్డి, వైస్ చైర్మన్ డా. ఎన్.సతీష్ రెడ్డి, క్యాంపస్ డైరెక్టర్%ఉ%ప్రిన్సిపాల్. డా.ఎమ్.శ్రీనివాసరెడ్డి, వివిధ విభాగాల డీన్స్, విభాగాధిపతి డా. ఏ. వానతి , వివిధ విభాగాధిపతులు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలిపారు.



## సేంద్రియ వ్యవసాయంతో నాణ్యమైన దిగుబడి

రాజోలు,డిసెంబర్ 20,ప్రభాత వార్త :ప్రకృతి వ్యవసాయంతో న్యాణ్యమైన అధిక దిగుబడులు సాధించ వచ్చని ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు రీసోర్స్ పర్సన్ మట్ట శ్రీనివాస్ రావు అన్నారు. మంగళవారం తాటిపాక గ్రామంలో ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ విధానంలో బీజామృతంతో విత్తనశుద్ధి చేయడం వల్ల భూమి నుండి చక్రమించే తెగుళ్ల పురుగుల నుండి విత్తనం తట్టుకుని మొలక శాతం బాగా వస్తుందని తద్వారా మొక్కలు బాగా పెరిగి నారుమడి బాగుంటుందని ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు రిసోర్స్ పర్సన్ మట్ట శ్రీనివాసరావు రైతులకు అవగాహన కల్పించారు.అనంతరం రైతులతో సామూహికంగా బీజామృతంతో విత్తన శుద్ధి చేయించి నారుమడి వేయించారు.



ఈ కార్యక్రమంలో ఐ. సి.ఆర్.పు దొమ్మేటి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజల మనసులను గెలుచుకున్న జగన్

రావులపాలెం, డిసెంబరు 20 ( ప్రభాతవార్త ) : గత మూడేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజల మనసులను గెలుచుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని రావులపాలెం ఎంపీపీ కర్రి లక్ష్మి వెంకట నాగదేవి అన్నారు. జగన్ జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం రావులపాలెంలో మొక్కలు ఎంపీపీ నాగదేవి ఆధ్వర్యంలో నాటే కార్యక్రమం నిర్వహించారు. స్థానిక బంగారు పాపమ్మ గుడి వీధిలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ బొక్కా ప్రసాద్, రావులపాలెం సర్పంచ్ తాడేపల్లి నాగమణి, ఉపసర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు దొండపాటి వీర్రాజు, జక్కంపూడి సత్యవతి, పంచాయతీ వార్డు సభ్యులు వెలగల సత్యనారాయణరెడ్డి, సఖినేటి వాకులరాజు, ఎంపీడీవో జి.రాజేంద్ర ప్రసాద్, ఎన్ఆర్ఈజిఎస్ ఏపిఎం జి.కవిత తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

రాజోలు,డిసెంబర్ 20,ప్రభాత వార్త: రాజోలు రోటరీ క్లబ్ సభ్యులు బోళ్ల శ్రీనివాస్ ఆర్థిక సహకారంతో శివకోటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవతరగతి విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. పదవతరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధనలో ఉపయోగపడే యూటీఎఫ్ టెస్ట్ పేపర్స్ ను 51 మంది విద్యార్థులకు యూటీఎఫ్ రాజోలు మండల శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నైనాల శ్రీనివాస్, రోటరీ సభ్యులు కసుకుర్తి రామకృష్ణ, వై.కవీంద్ర,దార్ల పెదబాబు, లెక్కింశెట్టి చిన్మయుడు,నామన షణ్ముక్, ఐ.సూర్యనారాయణ మూర్తి



యూటీఎఫ్ నాయకులు ఉండవల్లి శ్రీనివాస్, అడబాల కాశీ విశేశ్వర రావు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాలో ఖచ్చితత్వం చాటాలి.... పరిశీలకులు భాస్కర్

అమలాపురం,డిసెంబర్ 20,ప్రభాతవార్త: ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టతకు మూలమైన ఓటర్ జాబితా తయారీలో అధికారులు పూర్తి సమన్వయంతో కచ్చితత్వంతో కూడిన ఓటర్ జాబితా తయారీకై అన్ని స్థాయిలలో యాదృచ్ఛికంగా తనిఖీలు నిర్వహించాలని ఓటర్ జాబితా పరిశీలకులు మరియు కళాశాల విద్యాశాఖ కమిషనర్ పి భాస్కర్ అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ హి మాన్షు శుక్లా అధ్యక్షతన నిర్వహించిన ఓటర్ జాబితా అంశాల పురోగతి, తనిఖీల నిర్వహణపై సహాయ ఎలక్ట్రోరర్ అధికారులు, ఎలక్ట్రోరర్ అధికారులు తాసిల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశీలకులు మాట్లాడుతూ ఎక్కడ ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ అన్ని స్థాయిలలో తనిఖీలు నిర్వహిస్తూ కచ్చితత్వంతో రూపొందించాలని ఆదేశించారు. ఏవైనా పొరపాట్లు చేస్తే భారత్ ఎన్నికల సంఘం అధికారులకు సమాధానం ఇవ్వవలసి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఓటర్ మరణించిన పక్షంలో అతని మరణ ధ్రువపత్రం లేని పక్షంలో గ్రామంలో కుటుంబ సభ్యులతో పంచనామా రాయించి ఇద్దరు సాక్షి సంతకాలు చేయించాలని అదేవిధంగా ఫారం 7 , 13 నోటీసు అందించి చట్టబద్ధం గా తొలగింపు ప్రక్రియ చేపట్టాలన్నారు. ఓటు తొలగింపు ప్రొసీజర్ అంతా చట్టబద్ధంగా చేపడుతూ ప్రక్రియ నిర్వహించాలన్నారు. వలసలు విషయంలో పెళ్లయ్యో లేదా ఉద్యోగం వచ్చో బయటికి వెళ్లిన వారి వివరాలను జాగ్రత్తగా నమోదు చేస్తూ డిక్లరేషన్ కుటుంబ సభ్యులతో తీసుకుని ఓటు తొలగించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. పట్టణాలలో కనీసం ఆరు మాసాలు నివాసం వున్న వారిని ఓటర్ గా నమోదు చేసుకోవాలని డూప్లికేషన్కు అవకాశం లేకుండా పక్కాగా చర్యలు చేపట్టాలన్నారు.ఓటర్ జాబితా చెకింగ్ ప్రక్రియ సజావుగా చట్టబద్ధంగా నిర్వహించి ఓటర్లలో ఖచ్చితత్వంతో రూపొందుతుందనే విశ్వసనీయతను క్షేత్రస్థాయిలో కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు.జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ మరియు తనిఖీలు ప్రక్రియ సజావుగా నిర్వహిస్తున్నామని పారదర్శకత్వం నివేదిక ఉండేలా అన్ని స్థాయిలలో వ్యవస్థలను బలోపేత చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు ఆర్డీవోలు ఎం ముక్కంటి వసంతరాయుడు సింధు సుబ్రహ్మణ్యం జిల్లాస్థాయి అధికారులు తాసిల్దారులు పాల్గొన్నారు.

## పలువురు వైసీపీ నుండి టిడిపిలో చేరిక

జగ్గంపేట డిసెంబర్ 20 ప్రభాతవార్త : జగ్గంపేట మండలం భావరం గ్రామంలో రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ సమక్షంలో పలువురు వైయస్సార్సీపి కార్యకర్తలు టిడిపిలో చేరారు. మంగళవారం జ్యోతుల నవీన్ పాదయాత్ర నరేంద్ర పట్నం నుండి భావారం చేరుతున్న సమయంలో గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట గ్రామానికి చెందిన గండికోట వెంకటరావు, నంగన వెంకటేష్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి జ్యోతుల నెహ్రూ సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వారికి నెహ్రూ తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుందని రాష్ట్రా అభివృద్ధిని మరిచారని అన్నారు. రాబోయే రోజుల్లో మరింత మంది తెలుగుదేశం పార్టీలోకి చేరుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి



మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, ఉంగరాల రాము, పాలచర్ల సత్యనారాయణ, బస్వా చిన్నబాబు, నారా ప్రసాద్, తంగెళ్ల అప్పారావు, నక్క కృష్ణ, సాంబత్తుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య లో సుస్థిర అభివృద్ధి క్లబ్ ప్రారంభం

గండేపల్లి డిసెంబర్ 20 (ప్రభాతవార్త): గండేపల్లి మండలం సూరంపాలెం: శక్తి వనరులు, వాటి పరిరక్షణ, వినియోగాన్ని ఎలా తగ్గించుకోవాలి తదితర అంశాలపై పౌరులందరికీ అవగాహన కల్పించడంతో పాటు విద్యార్థులను భాగస్వాములను చేయడం కోసం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో 'సుస్థిర అభివృద్ధి క్లబ్ ను ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. రమేష్. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా 'సస్టెయినబుల్ డెవలప్మెంట్ క్లబ్' ను ప్రారంభించారు. సస్టెయినబుల్ డెవలప్మెంట్ క్లబ్ యొక్క లక్ష్యం, విద్యార్థులు, అధ్యాపకులు మరియు సమాజంలో వివిధ కమ్యూనిటీ సమూహాలలో సుస్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సాధించడం గురించి అవగాహన కల్పించడం. కళాశాలలో 'సుస్థిర అభివృద్ధి క్లబ్' ప్రారంభోత్సవం సందర్భంగా శక్తి పరిరక్షణ కి సంబంధించిన పెయింటింగ్ పోటీ నిర్వహించబడింది. ఈ సందర్భంగా 50 మందికి పైగా విద్యార్థులు తమ పెయింటింగ్లను ప్రదర్శించారు మరియు ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటింగ్ విధానం ద్వారా ఉత్తమ పెయింటింగ్కు బహుమతి లభించింది.ప్రారంభోత్సవ కార్యక్రమంలో సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ డాక్టర్ రమేష్ శక్తి వనరులు యొక్క ప్రాముఖ్యతను మరియు భవిష్యత్తు తరాలకు శక్తి



వనరులని ఆదా చేయవలసిన అవసరాన్ని గురించి వివరించారు. డీన్ డాక్టర్ పుల్లెల ఎస్.వి.వి.ఎస్.ఆర్. కుమార్, విద్యుత్ వినియోగాన్ని తగ్గించడం గురించి వివరించారు మరియు మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ వై.కె.ఎస్. సుబ్బారావు, ఇంధన వనరుల వృధా చేయడం వలన కలిగే చెడు ప్రభావం పై నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు రవీంద్రరెడ్డి, శ్రీమతి స్నేహ లత తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ సి సి ఆఫీసర్ గా కృష్ణమోహన్

యానాం 20, ప్రభాత వార్త:యానాం నియోజకవర్గం యానాం మహాత్మాగాంధీ ప్రభుత్వ బాలుర హైస్కూల్లో అసోషియేట్ ఎన్ సి సి ఆఫీసర్ గా ఇందుగుల కృష్ణమోహన్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ప్రాంతీయ విద్యాశాఖాధికారి పంపన లక్ష్మణ్ ప్రవీణ్ కృష్ణమోహన్ ను దుస్సాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. గత నెల నవంబర్ 3 నుంచి డిసెంబర్ 17వరకు మహారాష్ట్రలోని కాంప్టీ ఆఫీసర్ ట్రైనింగ్ అకాడమీలో శిక్షణ పొందినట్లు కృష్ణమోహన్ తెలిపారు. విద్యార్థుల్లో జాతీయభావాన్ని పెంపొందించడంతో పాటు ఎన్ సి సి లో అత్యుత్తమంగా వారిని తీర్చుదిద్దుతానని పేర్కొన్నారు. అనంతరం పిఇటి నక్కల సుబ్బన్న, పలువురు టీచర్లు కృష్ణ మోహన్ ను అభినందిచారు.



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# డిఆర్.డిఎ కార్యాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సు

ముమ్మిడివరం, డిశంబర్ 20 (ప్రభాత వార్త) : ముమ్మిడివరంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా డిఆర్డిఏ కార్యాలయంలో మంగళవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో బార్ కౌన్సిల్ అధ్యక్షులు కాశి సిద్ధార్థ కుమార్, బార్ కౌన్సిల్ జనరల్ సెక్రెటరీ దాసరి సత్యనారాయణ రాజ్యాంగం గురించి అవగాహన కల్పించారు. ముఖ్యంగా ప్రాథమిక హక్కులపై అవగాహన పెంచుకుని చైతన్యవంతులుగా తయారవ్వాలని సూచించారు. శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని, మూఢనమ్మకాలకు స్వస్తి చెప్పాలన్నారు. మహిళల కోసం అనేక చట్టాల రూపొందించడం జరిగిందని వివరించారు. వీటిలో ముఖ్యంగా బాల్య వివాహ నిరోధ చట్టం, వరకట్న నిషేధ చట్టము, మద్యపాన నిషేధ చట్టము మొదలగు చట్టాలు ఉన్నాయన్నారు. వీటిపై మహిళలలో సరైన అవగాహన, వారిలో చైతన్యం లేక ఆ చట్టాలు అమలు నోచుకోవడం లేదని, అటువంటి చట్టాలు అమలు జరిగే విధంగా మహిళలు చైతన్యంతో ముందుకు వెళ్లి ఉద్యమం చేపటితే మహిళలకు న్యాయం జరిగి ఎంతో మేలు చేకూరుతుందన్నారు. అందుకు అనేక చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సమాఖ్య అధికారులు, సిబ్బంది, మండల మహిళా టీం లీడర్ డ్వాక్రా గ్రూపుల లీడర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు ఆక్సిజన్ ను అందిస్తాయి



ముమ్మిడివరం, డిశంబర్ 20 (ప్రభాత వార్త) : మొక్కలు ఆక్సిజన్ ను అందిస్తాయని, ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని ముమ్మిడివరం ఎంపీపీ కోలా గంగాభవాని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ముమ్మిడివరం మండలంలోని 16 గ్రామాల్లో మంగళవారం ప్రజాప్రతినిధులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది మొక్కలు నాటారు. ఎంపీపీ గంగాభవాని బాబ్జి గేదెల్లంక గ్రామంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కుడుపూడి శంకరరావు, పెయ్యిల చిట్టిబాబు, పాము నాగవేణి, చిట్టిబాబు, మట్టపర్తి సురేష్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

# అడ్డతీగలలో జగనన్న పచ్చ తోరణం

అడ్డతీగల, డిసెంబరు20, ప్రభాత వార్త: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న పచ్చ తోరణం కార్యక్రమంలో భాగంగా అడ్డతీగల ఫారెస్ట్ రేంజ్ పరిధిలో వై. రామవరం, అడ్డతీగల మండలాలలో అడ్డతీగల అటవీ శాఖ అధికారిని లలిత కుమారి ఆధ్వర్యంలో పలు పాఠశాలల,కళాశాల ల వద్ద మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.దీనిలో భాగంగా అడ్డతీగల మండల కేంద్రంలో గల గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ప్రాథమికోన్నత పాఠశాల, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ భావితరాల అవసరాలకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని తద్వారా పర్యావరణాన్ని పరిరక్షించేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో



నేరేడు,వేప, బాదం,జామ మొదలైన రకాల మొక్కలను నాటడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని మొక్కలు నాటారు.

# భూ రీ సర్వే ద్వారా రైతులకు న్యాయం. జిల్లా సర్వే అధికారి బివి రాజు..

శంఖవరం : డిసెంబర్ 20 ప్రభాతవార్త భూ రీ సర్వే ద్వారా రైతులకు న్యాయం జరుగుతుందని కాకినాడ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే బివి రాజు తెలిపారు. మండలంలోని కత్తిపూడి గ్రామంలో పలు భూములను బీవీ రాజు రెవెన్యూ బృందంతో మంగళవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూకమతం ఒక సర్వే నంబర్ కింద ఉండి, కాలక్రమేణా విభజన జరిగి చేతులు మారినా సర్వే రికార్డులు అప్‌డేట్ కాకపోవడంతో వస్తున్న భూవివాదాలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఇబ్బందులకు ప్రభుత్వం ఇక చెక్ పెట్టనుందని . భూ రికార్డులను పూర్తిగా ప్రక్షాళన చేసి ప్రతి భూ కమతానికి (సబ్ డివిజన్‌కు కూడా) విశిష్ట గుర్తింపు సంఖ్యను కేటాయించనుందని తెలిపారు. ప్రతి భూ కమతానికి విడిగా అక్షాంశ, రేఖాంశాలు, విశిష్ట గుర్తింపు సంఖ్య, సమగ్రంగా భూ వివరాలు తెలిపే క్యూఆర్ కోడ్‌తో కూడిన భూపటాన్ని యజమానులకు జారీ చేస్తుందని దీంతో గ్రామ స్థాయిలోనే భూరికార్డులను క్రోడీకరించడం వల్ల మ్యాపులు (భూ కమతాలతో కూడిన గ్రామ పటం), ఇతర భూ రికార్డులు ఇక గ్రామాల్లోనే అందుబాటులో ఉంటాయని వివరించారు.



. సర్వే పూర్తయ్యాక భూ యజమానుల నుంచి వచ్చే అభ్యంతరాలను పరిష్కరించి . రీసర్వే పూర్తయ్యాక తర్వాత తయారు చేసే కొత్త రెవెన్యూ రికార్డుల రూపకల్పనలో ఈ సవరణలు ఉపయోగపడతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రేవతి వి ఆర్ ఓ యు శ్రీనివాస్, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వినోద్ ప్రసాద్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలను తిలకించిన మంత్రి విశ్వరూప్



అమలాపురం ,డిసెంబర్20,ప్రభాతవార్త : జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని ఏర్పాటు చేసిన బాస్కెట్బాల్ పోటీలను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి విశ్వరూప్ తిలకించారు. ముందుగా క్రీడాకారుల పరిచయం జరిగింది. మంచి సమాజం కోసం క్రీడలు ఎంతగానో దోహదపడుతుందని ,ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి యువతను ఎంతో ప్రోత్సహిస్తున్నారనిమంత్రి విశ్వరూప్ ఈసందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి నాగేంద్రమణి, వైసిపి పట్టణ అధ్యక్షుడు సంసాని బుల్లి నాని, ఉభయ రాష్ట్రాల శెట్టిబలిజ సంఘం కన్వీనర్ కుడిపూడి సూర్యనారాయణ రావు,తుని నియోజకవర్గ వైసిపి పరిశీలకుడు చెల్లుబోయిన శ్రీనివాస్, దృశ్యకళల అకాడమీ చైర్మన్ కుడిపూడి సత్య శైలజ,నడింపల్లి అప్పలరాజు,వక్ఫ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ సభ్యత్వాలు త్వరితగతిన పూర్తి చేయాలి.. సత్తిబాబు రాజు

అల్లవరం, డిసెంబర్ 20, (ప్రభాత వార్త): మండలంలోని దేవగుప్తం గ్రామంలో పార్టీ సభ్యత్వాలను నాయకులు కార్యకర్తలు కలిసి త్వరితగతన పూర్తి చేయాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు దెందుకూరి సత్యనారాయణ రాజు (సత్తిబాబు రాజు) సూచించారు. అల్లవరం మండలంలో ప్రతిరోజు గ్రామ పర్యటనలో భాగంగా దేవగుప్తం గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు దెందుకూరి సత్యనారాయణ రాజు మంగళవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు తో సమావేశమయ్యారు. దేవగుప్తం గ్రామం గ్రామ కమిటీ అధ్యక్షుడు కొప్పిశెట్టి రామకృష్ణారావు ఇంటి వద్ద నిర్వహించిన సమావేశంలో సత్యనారాయణ రాజు మాట్లాడుతూ దేవగుప్తం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పార్టీ సభ్యత్వాలు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ,గ్రామ వార్డులలో పార్టీని బలోపేతం చేయడానికి అనుసరించవలసిన విషయాలుపై మాట్లాడారు. అదేవిధంగా మండలంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం



విజయవంతం చేయవలసిన అంశాలు, గ్రామ సమస్యలు వాటి పరిష్కారాలుపై నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గుబ్బల నాగేశ్వరావు, పోతుల నాగరాజు, ముత్తాబత్తుల రాంబాబు , అల్లూరి సోమరాజు ,చిట్టూరి బులిమంగన్న, తానెలంక ఏసుబాబు, పెచ్చెట్టి శ్రీనివాసరావు, కట్టా శ్రీనివాసరావు, మామిడిశెట్టి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# యువకుడిపై హత్యాయత్నం...

అమలాపురం రూరల్, డిసెంబర్ 20, (ప్రభాతవార్త ): కుటుంబ కలహాల కారణంగా తలెత్తిన వివాదం కాస్త చినికి చిలికి వానగాలై చివరకు ఒక యువకుడుపై హత్యాయత్నానికి దారితీసింది. పూర్తి వివరాల్లోకి వెళితే... అమలాపురం రూరల్ మండలం తాండవపల్లి గ్రామానికి చెందిన కైరం నాగేంద్రతో అమలాపురం పట్టణానికి చెందిన దేంగేటి రాంబాబు కుమార్తెతో 2021 డిసెంబర్ 23వ తేదీన వివాహం అయ్యింది. అయితే కొద్దికాలం వీరి కాపురం సజావుగానే సాగింది. కుటుంబ కలహాలు దృష్ట్యా ప్రస్తుతం భార్యాభర్తలిద్దరు వేరువేరుగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో మోటార్ సైకిల్ పై వెళుతున్న కైరం నాగేంద్రను మంగళవారం స్థానిక ఎస్ కే బి ఆర్ కళాశాల సమీపంలో భార్య బంధువులు కంచిపల్లి దుర్గాప్రసాద్, దంగేటి రాంబాబులు అడ్డగించారు. అతనిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. తీవ్రంగా గాయపడ్డ నాగేంద్రను ఆసుపత్రిలో చేర్పించారు. అతని ఫిర్యాదు మేరకు దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రభాకర రావు తెలిపారు.

# వీరవల్లిపాలెం పాఠశాలలో త్రాగునీటి కష్టాలు...

## చోద్యం చూస్తున్న అధికారులు

అయినవిల్లి, డిసెంబర్ 20 ( ప్రభాత వార్త ) : అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం వీరవల్లిపాలెం గ్రామం ముద్రగెడ నాగయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజన సమయంలో త్రాగునీటి కష్టాలు ఎదుర్కొంటున్నారు. స్థానికంగా ఉన్న బోరు నీరు తాగేందుకు విద్యార్థులు ఇష్టపడడం లేదు. తమ ఇంటి నుంచి బాటిల్ ద్వారా త్రాగునీటిని తీసుకుని వస్తున్నారు విద్యార్థులు. విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు కల్పించాల్సిన అధికారులు , పాలకులు పట్టించుకోవడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని మినరల్ వాటర్ అందించాల్సిన అధికారులు నిమ్మకు నీరెట్టినట్లు ఉంటున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు. ఈపాఠశాలలో 430 మంది విద్యార్థినీ విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. అయితే ఇక్కడ త్రాగునీటి కోసం మనబడి నాడు - నేడు పథకంలో 2020 -21 తొలి విడతకు సంబంధించి పాఠశాల విద్యార్థులకు టాయిలెట్ , త్రాగునీటి కొరకై ఆర్వో ప్లాంట్ , మేజర్ , మైనర్ రిపేర్లు , పాఠశాల పెయింటింగ్ , ఫర్నిచర్ , గ్రీన్ చాక్ బోర్డులు మొదలగు పనులు జరిగాయి. ఆర్ఓ ప్లాంట్ ప్రారంభం నుంచి నేటి వరకు పని చేయకపోవడంతో విద్యార్థులకు తీరని సురక్షిత నీటి కష్టాలు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు అనేకసార్లు ప్రభుత్వానికి , విద్యాశాఖ అధికారులకు , సంబంధిత నాడు - నేడు అధికారులకు విన్నవించుకున్నపట్టికీ వాటర్





ప్లాంట్ కు సంబంధించిన రిపేర్లు మాత్రం నేటికీ నోచుకోలేదు. ఆర్వో ప్లాంట్ కంపెనీ వారికి ఐదు సంవత్సరాల వరకు వారంటరీ ఉండి కూడా వారు రాకపోవడం అధికారుల నిర్లక్ష్య ధోరణికి అర్థం పడుతోందని విద్యార్థుల తల్లిదండ్రులు విమర్శిస్తున్నారు. త్రాగునీటి కోసం 430 మంది విద్యార్థినీ విద్యార్థులు అష్ట కష్టాలు పడుతున్నారు. నాడు - నేడు పథకం ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్నప్పటికీ అటు అధికారులు ఎటు పాలకుల నిర్లక్ష్యం కారణంగా అభాసుపాలువుతుందన్న ఆరోపణలు స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు , పాలకులు స్పందించి విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు : జడ్పిటిసి శ్రీనివాస్

అయినవిల్లి, డిసెంబర్ 20 ( ప్రభాత వార్త ) : పచ్చని చెట్లు ప్రగతికి మెట్లని స్థానిక జడ్పిటిసి గన్నవరం శ్రీనివాస్ అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 50వ జన్మదిన వేడుకల్లో భాగంగా మండలంలోని కే జగన్నాథపురం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో స్థానిక సర్పంచ్ మేడిశెట్టి ఉషారాణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జడ్పిటిసి శ్రీనివాస్ మంగళవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ శ్రీనివాస్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు మరలా సీఎంగా జగన్ నే రావాలని కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జలగం హేమలత , షేక్ వల్లి , ఆకుమర్తి దుర్గారావు , మేడిశెట్టి శ్రీనివాస్ , గుత్తుల గోపాలకృష్ణ , ఉపాధ్యాయులు , విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు అమలాపురం మంత్రులు రాక...

అమలాపురం రూరల్ , డిసెంబర్ 20, (ప్రభాతవార్త ): అమలాపురం నియోజకవర్గంలో చేపట్టే పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఇరువురు మంత్రులు నేడు అమలాపురం రానున్నారు. గృహ నిర్మాణ శాఖ మంత్రి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇన్చార్జి మంత్రి జోగి రమేష్ , మరో మంత్రి ఆదిమూలపు సురేష్ లు బుధవారం అమలాపురంలో పర్యటిస్తారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకుని స్థానిక హైస్కూల్ సెంటర్ , గడియార స్తంభం వద్ద ఏర్పాటు చేసే కేక్ కటింగ్ కార్యక్రమాల్లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి విశ్వరూపుతో కలిసి మంత్రులు జోగి రమేష్ , ఆదిమూలపు సురేష్ లు పాల్గొంటారు. అనంతరం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసే కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు లాప్ ట్యాబ్ లు అందిస్తారు. అదేవిధంగా అమలాపురం పట్టణ లబ్ధిదారులకు బోడసకుర్రులో నిర్మించిన టిడ్కో ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు అందజేస్తారు. వీరితో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు కూడా పాల్గొంటారు.

# ఘనంగా సీఎం పుట్టినరోజుకి ఏర్పాట్లు.

## రక్తదానం అన్నదానం దివ్యాంగులకు వీల్ చైర్లు

గోకవరం డిసెంబర్ 20 ప్రభాత. వార్త : గోకవరం:ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు భారీ ఏర్పాట్లు చేశారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని రాజమండ్రి ఫారెస్ట్ రేంజ్ అధికారి ఆదేశాల మేరకు గోకవరం మండలం మల్లవరం సెక్షన్ అధికారి పి వెంకట్రావు, ఆధ్వర్యంలో జడ్పీ హైస్కూల్లో 50 మొక్కలను ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు చేతుల మీదగా నాటారు. మొక్కలు పెంచుదాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం అనే నినాదాలు చేశారు. స్కూల్ పిల్లలతో అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. 19, 20, 21, తేదీలలో రాష్ట్రమంతా మొక్కలు నాటే కార్యక్రమం జరుగుతుందని ఫారెస్ట్ అధికారి చెప్పారు. అనంతరం సుంకర శ్రీవల్లి వీరబాబు మాట్లాడుతూ.. ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రక్త దాన శిబిరాన్ని. ఏర్పాటు చేసి దివ్యాంగులకు వీల్స్ చైర్ పంపిణీ



కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అడివిశాఖ అధికారులు మల్లవరం సెక్షన్ అధికారి పి వెంకట్రావు, ఎఫ్ బి ఓ లు, డి. కామేశ్వరరావు, ఐ. రాజా రమేష్, పి. అరుణశ్రీ, వై. ఝాన్సీ రాణి, పంచాయతీ కార్యదర్శి టంకాల. శ్రీనివాస్, స్కూల్ టీచర్స్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు,

# జగన్ పుట్టినరోజు వేడుకలకు ఏర్పాట్లు.

మామిడికుదురు. డిసెంబర్20 ప్రభాతవార్త. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించడానికి కార్యాచరణ సిద్ధం చేసినట్లు మండల పార్టీ అధ్యక్షుడు బొలిశెట్టి భగవాన్ పేర్కొన్నారు. ఈసందర్భంగా మంగళవారం స్థానిక పి.ఎ.సి.ఎస్.కార్యాలయంలో చైర్మన్ కటకంశెట్టి ఆదిత్యకుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో భగవాన్ మాట్లాడుతూ మామిడికుదురులో ఉదయం10 గంటలకు జరుగనున్న కేక్ కటింగ్ కార్యక్రమంలో రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు పాల్గొంటారన్నారు. అనంతరం రాజోలు నియోజకవర్గంలోగడప గడపకు కార్యక్రమం చేపట్టి 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా భారీ కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. ఈకార్యక్రమంలో భారీ ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.



సమావేశంలో నాయకులు కుసుమ శ్రీధర్,గౌస్ మొహిద్దీన్, సూరిశెట్టి బాబి, కంచి శ్రీనివాస్, నైనాల రామకృష్ణ,నైనాల సత్యమూర్తి, అప్పన రామకృష్ణ, పినిశెట్టి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

# రీఎంట్రీ ఓటర్లను గుర్తించి తొలగించాలి..

అంబాజీపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త : పోలింగ్ బూత్ల వారీగా రీ ఎంట్రీ ఓటర్లను గుర్తించి వాటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఎలక్షన్ రోల్ అబ్జర్వర్ పోలా భాస్కర్ బూత్ లెవిల్ అధికారులకు, వీఆర్వోలకు సూచించారు. అంబాజీపేట తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని ఓటర్ల జాబితా, పోలింగ్ బూత్ వివరాలను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఒకే వ్యక్తి పేరున నాలుగు సార్లు ఓటరుగా నమోదు అయి ఉన్నాయని వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. మండలంలో 54 పోలింగ్ బూత్లు, 54 మంది బూత్ లెవిల్ అధికారులు ఉన్నారన్నారు. ఈ ఏడాది నవంబర్ 9 నుంచి డిశంబర్ 8 వరకు ప్రతీ పోలింగ్ కేంద్రం వద్ద ఓటరు జాబితాను ప్రదర్శించామన్నారు.




## సుకుమార్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్

స్టైలిష్‌స్టార్ అల్లు అర్జున్ 'పుష్ప' మూవీతో ఐకాన్‌స్టార్‌గా మారారు.. పాన్‌ఇండియా మూవీగా తెరకెక్కిన ఈ చిత్రానికి సుకుమార్ దర్శకత్వం వహించిన సంగతి తెలిసిందే. కాగా పుష్ప2 షూటింగ్‌పై అల్లు అర్జున్ గురించి సుకుమార్ 18 పేజెస్ మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ప్రస్తావిస్తూ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఈచిత్రం అయిదు రోజుల షూటింగ్‌లో అల్లు అర్జునన పాల్గొన్నట్టు తెలిపారు. పుష్పరాజ్ పాత్రకి సంబంధించి ప్రతి చిన్న డిటైల్‌ను పట్టించుకుని సూపర్‌గా చేస్తున్నారు అయన అంటూ పేర్కొన్నారు. సుకుమార్ చేసి వ్యాఖ్యలతో ఫ్యాన్స్ సంతోషంలో ఉన్నారు.. ఈ వేడుకకు బన్నీ హాజరుకావటం పట్ల సుకుమార్ సంతోషం వ్యక్తంచేశారు.

## 'వీరమల్లు..' గ్లింప్స్ రిలీజ్‌కు రెడీ

పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తున్న చిత్రం 'హరిహర వీరమల్లు'.. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తున్నారు. పీరియాడిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈచిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి.. పవన్‌కల్యాణ్ తొలిసారిగా పాన్‌ఇండియా మూవీ కావటంతో ఇండస్ట్రీలో ఆసక్తి పెరిగింది.. ఈచిత్రం నుంచి విడుదలైన ప్రచార చిత్రాలకు ప్రేక్షకుల నుంచి అభిమానుల విశేష స్పందన వస్తోంది.. ఈచిత్రానికి సంబంధించిన గ్లింప్స్‌ను ఈనెల 31న విడుదలయే అవకాశం ఉందని తెలుస్తోంది.. ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటనపై క్లారిటీ రావాల్సి ఉంది.



# '18 పేజెస్'..మీ హార్ట్‌కు టచ్ అవుతుంది

### ప్రీరిలీజ్ వేడుకలో అల్లు అర్జున్

జీఎ2 పిక్చర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం '18 పేజెస్'.. నిఖిల్ సిద్ధార్థ, అనుపమ పరమేశ్వరన్ జోడీగా నటిస్తున్నారు. బన్నీవాసు నిర్మిస్తున్నారు.. మెగా నిర్మాత అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు. క్రిస్మస్ కానుకగా ఈనెల 23న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా అల్లు అర్జున్ మాట్లాడుతూ, నా ఫేవరెట్ పీపుల్ ఈసినిమాను చేస్తున్నారని అన్నారు. తానెపుడూ అనుకుంటూ ఉంటానని సుకుమార్ లేకపోతే నాలైఫ్ ఇలా ఉండేది కాదు ..థాంక్యూ సో మచ్ డార్లింగ్ అని అన్నారు. నాక్లోజ్ పర్సన్ బన్నీవాసు, వాసు ఎంతో క్లోజ్ అన్నారు. ఈచిత్రం మ్యూజిక్ చాలా బాగుందనానరు. టీంకు ఆల్‌ది బెస్ట్ అని తెలిపారు. ప్రతాప్‌ను ఆర్య నుంచి చూస్తున్నానని, ఇస్తే మంచి సినిమానే ఇవ్వాలి అని వెయిట్‌చేసి మరీ ఈసినిమా చేశాడన్నారు. ఈసినిమా పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్తికేయతో హిట్ కొట్టిన నిఖిల్‌కు కంగ్రాట్స్ అని అన్నారు. నిఖిల్ మంచి కాన్సెప్ట్ చిత్రాలు చేస్తాడని అన్నారు. ఈసినిమాకోసం వీళ్లు పెట్టిన ఎఫర్ట్స్ మీ




హార్ట్‌కి టచ్ అవుతుందన్నారు. సుకుమార్ మాట్లాడుతూ, అల్లు అరవింద్‌గారికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. నా జీవితంలో జరిగిన ప్రతి పరిస్థితిలో నాకు బన్నీవాసు తోడుగా ఉన్నాడని, తమ్ముడు ప్రతాప్ నా ప్రతికథలోని భాగమే అన్నారు. నా రైటింగ్‌లో వచ్చిన ప్రతిసినిమాకు బన్నీ వచ్చినందుకు థాంక్స్ అన్నారు.నిర్మాత బన్నీ వాసు మాట్లాడుతూ, ప్రతి సినిమా నాకు 5శాతం నేర్పిస్తే ఈసినిమా 25శాతం నేర్పించిందన్నారు. టీం అంతా చాలా బాగా వర్క్‌చేసిందన్నారు. కార్యక్రమంలో హీరో నిఖిల్, హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్, మెగా నిర్మాత అల్లు అరవింద్, దర్శకుడుసూర్య ప్రతాప్ తదితరులు మాట్లాడారు.

## 'పందెం కోడి'లా ఆడుతుంది

### 'లాఠీ' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో మోహన్‌బాబు

యాక్షన్ హీరో విశాల్ హీరోగా ఏ.వినోద్‌కుమార్ దర్శకత్వంలో రానా ప్రొడక్షన్స్ పై రాబోతున్న చిత్రం 'లాఠీ'.. పాన్‌ఇండియా మూవీగా రూపొందింది.. సునైనా హీరోయిన్‌గా నటించింది.. రమణ, నంద సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈనెల 22న ఈచిత్రం అన్ని భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది.. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ నటుడు మోహన్‌బాబు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. సొంత సినిమాల వేడుకలు మినహాయించి ఏడేళ్ల తర్వాత ఇపుడు విశాల్ లాఠీ వేడుకకు హాజరైనట్టు తెలిపారు. విశాల్



ఫ్యామిలీ, మా ఫ్యామిలీ మధ్య ఆ అనుబంధం ఉంద న్నారు. విశాల్ తండ్రిగారు తనతో యం ధర్మరాజు ఎంఎ వంటి హిట్ చిత్రాన్ని నిర్మించినట్టు ఆయన గుర్తుచేసుకున్నారు. విశాల్ రెండో చిత్రం పందెం కోడిచూశానని, ఎక్స్‌ట్రార్డినరీ పెర్ఫామెన్స్ చేశాడని అన్నారు. విశాల్ చేసిన సినిమాలన్నీ బాగుంటాయన్నారు. అన్నీ సూపర్ డూపర్ హిట్ అయ్యాయని అన్నారు. ఇపుడు లాఠీ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడని అన్నారు. పోలీసు అనే పదాన్ని గౌరవిస్తానని, డ డిసెంబర్ 22న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోందన్నారు. అందరూ ఈచిత్రాన్ని చూసి విశాల్‌ను ఆశీర్వదించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. హీరో విశాల్ మాట్లాడుతూ, మోహన్ బాబుగారు నటుడిగా, నిర్మాతగా, విద్యావేత్తగా గొప్పసేవ చేస్తున్నారని అన్నారు. 18 ఏళ్లుగా మీ ఆదరణ వలన ఇక్కడ హీరోగా నిలబడ్డానని అన్నారు. ఆనాడు ఆయన చెప్పిన మాటలు నేడు నిజమయ్యాయని అన్నారు. నాలో కళ ఉంది. తప్పకుండా హీరో అవుతాడు అని చెప్పిన మొదటి వ్యక్తి మోహన్‌బాబుగారే అన్నారు. ప్రేక్షకుల దయవల్ల హీరోగా నిలబడ్డానని అన్నారు. లాఠీ చిత్రం అందరికీ తప్పకుండా నచ్చుతుందని అన్నారు. మోహన్‌బాబుగారు మాచిత్రం వేడుకకు హాజరు కావటం ఆయన పక్కన నేను నిలబడటం ఒక గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో పీటర్ హెయిన్స్ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

## 'దసరా' క్లైమాక్స్ షూటింగ్ ప్రారంభం

నాచురల్‌స్టార్ నాని మోస్ట్ అవైటెడ్ పాన్‌ఇండియా చిత్రం దసరా.. మాస్ ఆ ఫీలింగ్ ప్రమోషనల్ మెటీరియల్‌తో భారీ అంచనాలను సెట్ చేసింది. నాని ఫస్ట్‌లుక్ నుంచి ఇటీవలే విడుదలైన ఫస్ట్‌సాంగ్ ధూమ్‌ధామ్ వరకు అద్భుతమైన స్పందనతో సినిమాపై క్యూరియాసిటీని పెంచేసింది.. సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది.. ఈసినిమా కొత్త షెడ్యూల్ గోదావరి బొగ్గుగని సెట్‌లో మంగళవారం ప్రారంభమైనంది.. 15రోజుల షెడ్యూల్‌లో కీలకమైన క్లైమాక్స్



సీక్వెన్స్ చిత్రీకరించనున్నారు. దీన్ని అప్‌డేట్ చేస్తూ నాని ఇన్‌స్టాగ్రామ్‌లో లొకేషన్ ఫొటోని పోస్ట్ చేసి చివరి షెడ్యూల్‌లో మొదటి రోజు, మనసు, శరీరం, హృదయం, ఆవేశం దాని పూర్తి సామర్థ్యంతో అని రాశారు. ఇదే సినిమాలో అత్యంత కీలకమైన సీక్వెన్స్, సినిమాకే హైలెట్‌గా నిలుస్తుంది.. ఈ షెడ్యూల్ తర్వాత, ఒక పాట మాత్రమే షూట్ చేయటానికి మిగిలి ఉందన్నారు. శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి భారీ ఎత్తున నిర్మిస్తున్న ఈచిత్రంతో శ్రీకాంత్ ఓదెల దర్శకుడగా పరిచయం అవుతున్నారు. జాతీయ అవార్డు గ్రహీత కీర్తిసురేష్ నానికి జోడీగా నటిస్తోంది.. ఈచిత్రం తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో వచ్చే ఏడాది మార్చి 30న విడుదల కానుంది.




## 'హను-మాన్' భారీ సన్నివేశాలు

యంగ్ హీరో తేజ సజ్జ 'హను–మాన్' మూవీతో అన్ని భాషల ప్రేక్షకులకు మంచి అనుభూతి ఇవ్వటానికి సిద్ధమవుతోంది.. ప్రశాంత్ వర్మసినిమాటిక్ యూనివర్స్ అనేది క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ రూపొందించిన ఒరిజినల్ ఇండియన్ సూపర్ హీరోసినిమాల పాన్ ఇండియా భాగస్వామ్య విశ్వం.. ఈసినిమా టీజర్‌తోమేకర్స్ యావత్ దేశాన్ని ఆశ్చర్యపరిచారు. ప్రతి ఫ్రేమ్ ఎంతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. హనుమంతుని సన్నిధి అందరికీ గూస్‌బంప్స్‌ను



ఇచ్చింది.. ప్రశాంత్ వర్మ కొత్త విజన్‌తో సర్వత్రా ప్రశంసలు అందుకుంటున్నారు. తేజ సజ్జ సూపర్ హీరోగా మంచి ముద్ర వేసుకున్నారు. ఇదిలా ఉండగా, మరోవూపు హనుమాన్ టీం ముంబైలో కీలక నీటి అడుగున సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ప్రశాంత్ వర్మ దీన్ని గ్రాండ్ కాన్వాస్‌పై రూపొందించారు. అందేకాదు ప్రతిభావంతులైన తేజ సజ్జ కష్టపడి దాన్ని లాగారు. ఈ సీక్వెన్స్ కోసం హైదరాబాద్‌లో 15 రోజులపాటు స్పెషల్ ట్రైనర్ వద్ద శిక్షణ తీసుకున్నారు. ఇది చాలా కష్టమని , ప్రమాదకరమైన సీక్వెన్స్ అని, దీనికోసం ఊపిరితీసుకోకుండా నీటిలో ఉండాల్సి ఉంటుందన్నారు. అయితే అవుట్‌పుట్ ప్రేక్షకులను ఉలిక్కిపడేలా చేస్తుందన్నారు. శ్రీమతి చైతనన సమర్పిస్తున్న ఈచిత్రాన్ని కె.నిరంజనరెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించారు.. త్వరలో ఈచిత్రం విడుదల తేదీని మేకర్స్ ప్రకటించనున్నారు.

## 'వారసుడు' నుంచి ది సోల్ ఆఫ్ వారసుడు

దళపతి విజయ్, వంశీ పైడిపల్లి భారీ అంచనాల చిత్రం వారసుడు. తెలుగు, తమిళ భాషల్లో సంక్రాంతికి విడుదల కానుం ది.. విజయ్ సరసన రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తోంది.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, పివిపి సినిమా పతాకాలపై ప్రముఖ నిర్మాతలు దిల్‌రాజు, శిరీష్, పరమ్ వి.పొట్లూరి, పెరల్ వి. పొట్లూరి ప్రతిష్టాత్మ కంగా నిర్మిస్తున్నారు.. ఈసినిమా మ్యూజి కల్ ప్రమోషన్స్‌లో దూసుకుపోతోంది.. ఇప్ప టి వరకు 100 మిలియన్ల వ్యూస్ సాధిం చింది.. రెండోపాట దీ దళపతి మ్యూజికల్ చార్ట్‌ల్లో అగ్రస్థానంలో ఉంది.. తాజాగా ఇట్స్ ఫర్ యూ అమ్మ. అనే మూడో సింగిల్‌ను యూనిట్ విడుదల చేసింది.. ఈ పాట వారసుడు సోల్, కథకు కీలకమైన అమ్మ సెంటిమెంట్‌ను తెలియజేస్తోంది. థమన్ సంగీతం అందిస్తున్నారు. ఈ పాటతో వార సుడు వంశీ పైడిపల్లి స్టైల్‌లో పర్ఫెక్ట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అని మేకర్స్ తెలిపారు. ప్రభు, శరత్‌కుమార్ , ప్రకాష్‌రాజ్, జయసుధ, శ్రీకాంత్, షామ్, యోగిబాబు, సంగీత, సంయుక్త కీలకపాత్రల్లో నటిస్తున్నారు.



## తన దర్శకులతో మాస్ మహారాజా

మాస్ మహారాజా రవితేజ , త్రినాధరావునక్కిన దర్శకత్వంలో తెరకెక్కిన మాస్ ఎంటర్‌టైనర్ ధమాకా.. పెళ్లిసందడి ఫేమ్ శ్రీలీల ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రం ఈ నెల 23న విడుదల కానుంది.. నటుడు రవితేజ తన అధికారిక ట్విట్టర్ హ్యాండిల్‌లో ధమాకా కోసం తన దర్శకులు గోపీచంద్ మలినేని, అనిల్ రావపూడి, బాబీ కొల్లి తనను ఇంటర్వ్యూ చేసినట్టు ప్రకటించారు.. సోషల్‌మీడియాలో హల్‌చల్ చేస్తున్న తన బ్లాక్‌బస్టరన దర్శకులతో గ్రూప్ ఫొటోను కూడ షేర్ చేశారు.. ఈ ఇంటర్వ్యూ త్వరలో యూట్యూబ్‌లో విడుదల కానుంది.. కాగా ప్రమోషనల్ కంటెంట్, పాటలు, ట్రైలర్ సినిమాపై భారీ బజ్ పెంచేశాయి.. అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్లపై అభిషేక్ అగర్వాల్, టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం హిందీలోకూడ ఏకకాలంలో విడుదల కానుంది.



## హాసిని గాయత్రి క్రియేషన్స్ ప్రొడక్షన్ నెం1 ప్రారంభం

హాసిని గాయత్రి క్రియేషన్స్ హీరో అజయ్ అండ్ అస్మిత్ నర్వాల్ , గిరిష్మ నేత్రిక హీరోయిన్లుగా, ఆర్ సుమధుర్ కృష్ణ దర్శకత్వంలో సాత్‌జోన్ శంకర్ గౌడ్ నిర్మిస్తున్న ప్రొడక్షన్ నెం1 చిత్రం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది.. హైదరాబాద్‌లోని ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో ఈసినిమా ముహూర్తపు సన్నివేశానికి రియల్‌స్టార్ అప్సర్ ఆజాద్ క్లాప్ ఇచ్చారు. ప్రొడ్యూసర్ సాత్‌లోధ్ శంకర్ గౌడ్ కెమెరా స్విచ్చాన్ చేశారు. అనంతం యూనిట్ మీడియాతో మాట్లాడింది..



చిత్ర దర్శకుడు మాట్లాడుతూ, ఈసినిమా కథకొత్తగా ఉంటుందన్నారు. ఇలాంటి కథతో ఏసినిమా రాలేదన్నారు. కొత్త కాన్సెప్ట్‌తో తెరకెక్కుతున్న సస్పెన్స్, యాక్షన్ డ్రామా, థ్రిల్లర్ నేపథ్యంలో ఉంటుందన్నారు. జనవరి 2నుంచి ఈసినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం అవుతుందన్నారు. కార్యక్రమంలో హీరో అభయ్, అస్మిత నర్వాల్,హీరోయిన్ గిరిష్మ తదితరులు పాల్గొన్నారు.



## ప్రముఖ నటుడు హరనాథ్ కుమార్తె మృతి

టాలీవుడ్ ప్రముఖ సీనియర్‌నటుడు దివంగత హరనాథ్ తెలుగు తెరపై పరిచయం అక్కర్లేని నటుడు.. తాజాగా ఆయన కుమార్తె,పద్మజ హఠాన్మరణం చెందారు. మంగళవారం సాయంత్రం అమె గుండెపోటుతో మృతిచెందినట్టు ఆమె భర్త జివిరాజు తెలిపారు. ఇదిలా ఉండగా, హరనాథ్ కుమార్తె పద్మజను జివిజి రాజు వివాహం చేసుకున్నారు. రాజు నిర్మాతగా టాలీవుడ్‌లో పలు సినిమాలు నిర్మించారు. పవన్‌కళ్యాణ్‌హీరోగా 'గోకులంలో సీత,', తొలిప్రేమ తోఆపటు సుమంత్ నటించిన గోదావరి వంటి హిట్ చిత్రాలను నిర్మించారు. జివిజి రాజు సతీమణి పద్మజ భర్తకు చేదోడువాదోడుగా కొనసాగిన ఆమె ఇటీవల తన తండ్రి జీవితంపై 'అందాల నటుడు' అనే పుస్తకాన్ని వెలుగులోకి తీసుకొచ్చారు. దివంగత సూపర్‌స్టార్ కృష్ణ చేతుల మీదుగా ఆవిష్కరణ జరిగిన సంగతి విదితమే.. అతి త్వరలో వారి కుమారుడిని నిర్మాతగా పరిచయం చేసే ప్రయత్నాలు ఉన్న తరుణంలో పద్మజ హఠాన్మరణం చెందటం విచారకరం.. పద్మజ మృతిపట్ల ఆమె భర్త రాజు తల్లడిల్లిపోతున్నారు. టాలీవుడ్‌కు చెందిన సినీ ప్రముఖులు పద్మజ మృతిపట్ల సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

# ‘సంక్షేమం, అభివృద్ధిలో మున్ముందుకు’

## - నిర్భయానికి, ఆత్మస్థైర్యానికి చిరునామా జగన్

## - జగన్ 50వ పుట్టినరోజు వేడుకల ప్రత్యేకం

**ఘంటా విజయకుమార్ - విజయవాడ:** ఆయన రాష్ట్ర ప్రజలకు వైఎస్ రాజశేఖరరెడ్డి కుమారుడిగా పరిచయం,ఆయన మరణానంతరం ఏపీ రాజకీయాల్లో ఆ స్థానానికి తగిన వారసుడు ఉండరేమో అని సందేహపడుతున్న దశలో సర్వేలు,అంచనాలను తారుమారు చేస్తూ ఏపీ ముఖ్యమంత్రి పదవిని ఆయన అలంకరించారు.తండ్రిని మించిన తనయుడిగా గుర్తింపు తెచు ్చకున్నారు.ఆయనే ఏపీ సీఎం జగన్.ఉద్దండులైన విపక్షనేతలను,సినిమా గ్లామర్లను,వ్యతిరేక మాధ్యమాలను తట్టుకుంటూ సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ ముందుకు సాగిపోతున్నారు.ఏపీ సీఎం జగన్ ఈనెల 21న 50వ జన ్మదినాన్ని జరుపుకుంటున్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రజాపాలనాయాత్ర రెండవ ఏటిని దాటి మూడవ మజిలీలోకి ప్రవేశించింది.అడుగున విపక్షాల నుంచి చికాకులు,పథకాల అమలుకు కోర్టుల అడ్డంకులు, అవరోధాలు,కువిమర్శలు అన్నింటిని అధిగమిస్తూ అజేయంగా ముందుకు సాగుతుంది జగన్ పరిపాలన



యా త్ర.జనం గుండెల్లో రెండేళ్ళ పాలన ఆయనకు మంచి గుర్తింపునే ఇచ్చింది.విపక్షాల విమర్శలను పక్కనపెడితే జనం జగన్ పాలనను మెచ్చారనడానికి స్థానికసంస్థల ఎన్నికలు,తిరుపతి పార్లమెంటు ఉప ఎన్నిక నిదర్శనం.,రెండేళ్ళ జగన్ ప్రభుత్వ పాలనా విధానంలో నాలుగు కోట్లమందికి రమారమీ రూ.రెండు లక్షల కోట్లకోట్ల్లకు పైగా ప్రయోజనం కల్పించారు.కరోనా సంక్లిష్ట పరిస్థితుల్లోను తట్టుకుండా,అనుకొని అతిధుల్లా తరుముకుని వచ్చే అవాంతారాలను చిరునవ్వుతో ఎదుర్కొంటూ సీఎం జగన్ తన పాలనను కొనసాగిస్తున్నారు.ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన నవరత్నాలు వాగ్దానాలను దాదాపు పూర్తిస్థాయిలో పూర్తి చేసింది.ప్రజా సంకల్ప యాత్రలో ఇచ్చిన ప్రతి వాగ్దానాలన్నింటిని కరోనా కష్టకాలాన్ని ధైర్యంగా ఎదుర్కొని అమలు చేస్తున్నారు ముఖ్యమంత్రి జగన్,విపక్షాల ఆరోపణలు,ప్రత్యర్ధుల విరుపులు అన్నింటిని సాదాసీదా అంశాలుగా తీసివేస్తూ అభివృద్ధి బాటలో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారు.దేశ చరిత్రలో ఒక సంచలనంగా గాంధీజీ ఆశించిన గ్రామ స్వరాజ్య నినాదానికి అనుకూలరీతిలో గ్రామ సచివాలయ వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చారు.కరోనా కష్టకాలంలో నిబ్బరంగా వ్యవహరిస్తూ ప్రజల్లో భయం కొట్టే దిశలో చర్యలు తీసుకున్నారు. జగనన్న అమ్మ ఒడి పథకం. బ్రతుకులు మార్చే గుడిగా మార్చారు.1వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న పిల్లలను బడికి పంపే పేద విద్యార్ధుల తల్లులకు రు.15వేలు చొప్పు ఆర్ధిక సహాయం. ఏటా దాదాపు రు.6,500 కోట్లతో 45లక్షల మంది తల్లులకు తద్వారా సుమారు 90 లక్షలమంది పిల్లలకు లబ్ధి కల్పించారు.మనబడి నాడు-నేడు రాష్ట్రంలో దాదాపు 45వేల పాఠశాలల స్థితిగతులను సమూలంగా మార్చివేసి మెరుగైన మౌళిక సదుపాయాలు చేపట్టేందుకు వినూత్న కార్యక్రమం అమలులోకి తెచ్చారు. మొదటి విడతలో 15,715 పాఠశాలల్లో రు.3,600 కోట్ల వ్యయంతో వసతుల కల్పించారు.మధ్యాహ్న భోజనపథకాన్ని జగనన్న గోరుముద్దగా మార్చి,రాష్ట్రవ్యాప్తంగా 45,484 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 36,64,62మంది విద్యార్ధులకు మధ్యాహ్న భోజనం నాణ్యంగా ఇంటి భోజనంగా అందిస్తునా ్నరు.బడుగు,బలహీన కుటుంబాల విద్యార్ధులో సృజనాత్మక శక్తికి పదునుపెడుతూ,పోటీ పరీక్షలను తట్టుకుని ఉన్నత స్థాయిలో నిలిచే విధంగా ప్రభుత్వ పాఠశాల్లో ఇంగ్లీషు మీడియంలో బోధన అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులోకి తీసుకుని వచ్చారు.,ప్రాథమికస్థాయి నుండి ఇంగ్లీషు మీడియంలో విద్యాబోధన జరుగుతుంది.నాడు,నేడు కార్యక్రమం ద్వారా అంగన్‌వాడీలను ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు తీర్చిదిద్దుతున్నారు. జగనన్న విద్యాకానుక ద్వారా ప్రతి విద్యాసంవత్సరం అన్ని ప్రభుత్వ, యాజమాన్య విభాగాలకు చెందిన పాఠశాలల్లోని విద్యార్ధులందరికీ ఒక జత బూట్లు, రెండు జతల సాక్సులు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, మూడు జతల యూనిఫారంలు, బ్యాగ్‌తో కూడిన కిట్ అందజేస్తున్నారు.దీనికి తోడుగా ఈ ఏడాది ఇంగ్లీషు - తెలుగునిఘంటవును అందిస్తోంది.జగనన్న విద్యాదీవెన ద్వారా పేదవిద్యార్ధులకు కూడా పెద్ద చదువులు. పాలిటెక్నిక్ నుండి పిజి వరకు చదివే పేద విద్యార్ధులకు రు.3,700 కోట్ల వ్యయంతో పూర్తి ఫీజు రీఇంబర్స్‌మెంట్. ఈ సాయం నేరుగా ఇక తల్లుల ఖాతాకు జమచేస్తారు, జగనన్న వసతి దీవెన - పేద విద్యార్ధులకు ఆలంబనగా నిలుస్తున్నారు.

పాలిటెక్నిక్ నుండి పిజి వరకు చదివే పేద విద్యార్ధులకు వసతి దీవెన క్రింద ఏటా రు.2,300 కోట్ల ఖర్చుతో భోజన, వసతి కొరకు ప్రతి విద్యార్ధికి ఏటా రు.20వేలు సాయం రెండు విడతల్లో అందజేస్తారు.వైయస్ఆర్ రైతు భరోసా - వ్యవసాయానికి ఊతంగా అమలు చేస్తున్నారు.ఏటా రు.13,500 చొప్పున 5 సంవత్సరాలకు రు.67,500 పెట్టుబడి సాయం. పంట వేసేటప్పుడు, పంట కోసేటప్పుడు, సంక్రాంతి పండుగ నాటికి మూడు విడతలుగా, 49లక్షలమంది రైతులకు దాదాపు రు.6,500 కోట్ల ఆర్ధిక సహాయం అందిస్తున్నారు.,రా ష్ట్రంలో 10,641 రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటు ఓ సంచలనంశం.. రైతులకు రైతు భరోసా కేంద్రాల ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు, ఈ-క్రాపింగ్ ద్వారా రుణాలు ఇప్పించడం దగ్గర నుండి ఇన్సూరెన్స్ వరకు, పండించిన పంటకు కనీస గిట్టుబాటు ధర రు.3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసారు. డా.వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ పేదవాడికి కూడా పెద్ద వైద్యం అందుతుంది.ఆదాయ పరిమితి రు.5లక్షలకు పెంచడంతో దాదాపు 95శాతం ప్రజలకు అందుబాటులో ఆరోగ్యశ్రీ సేవలు. రు.1,000కు మించిన వైద్యఖర్చులు ఆరోగ్యశ్రీ పరిధిలోకి. హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై మహానగరాల్లో కూడా సూపర్‌స్పెషాలిటీ వైద్యసేవలు. ఆరోగ్య ఆసరాతో రోగులు కోలుకునే సమయంలో రోజుకు రు.225, నెలకు రు.5వేలు ఆర్ధికసాయం. గడచిన ఏడాదిలో 6,24,000 మందికి రు.1,534 కోట్లు వ్యయంతో చికిత్స. గత ప్రభుత్వం బకాయిలు పెట్టిన రు.680 కోట్లు జగన్ ప్రభుత్వమే చెలి ్లంచింది.అనుహ్యాంగా ఆరోగ్యశ్రీ పరిధిలోకి కాన్సర్,కోవిడ్,బ్లాక్‌ఫంగస్‌ను చేర్చారు.గ్రామ/వార్డు సచివాలయాలు వ్యవస్థద్వారా గడపవద్దకే ఇక అన్ని ప్రభుత్వ సేవలు అందుబాటులోకి తెచ్చారు.11,162 గ్రామ, 3,842 వార్డు సచివాలయాల్లో నిర్దిష్ట కాలపరిమితితో 541కు పైగా సేవలు. గ్రామాల్లో ప్రతి 2వేలమందికి, పట్టణాల్లో ప్రతి 4వేలమంది జనాభాకు ఒక సచివాలయం. ప్రతి సచివాలయంలో ప్రజలకు వివిధ సేవలు అందించడానికి 10 నుండి 12మంది శాశ్వత ఉద్యోగుల నియామకం చేసారు.యావత్తు భారత చరిత్రలో ఒక నవశకం అన్న రీతిలో 1,93,421 మంది గ్రామవాలంటీర్లు, 74,659 వార్డు వాలంటీర్ల నియామకం ద్వారా ప్రజలకు ఇంటివద్దే ప్రభుత్వ సేవలు లభ్యంలోకి తెచ్చారు, వివక్షకు తావు లేకుండా, లంచాల ప్రమేయం లేకుండా ప్రతి గడపకూ సేవలు అందిస్తున్నారు. వైయస్ఆర్ పెన్షన్ కానుక - పింఛన్లు ఇక ఠంచన్‌గా అందిస్తునా ్నరు,గత ప్రభుత్వం పెట్టిన ఖర్చుకు 3రెట్లు ఎక్కువగా 58,00,000లక్షలకు పైగా లబ్ధిదారులకు దాదాపు రు.16,000 కోట్లు పింఛన్‌ల పంపిణీ. గ్రామవాలంటీర్ల ద్వారా ప్రతి నెలా 1వ తేదీన లబ్ధిదారులకు ఇంటివద్దనే పెన్షన్ల పంపిణీ. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు రు.2,250, దివ్యాంగులకు నెలకు రు.3వేలు, డయాలసిస్, తలసేమియా, సికిల్‌సెల్, హీమోఫీలియా వ్యాధిగ్రస్తులకు నెలకు రు.10వేలు అందజేస్తున్నారు. దశలవారీగా మద్య నియంత్రణ - అక్కాచెల్లెమ్మల కళ్ళలో ఆనందం వెల్లివిరిసేలా జగన్ చర్యలు తీసుకున్నారు. మద్యం అమ్మే షాపుల సంఖ్య 33శాతం కుదింపు. 43వేల బెల్టుషాపుల తొలగింపు. 4,380 పర్మిట్ రూమ్‌లు రద్దు. మద్యం అమ్మకాల వేళలు కుదింపు. తద్వారా ఇప్పటికే 24శాతం ఐఎమ్ఎఫ్ఎల్, 55శాతం బీరు విక్రయం తగ్గింది. ఇక షాక్ కొట్టే రేట్లతో మద్యం అమ్మకాలు మరింత తగ్గే అవకాశం. వైయస్ఆర్ జగనన్న దేశ చరిత్రలోనే ఏకకాలంలో గత ఏడాది డిసెంబరు 25న ప్రభుత్వం దాదాపు 23000కోట్లుతో 31లక్షల మందికి ఇళ్ళ స్థలాలను పంపిణీ చేసింది.రెండుదశలుగా ఇళ్ళ నిర్మాణాన్ని ఆ స్థలాల్లో నిర్మిస్తుంది. వైయస్ఆర్ వాహనమిత్ర పథకం ద్వారా 1,74,000 మంది ఆటో, టాక్సీ, మ్యాక్సీక్యాబ్ డ్రైవర్ కమ్ ఓనర్లకు ఏటా రు.10వేలు ఆర్ధిక సాయం, 5 ఏళ్ళలో నేరుగా లబ్ధిదారులు బ్యాంకుఖాతాల్లో రు.50వేలు జమ చేసు ్తన్నారు,.. వైయస్ఆర్ కంటి వెలుగుపథకం ద్వారా రు.560 కోట్లతో రెండున్నర సంవత్సరాల్లో రాష్ట్రవ్యాప్తంగా కంటి వైద్యసేవలు, 6నెలల వ్యవధితో ఒక్కో దశలో కోటి మంది లబ్ధిదారులకు నాణ్యమైన ఉచిత కంటి వైద్యసేవలు చేస్తున్నారు. వైయస్ఆర్ లా నేస్తం ద్వారా యువ న్యాయవాదులు వృత్తిలో స్థిరపడేవరకు మూడేళ్ళపాటు నెలకు రు.5వేలు ఆర్ధిక సాయం.. వైయస్ఆర్ మత్యకార భరోసా పథకం క్రింద రాష్ట్రంలో లక్షకు పైగా మత్యకారుల కుటుంబాలకు చేపలవేట నిషేదకాలంలో ఏడాదికి రు.10వేలు ఆర్ధికభృతి చెల్లింపు. వైయస్ఆర్ నేతన్న హస్తం మగ్గం ఉన్న ప్రతి చేనేత కుటుంబానికి ఏటా రు.24వేలు ఆర్ధికసాయం. దీనివలన 85వేల చేనేత కుటుంబాలకు లబ్ధి.

ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేయడం ద్వారా 51,488మంది కార్మికులకు ఉద్యోగభద్రత. దీనివలన ప్రభుత్వంపై నెలకు రు.300కోట్లు వంతున సంవత్సరానికి రు.3,600కోట్ల ఆర్ధికభారం. వైయస్ఆర్ సున్నా వడ్డీ పథకం దా ్వరా స్వయం సహాయక సంఘాలు బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలపై కట్టవలసిన వడ్డీ రు.1,400 కోట్లు ప్రభుత్వం చెల్లిస్తుంది. రాష్ట్రంలో 8.7 లక్షల స్వయం సహాయక సంఘాల్లోని 91లక్షల మందికి దీనిద్వారా లబ్ధి. రాష్ట్రంలో ఉన్న దాదాపు లక్ష చిన్న పరిశ్రమలకు పెద్ద మేలు జరిగేవిధంగా సూక్ష్మ, చిన్న, మద్యతరహా పరిశ్రమలకు (ఎమ్ఎస్ఎమ్ఇ) రు.1,110 కోట్ల రీస్టార్ట్ ప్యాకేజీ జగనన్న ప్రభుత్వం అందించింది. గత ప్రభుత్వం బకాయిలు రు.827.5కోట్లతో సహా రు.905కోట్లు పారిశ్రామిక ప్రోత్సాహాలు విడుదల. మూడునెలల విద్యుత్ బిల్లులపై రు.187.80 కోట్ల స్థిర విద్యుత్‌ఛార్జీలు మాఫీ. రు.200కోట్లతో వర్కింగ్ క్యాపిటల్‌తో నిధి ఏర్పాటు చేసారు. దేవాలయాలు, మసీదులు, చర్చిల్లో మతపరమైన సేవలు అందిస్తున్న అర్చకులు, ఇమామ్‌లు, మౌజమ్‌లు, ఫాస్టర్లకు కోవిడ్-19 లాక్‌డౌన్ కాలంలో ఉపశమనంగా రు.5వేల ఆర్ధిక సహాయం అందజేత. 33,803మంది అర్చకులకు రు.16,97,00,000, 12,646మంది ఇమామ్‌లు, మౌజమ్‌లకు రు.5,82,00,000, 29,841మంది ఫాస్టర్లకు రు.14,92,05,000, మొత్తం 77,290మందికి రు.37,71,00,000 అందజేసారు.ఈ ఏడాది వీరందరికి ఇచ్చే గౌరవవేతనాలు పెంచారు.వైఎస్సార్ జలకళద్వారా రైతులకు బోరులు,వైఎస్సార్ చేయూత.వైఎస్సార్ ఆసరా ద్వారా మహిళలకు అండగా నిలుస్తున్నారు.కాపునేస్తం,ఈబీసీ నేస్తం పథకాల ద్వారా అగ్రవర్ణాలకు అండగా నిలుస్తున్నారు.56బీసీ,బీసీ ఉపకులాలకు కార్పోరేషన్లు, కాపు,కమ్మ,రెడ్డి,క్షత్రియ,వైశ్య సామాజికవర్గాలకు ప్రత్యేక కార్పోరేషన్లు ఏర్పాటు చేసారు.జగన్ 50వ జన్మదినాన్ని అధికార కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహిస్తున్నాయి,రికార్డు స్థాయిలో రక్తదానం చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. విజయవాడలో మంత్రి రోజా ఆధ్వర్యంలో సాంస్కృతిక సంబరాలు,తలశిలరఘురామ్,వసంత కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో గొల్లపూడిలో,జగ్గయ్యపేటలో ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, నందిగామలో ఎంఎల్ఏ,ఎంఎల్సీ మొండితోక జగన్,మొండితోక అరుణ్‌ల ఆధ్వర్యంలో జగన్ జన్మదినం సందర్భంగా పలు ఉత్సవాలు నిర్వహించారు.రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోను ఒక రోజు ముందుగానే ఉత్సవాలు జరుగుతున్నాయి.

# అంబటి వెంటనే రాజీనామా చేయాలి

## -మంగమ్మ దంపతులకు హాని జరిగితే ఆయనదే బాధ్యత

## -జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి : బోనబోయిన

**గుంటూరు అర్బన్, డిసెంబర్ 20, ప్రభాతవార్త :** రాష్ట ్రంలో అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన సత్తెనపల్లి నియోజకవర్గంలో పేదల్ని ఆదుకోవాల్సిన మంత్రి అంబటి వారినే దోచుకుతింటున్నారని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు.మంగళవారం స్థానిక లాడ్జి సెంటర్‌లోని జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో మంత్రి అంబటి బాధిత కుటుంబ సభ్యులతో కలసి బోనబోయిన విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా బోనబోయిన మాట్లాడుతూ ప్రజల సొమ్మును సీఎం జగన్‌రెడ్డి తరహాలోనే మంత్రి అంబటి దోచుకుంటున్నాడని ఘాటుగా వ్యాఖ్యానించారు.మంత్రి తన అనుచరులను అడ్డుపెట్టుకొని బాధితుల సీఎం ఆర్ఎఫ్ సొమ్మును నొక్కేసేందుకు తెగబడ్డారని ఆరోపించారు.జయహో బిసి సభ పెట్టి బీసీలను మోసగిస్తున్న సీఎం జగన్ ఇప్పుడేం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.జనసేనపార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మంత్రి ఆగడాలను భరిస్తున్న సత్తెనపల్లి ప్రజలు తిరగబడాల్సిన అగత్యం ఏర్పడిందన్నారు.గత ఆదివారం సత్తెనపల్లిలో జరిగిన కౌలురైతు భరోసా సభలో తమ అధినేత పవన్ కల్యాణ్ చేసిన ఆరోపణలు నిజమని నిరూపిస్తే రాజీనామా చేస్తానన్న మంత్రి అంబటి ఉత్తరకుమార ప్రగల్భాలు పలికాడని గుర్తు ్తచేశారు.ఇప్పుడు స్వయానా అంబటి బాధితులే మీడియా ముందుకు వచ్చి వారి గోడు వెళ్ళబోసుకుంటున్నారని స్పష్టం చేశారు.తనపై వచ్చిన ఆరోపణలు ఎవరైనా నిరూపిస్తే తన మంత్రి పదవికి రాజీనామా చేస్తానని శపథం చేసిన అంబటి తన పదవికి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.సత్తెనపల్లికి చెందిన బాధితురాలు తురకా మంగమ్మ మాట్లాడుతూ తమ కుమార్డు ఓ రెస్టారెంట్ సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేసు ్తండగా చనిపోయాడని ఇందుకు గాను ప్రభుత్వం నుంచి రూ.5లక్షల పరిహారం వచ్చిందన్నారు.అయితే రూ.5లక్షల చెక్కు ఇవ్వాలంటే రూ.2.50లక్షల లంచం ఇవ్వాలని మంత్రి అంబటి రాంబాబు,మున్సిపల్ ఛైర్మన్ భర్త సాంబశివరావులు డిమాండ్ చేశారన్నారు.తమ కొడుకు మృతితో వచ్చిన డబ్బులతో తమ కుమార్తె పెళ్ళి చేసుకుంటాం అని మంత్రికి విన్నవించినా తమ వాటా తమకు ఇవ్వాలి ్సందేనని డిమాండ్ చేసినట్లు చెప్పారు.తమకిక న్యాయం జరగదని భావించి జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను ఆశ్రయించామని తెలిపారు.పవన్ సత్తెనపల్లి సభ ముగిసిన నాటి నుంచి వైసీపీ నేతల నుండి తమకు బెదిరింపులు వస్తున్నాయని బాధితులు తురకా మంగమ్మ వాపోయారు.తమ కొడుకు మృతి పరిహారం చెక్కు ఇప్పించాలని బాధితులు వేడుకుంటున్నారు. మంగమ్మ దంపతులకు ఏదైన హాని జరిగితే అంబటి'దే బాధ్యత : గుంటూరుజిల్లా జనసేన అధ్యక్షుడు' గాదె' తురకా మంగమ్మ దంపతులకు వెంటనే పరిహారం చెక్కు ప్రభుత్వాధికారులు మంగళవారం సాయంత్రంలోపు ఇవ్వకుంటే సత్తెనపల్లి ఆర్డీఓ ఆఫీస్ వద్ద ఆందోళన చేస్తామని స్పష్టంచేశారు.అవసరమైతే జనసేన పార్టీ ఆమరణ నిరాహార దీక్షకు దిగుతుందని హెచ్చరించారు.మంగమ్మ కుటుంబానికి జనసేన అండగా ఉంటుందని జిల్లా అధ్యక్షులు గాదె స్పష్టంచేశారు.కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అమ్మిశెట్టి వాసు,జిల్లా ఉపాధ్యక్షులు అడపా మాణిక్యాలరావు,జిల్లా ప్రధాన కార్యదర్శులు నారదాసు ప్రసాద్,కొమ్మిశెట్టి సాంబశివరావు,కార్పొరేటర్ యర్రంశెట్టి పద్మావతి,మధులాల్,తదితరులు పాల్గొన్నారు.




మంగళవారం గుంటూరులో మీడియాతో మాట్లాడుతున్న బోనబోయిన', గుంటూరుజిల్లా జనసేన అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు తదితరులు

# రాష్ట్రంలో నకిలీ మద్యాన్ని అరికడుతున్నాం

## తెలంగాణ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**హైదారాబాద్ (హాయత్‌నగర్), డిసెంబరు 20, ప్రభాతవార్త:** ఎప్పటికపుడు అప్రమత్తంగా ఉండడం వల్లే తెలంగాణలో నకిలీ మద్యాన్ని అరికట్టగలు తున్నామని తెలంగాణ ఎక్సైజ్ శాఖామాత్యులు శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. హాయత్‌నగర్ ఎక్సైజ్ పోలీసులు దాడిచేసి పట్టుకున్న 2.50 కోట్ల రూపాయల నకిలీ మద్యానికి సంబంధించిన వివరాలను ఆయన మంగళ వారం హాయత్‌నగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో విలేకరులకు వివరిం చారు. ఈ వ్యవహారంలో మొత్తం 10 మంది నిందితులను గుర్తించినట్లు తెలిపారు. ఈ నెల 16న కల్తీ మద్యంపై ముందస్తుగా సమాచారం వచ్చిందని, ఒక బెల్టు షాపు నిర్వాహకుడిని అదుపులోకి తీసుకుని తీగలాగగా పూర్తి డొంక కదిలిందన్నారు. హాయత్‌నగర్‌తో పాటు అబ్దుల్లాపూర్‌మెట్, చౌటుప్పల్ మండలాల పరిధిలో నకిలీ మద్యం విక్రయాలు జరుగుతున్నాయని గుర్తించినట్లు తెలిపారు. ఎక్సైజ్ ఉన్నతాధికారుల ఆదేశాలతో పూర్తి విచారణ జరిపి డంప్‌ను స్వాధీనం చేసుకున్నారని మంత్రి వివరించారు. తెలంగాణ నుంచి ఖాళీసీసాలు, లేబుల్లు, అట్టపెట్టెలు తీసుకువెళ్లి ఒరిస్సా రాష్ట్రం కటక్ జిల్లా అబయ్‌పూర్ అటవీ ప్రాంతంలో నకిలీ మద్యం తయారు చేస్తున్నారని తెలిపారు. సదరు మద్యంలో అల్కాహాల్ శాతం కూడా రెగ్యులర్ మద్యంలో ఉండేలాగానే ఉందని, లేబుల్లు, బార్‌కోడ్ కూడా ఒకేలా ఉందన్నారు. నిందితులు అక్కడినుంచి మద్యాన్ని తీసుకువచ్చి స్థానికంగా ఉన్న బెల్టుషాపులకు సరఫరా చేస్తున్నట్లు గుర్తించామన్నారు. ఏదేమైనా ఎక్సైజ్ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి పెద్దఎత్తున మద్యాన్ని పట్టుకున్నారని వారిని అభినందించారు. ఉమ్మడి రాష్ట్రంలో నకిలీ మద్యం విక్రయాలు ఎక్కువగా జరిగేయని, తెలంగాణ ఏర్పాటు తరువాత నకిలీ మద్యం, గంజాయి, మారక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపినట్లు మంత్రి పేర్కొన్నారు. అప్పట్లో నకిలీ మద్యం రెవెన్యూ ప్రైవేటు సంస్థలకు వెళ్లిందన్నారు. నకిలీ మద్యం తయారీదారులు, సరఫరా దారులను ఎవరినీ వదిలే ప్రసక్తే లేదన్నారు. ఈ వ్యవహారంలో ఎవరినీ వదిలే ప్రసక్తే లేదని, ఫోన్లు చేసినా రికార్డు చేయాలని రాజకీయ నాయకుల ప్రమేయమున్నా తప్పించుకోలేరన్నారు. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూను నష్ట పరుచడానికే ఇలాంటి యత్నాలు కొనసాగుతున్నాయన్నారు. ఈ

# తిరుమలలో కల్యాణమండపాల అడ్వాన్స్‌బుకింగ్ నిలుపుదల

## -మరింత అధునాతనంగా ఏడు కాటేజీల మరమ్మతులు

**తిరుమల,డిసెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యకల్యాణంపచ్చతోరణంగా విరాజిల్లుతున్న తిరుమలకొండపై సాక్షాత్తు ఏడుకొండల వెంకన్న సన్నిధిలో యువతీయువకులు జంట పెళ్ళితో ఒక్కటవ్వాలని ఉవ్విళ్ళూరుతుంటారు. అదే రీతిలో విశ్వాసంతో దేశం నలుమూలల నుంచి పలువురు తిరుమలలో పెళ్ళిళ్ళు జరుపుకునేందుకు తక్కువ ధరకు టిటిడి కల్యాణమండపాలు ఉన్నాయి. పలు కాటేజీల్లో ఈ కల్యాణమండపాలు ప్రత్యేకంగా ఏర్పాటుచేశారు. ఎప్పుడో కొన్నేళ్ళ క్రిందట కల్యాణమండపాలుగాతీర్చిదిద్దిన వీటిని నేటి అవసరాలకు అనుగుణంగా మరింత అధునాతనంగాతీర్చిదిద్దాలని టిటిడి నిర్ణయించింది. ఇందుకు ఇప్పటికే కొండపై అందుబాటులో ఉన్న ఎస్ఎంసి 226ఎ, ఎస్ఎంసి 226బి, 237 ఎ, 237 బి, 248 ఎ, 248 బి, ఎటిసి 99కల్యాణమండపాలను పూర్తిగా అభివృద్ధిచేయాలని నిర్ణయించారు. ఇందుకోసం 2023 మార్చి 1వతేదీ నుంచి అడ్వాన్స్ బుకింగ్ రద్దుచేయనున్నారు. కల్యాణమండపాలు అభివృద్ధి పనులు పూర్తిచేసిన తరువాత తిరిగి భక్తులకు కేటాయించడం జరుగుతుందని టిటిడి తెలిపింది.

# ప్రభుత్వానికి తొత్తులుగా పోలీసు అధికారులు

## -తిరుపతిలో నటుడు మోహన్‌బాబు సంచలన వ్యాఖ్యలు


**తిరుపతి,డిసెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పోలీసు ఉన్నతాధికారులు ప్రభుత్వానికి తొత్తులుగా మారిపోయారని, నిజాలు మాట్లాడితే ఉద్యోగాలు పోతాయనే భయమని సినీనటుడు,కలెక్షన్ కింగ్ మంచు మోహన్‌బాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. తిరుపతిలో జరిగిన ఓ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్‌కు ముఖ్యఅతిధిగా హాజరైన మోహన్‌బాబు కొందరు పోలీసు ఉన్నతాధికారులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ఏడు ఎనిమిది సంవత్సరాల నుంచి తాను ఎలాంటి కార్యక్రమాలకు హాజరుకాలేదని, విశాల్ ఫోన్‌చేసిన వెంటనే తిరుపతికి రావడం ,ఈ కార్యక్రమానికి వచ్చానని అన్నారు. విశాల్ చేసిన 32 చిత్రాలు సూపర్‌డూపర్ హిట్ అయ్యాయని, శ్రీవారి పాదాలు, షిరిడి సాయిబాబా సాక్షిగా ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా ఒక సంచలనం సృష్టించబోతోందని కొనియాడారు. విశాల్‌కు పొగరు ఉందని , ఆ పొగరుతోనే అద్భుత చిత్రాలను తీస్తున్నారని మోహన్‌బాబు తెలిపారు. విశాల్ ఈ చిత్రం వెనుక ఒక కానిస్టేబుల్ కథ ఉంటుందని, పోలీసులంటే తనకు ఎంతో గౌరవం ఉందన్నారు. పోలీసులకే మొదట నిజాలు తెలుస్తాయని, అయితే రాజకీయ పరంగా చూస్తే రాష్ట్రాల్లో ఏ ప్రభుత్వం పాలనలో ఉంటుందో ఆ పాలకులకు పోలీసులు మద్దతు పలుకుతారని, లేకుంటే ఉద్యోగాలు ఊడిపోయే అవకాశం కూడా ఉంటుందని అన్నారు. ఐఏఎస్‌లు, ఐపిఎస్‌లు ప్రభుత్వాలకు కొమ్ముకాయడంతనను ఎంతగానో బాధకు గురిచేస్తుందనిమోహన్‌బాబు అన్నారు.



# భారతీయ సంస్కృతిని కాపాడుకోకుంటే భవిష్యత్తులో విపత్తు తప్పదు

## -ప్రముఖ తత్వశోధకులు గెంటేల వెంకటరమణ

**జగ్గయ్యపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త :** ప్రపంచానికి, సర్వమానవాళికి ధర్మం, వేదం అందించిన భారతీయ సంస్కృతిని కాపాడుకోకుంటే భవిష్యత్ తరాలకు విపత్తు తప్పదని, సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని, శాంతి పరిమళాలను విస్తరింపజేసే జాతి మనుగడకు, సంప్రదాయాలను సంరక్షించుకోవటంతోపాటు వాటిని భావి తరాల వారికి అందివ్వటాన్ని మించిన దేశభక్తి మరొకటి లేదని ఉద్ఘాటించిన సద్గురు శ్రీశివానంద భగవాన్ ప్రభోదాన్ని ప్రతి ఒక్కరూ శిరోధార్యం చేసుకోవాలని ప్రముఖ తాత్వికులు, ధర్మప్రచారకులు గెంటేల వెంకటరమణ ఉద్బోదించారు. మహామహోపాధ్యాయ సద్గురు శ్రీకందుకూరి శ్రీశివానందమూర్తి జయంతోత్సవం వరంగల్‌లోని ములుగు రోడ్‌లోగల శ్రీగురుధామ్ సప్తధామంలో మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి వేలాదిగా తరలివచ్చిన భక్తులతో సద్గురు అధిష్టానం కిక్కిరిసిపోయింది. శ్రీశివానందగురు కల్చరల్ ట్రస్టు ఆధ్వర్యంలో కార్యనిర్వాహక బృంద ప్రతినిధి గోపీచంద్ పర్యవేక్షణలో సద్గురు మూర్తి జయంతి వేడుక కన్నుల పండువగా జరిగింది. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పరిసర గ్రామాల నుండి దాదాపు వంద మంది భక్తులు ఈవేడుకలకు తరలివెళ్ళి సద్గురు ఆరాధనలో పాల్గొన్నారు. ఆధ్యాత్మికవాది, సినీ నిర్మాత, దర్శకులు కందుకూరి రాజశేఖర్ (రాజ్), యువ కథానాయకుడు శివ, సద్గురు ఆత్మీయులు రాధమ్మ, పలువురు విశ్రాంత జడ్జిలు, ఐఏఎస్‌లు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. లోకకళ్యాణాన్ని ఆకాంక్షిస్తూ శాంతిహోమం, పూర్ణాహుతి, సద్గురు మూర్తికి పంచామృతాభిషేకాలు, పుష్పార్చనలు



శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈసందర్భంగా తాత్వికులు వెంకటరమణ సద్గురు వైభవం గురించి అత్యంత మనోహరంగా వివరించారు. గురుమంత్ర రహస్యం, గుర్వానుగ్రహ సిద్ధి గురించి మనోజ్ఞకంగా విశ్లేషించారు. అనంతరం సభలో సద్గురు బోధ నుండి గ్రహించిన అంశాలను రాధమ్మ మూడు విభాగాలుగా రూపొందించిన ఉపనిషత్రసంగాలు గ్రంథాలను, శ్రీశివానంద రాజయోగ గ్రంథాన్ని, సద్గురు స్తుతిమాల, సద్గురు శ్రీశివానంద మంత్రం, శ్రీగురుమంత్రం, శ్రీగంగా అమ్మవారి మంత్రం కరదీపికలను, వివేరా 2023 క్యాలెండర్‌ను, శ్రీగురుధామ్ సద్గురు క్యాలెండర్‌ను వెంకటరమణ-వసంతలక్ష్మి గురుదంపతులు, రాజ్‌కుమార్ ఆవిష్కరించారు. కాగా జగ్గయ్యపేట మండలంలోని బలుసుపాడు శ్రీగురుధామ్‌లో గెంటేల ఆనందశంకర్ సద్గురు భగవాన్లకు పంచామృతాభిషేకాలు, పుష్పాభిషేకాలను వైభవంగా నిర్వహించారు. సద్గురు మూర్తిని పుష్పమాలలతో దివ్యంగా అలంకరించిన భక్తులు నక్షత్ర హారతులతో నీరాజనాలిర్పంచారు.

# వాణిజ్యం

## వాహన పరిశ్రమ వృద్ధి కష్టమే: మారుతీ ఛైర్మన్

**ముంబై, డిసెంబరు 20:** భారత వాహన పరిశ్రమలో కీలక విభాగం అయిన చిన్న కార్లపై నియంత్రణా భారం అధికంగా ఉందని మారుతీ సుజుకి ఇండియా ఛైర్మన్ ఆర్‌సి భార్గవ తెలిపారు. అలాగే అన్ని విభాగాల వాహనాలపై ఏకరీతి పన్ను వ్యవస్థ ఉందని తెలిపారు. దీనివల్ల వాహన రంగ వృద్ధికి మేలు జరగదని పేర్కొన్నారు. చిన్న కార్ల కొనుగోళ్లు పూర్వస్థాయిలో జరగడం లేదన్నారు. ఇది వాహన పరిశ్రమతో పాటు దేశానికీ మంచిది కాదని ఓ కార్యక్రమంలో అన్నారు. భారత తయారీ రంగం వేగంగా వృద్ధి చెందితేనే దేశ ఆర్థిక వృద్ధి రేటు పరుగులు పెడుతుందని భార్గవ అన్నారు. ప్రధాని మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం ఆదిశగా చర్యలు చేపడుతున్నప్పటికీ, అంతగా ఫలితాలు రావడం లేదన్నారు. క్షేత్రస్థాయి అమలులో లోపాలే దీనికి కారణమన్నారు. వాహన పరిశ్రమలో ఆరోగ్యకరమైన వృద్ధి నమోదు కావాల్సిన అవసరం ఉందన్నారు. కార్ల కొనుగోలులో కొత్త కస్టమర్ల సంఖ్య పెరిగితేనే అది సాధ్యమవుతుందన్నారు. ఫలితంగా మొత్తం కార్లు వినియోగించే వారి సంఖ్య పెరిగి మొత్తం పరిశ్రమకు ప్రయోజనం ఉంటుందన్నారు. ప్రస్తుతం పెద్ద కార్ల విభాగాల్లో మాత్రమే వృద్ధి కనిపిస్తోందన్నారు. ఈ నేపథ్యంలో అన్ని విభాగాల్లో ఏకరీతి పన్ను వ్యవస్థ ఉండడం సరికాదన్నారు. ప్రస్తుతం ఆటోమొబైల్స్‌పై 28శాతం జిఎస్‌టితో పాటు వాహన రకాన్ని బట్టి ఒక శాతం నుంచి 22 శాతం వరకు అదనపు సెస్సు విధిస్తున్నారు. పూర్తిగా తయారుచేసిన యూనిట్లుగా దిగుమతి చేసుకున్న కార్లపై ఇంజిన్ పరిమాణం, ధర, బీమా, రవాణ అన్నింటినీ పరిగణనలోకి తీసుకొని 60శాతం నుంచి 100 శాతం మధ్య కస్టమ్స్ సుంకాన్ని విధిస్తున్నారు. విద్యుత్తు వాహనాల విషయానికి వస్తే, చిన్న, పెద్ద తేడా లేకుండా అన్ని రకాల కార్లపై 5శాతం జిఎస్‌టి విధిస్తున్నారని భార్గవ గుర్తుచేశారు. దీంతో ఇక్కడ కూడా ఏకరీతి పన్ను వ్యవస్థ అమలవుతోందన్నారు. ఆటో రంగంపై ఇలా భారీ పన్నుల వల్లే పరిశ్రమ వృద్ధిపై ప్రతికూల ప్రభావం పడుతోందని తెలిపారు.



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, డిసెంబరు 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయమే ప్రతికూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు మధ్యాహ్నానికి ఇంట్రాడే కనిష్టాలకు చేరుకున్నాయి. కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో సూచీలు భారీగా పెరిగాయి. అయితే లాభాల్లోకి మాత్రం రాలేకపోయాయి. ఒకదశలో సెన్సెక్స్ దాదాపు 600 పాయింట్లు లాభపడింది. చివరికి 103.90 పయింట్లు నష్టపోయి 61,702.29 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 35.15 పాయింట్లు నష్టపోయి 18,385.30 పాయింట్ల వద్ద నిలిచింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలర్‌తో మారకంలో రూపాయి విలువ రూ.82.77 వద్ద నిలిచింది. టిసిఎస్, రిలయన్స్ ఇండస్ట్రీస్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, సన్‌ఫార్మా, నెస్లే ఇండియా, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టాటా మోటార్స్, హిందుస్థాన్ యూనిలీవర్, మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, మారుతీ సుజుకి, ఎల్‌అండ్‌టి, ఎన్‌టిపిసి, టెక్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టపోయాయి. ఎల్ఐసి షేరు ఇంట్రాడేలో మూడు శాతానికిపైగా పెరిగి రూ.754.40 వద్ద ఆరు నెలల గరిష్టానికి చేరింది. ప్రమోటర్లు డిసెంబరు 20న బ్లాక్ డీల్స్ ద్వారా రూ.800 కోట్ల విలువైన షేర్లను విక్రయించే అవకాశం ఉందన్న వార్తల నేపథ్యంలో డాలర్ ఇండియా షేరు 1.71 శాతం క్షీణించి రూ.578.85 వద్ద నిలిచింది.

## అంబానీ, అదానీలతో పోటీకి విప్రో సై

**ముంబై, డిసెంబరు 20:** దేశంలోని అన్ని ప్రముఖ బిజినెస్ గ్రూప్స్ తమ వ్యాపారాల విస్తరణలో భాగంగా అనేక రంగాల్లోకి ప్రవేశించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ క్రమంలోనే దేశంలోని 4వ అతిపెద్ద ఐటి సేవల సంస్థ విప్రో గ్రూప్‌కు అనుబంధంగా ఉన్న విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ లైటింగ్, ఆహార ఉత్పత్తుల రంగంలో తన వ్యాపారాన్ని విస్తరించేందుకు కేరళకు చెందిన ప్రఖ్యాత నిరాపారాను కొనుగోలు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. కొన్ని నెలల కిందట దేశీయ ఆహార ఉత్పత్తుల మార్కెట్లోకి ప్రవేశించే ప్రణాళికను ప్రకటించింది. దీని కొంద స్నాక్స్, సుగంధ ద్రవ్యాలు, సిద్ధంగా ఉన్న ఆహార ఉత్పత్తులను విక్రయించాలని నిర్ణయించింది. ఈ క్రమంలో విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ లైటింగ్ వ్యాపారాన్ని విస్తరించడానికి కేరళ ప్రసిద్ధ నిరపారా కంపెనీని సొంతం చేసుకుంటోంది. దీనికి సంబంధించిన డీల్‌పై ఇప్పటికే సంతకాలు జరిగాయి. కంపెనీకి కుక్ విభాగంలో స్థిరమైన స్థానం ఉందని నిరపారా వెల్లడించింది. కేరళ కేంద్రంగా వ్యాపారాన్ని నిర్వహిస్తున్న నిరపారాకు తన వ్యాపారంలో 63శాతం కేరళ నుంచి వస్తుండగా, 8శాతం భారతదేశంలోని ఇతర ప్రాంతాల నుంచి వస్తోంది. ఇదే క్రమంలో కంపెనీ తన వ్యాపారంలో అంతర్జాతీయ మార్కెట్ల నుంచి 29శాతాన్ని సంపాదిస్తోంది. గల్ఫ్ దేశాల నుంచి నిరపారా తన వ్యాపారాన్ని ఎక్కువగా పొందుతోందని విప్రో ఎంటర్‌ప్రైజెస్ మేనేజింగ్ డైరెక్టర్ వినీత్ అగర్వాల్ వెల్లడించారు. 1976లో ప్రారంభించబడిన నిరపారా మసాలా దినుసులతో పాటు రెడీమేడ్ పుడ్డింగ్ పౌడర్‌కు ప్రసిద్ధి చెందింది. కేరళ ప్రజలు రోజూ ఉపయోగించే ఉత్పత్తులను నిరపారా ఇంట్లోనే తయారు చేసి విక్రయిస్తోంది. నిరపారా బ్రాండ్ మసాలా దినుసులు, అప్పం, ఇడియప్పం, దోస, ఇడ్లీ మొదలైన వాటికి సంబంధించిన రైస్ పౌడర్‌లు కీలక ఉత్పత్తులుగా ఉన్నాయి. ఎఫ్ఎంసిజి రంగంలో రిలయన్స్ ఇండిపెండెన్స్ పేరుతో పోటీకి సిద్ధం అవుతుండగా, అదానీ విల్మర్ పేరుతో అదానీ గ్రూప్ కూడా భారత వ్యాపారంలో ఉంది. అయితే ఇప్పటికే అనేక ఉత్పత్తులతో ప్రజలకు చేరువైన విప్రో కన్జ్యూమర్ దానిని మరింతగా విస్తరించేందుకే చర్యలు చేపట్టింది. నిషా అంబానీ రాకలో రిలయన్స్ రిటైల్ వెంచర్స్ వ్యాపారం శరవేగంగా వృద్ధి చెందుతోన్న సంగతి విదితమే. దేశంలో ఎఫ్ఎంసిజి రంగం చాలా పెద్దది మాత్రమే కాకుండా అన్ని వర్గాల ప్రజలను కవర్‌చేస్తున్నందన చాలా కంపెనీలు ఈ రంగంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నాయి.



## హెచ్‌డిఎఫ్‌సి వడ్డీరేట్లు పెంపు

**ముంబై, డిసెంబరు 20:** హెచ్‌డిఎఫ్‌సి తన ఆర్‌పిఎల్‌ఆర్ (రిటైల్ ప్రైమ్ లెండింగ్ రేట్)ను 35 బేసిస్ పాయింట్ల మేర పెంచింది. దీంతో కనీస రేటు 8.65 శాతానికి చేరింది. సవరించిన రేటు ఈ నెల 20 అంటే మంగళవారం నుంచి అమల్లోకి వచ్చింది. గృహరుణాలపై 8.65 శాతం వడ్డీ ఉంటుందని, అయితే ఇది 800, ఆపైన క్రెడిట్ స్కోరు ఉన్న వారికి మాత్రమేనని తెలిపింది. ఇది పరిశ్రమలోనే అతి తక్కువ రేటు అని వివరించింది. ప్రస్తుతం 740 పైన క్రెడిట్ స్కోరు ఉన్న వారికి 8.75 శాతం వడ్డీకి ఎస్‌బిఐ గృహ రుణాలిస్తోంది. ఈ ఆఫర్ 2023 జనవరి 31 వరకు మాత్రమే అమల్లో ఉంటుంది. మామూలుగా అయితే 800 క్రెడిట్ స్కోరు పైన ఉన్నవారికి ఎస్‌బిఐ గృహ రుణ వడ్డీ 8.9శాతంగా ఉంటుంది. ఇదేవిధంగా ఐసిఐసిఐ బ్యాంకు కూడా పండుగ ఆఫర్ కింద 750పైన స్కోరు ఉన్నవారికి 8.75 శాతానికే రుణాలిస్తోంది. ఈ ప్రత్యేక రేటు డిసెంబరు 31 వరకు మాత్రమే. బ్యాంకు సాధారణ రేటు 8.95శాతం నుంచి ప్రారంభమవుతుంది.



## మస్క్‌ని వెనక్కి నెట్టిన అదానీ

**ముంబై, డిసెంబరు 20:** గౌతమ్ అదానీ ప్రపంచ సంపన్నుల జాబితాలో ఎలాన్ మస్క్ కంటే వెనుకబడి ఉండవచ్చు, కానీ గత యేడాది కాలంలో అదానీ కొన్ని విషయాల్లో మాత్రం ట్విట్టర్ సిఇఒను ఓడించి కొత్త స్థానాన్ని సాధించాడు. దీనికి ప్రధాన కారనం 2022లో ఎలాన్ మస్క్ సంపద భారీగా క్షీణించడమే. కేవలం ఒక్క యేడాదిలో ఎలాన్ మస్క్ 114 బిలియన్ డాలర్ల సంపదను కోల్పోయాడు. ఇదే సమయంలో భారత పారిశ్రామికవేత్త అదానీ సంపద మాత్రం విపరీతంగా పెరిగిపోయింది. 2022 బాగా కలిసొచ్చింది కేవలం గౌతమ్ అదానీకి అనటం అతిశయోక్తి కాదు. ఎందుకంటే ఈ కాలంలో ఆయన ప్రపంచ కుబేరుల్లో 3వ స్థానాన్ని అధిరోహించారు. ఆసియా నుంచి ఈ ఘనతను సాధించిన తొలి వ్యాపారవేత్తగా కూడా ఈయనే నిలిచారు. అనేక కంపెనీలను కొనుగోలు చేయడంతో పాటు తన సంపదను 49 బిలియన్ డాలర్లకుపైగా పెంచుకు న్నారు. గౌతమ్ అదానీ 2022లో అత్యధికంగా సంపాదిస్తున్నవారి జాబితాలో నంబర్-1గా నిలిచారు. ఇదే సమయంలో ఎలాన్ మస్క్ మాత్రం ఈ జాబితాలో అట్టడుగు స్థానానికి చేరుకున్నారు. ట్విట్టర్ కొనుగోలు నిర్ణయంతో ఎలాన్ మస్క్ సంపద కరిగిపోయింది. పైగా సమయానికి ట్విట్టర్ డీల్‌ముగించడం కోసం తప్పని పరిస్థితుల్లో ఆయన తన టెస్లా వాటాలను కూడా అమ్ముకోవాల్సి వచ్చింది. అలా ట్విట్టర్ కంపెనీని సొంతం చేసుకున్నప్పటి నుంచి ఆయన సంపదలో క్షీణత కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలో 40 బిలియన్ డాలర్లు విలువైన టెస్లాషేర్లను ఈయేడాది విక్రయించారు. సంపద క్షీణత తర్వాత ఆయన ఆస్తి విలువ ప్రస్తుతం 156 బిలియన్ డాలర్లుగా ఉందని తెలుస్తోంది. 2022లో మస్క్ సంపాదన అత్యల్పంగా నమోదైంది. గుజరాత్, అహ్మదాబాద్ వ్యాపారవేత్త అయిన అదానీ 60యేళ్ల వయస్సులో అలుపెరుగని బాటసారిగా మారారు. ప్రపంచ కుబేరుల్లో మూడోస్థానంలో నిలిచిన గౌతమ్ అదానీ సంపద 125 బిలియన్ డాలర్లుగా ఉంది.



## యుపిఐ లావాదేవీలకూ బీమా

**ముంబై, డిసెంబరు 20:** యుపిఐ లావాదేవీలకూ బీమా సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. దీనికోసం హెచ్‌డిఎఫ్‌సి ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు పేటిఎం మొబైల్ అప్లికేషన్ మాతృ సంస్థ వన్97 కమ్యూనికేషన్స్ వెల్లడించింది. మోసపూరిత లావాదేవీ జరిగినప్పుడు రూ.10వేల వరకు బీమా రక్షణ లభిస్తుందని పేర్కొంది. దీని కోసం యేడాదికి రూ.30 ప్రీమియంగా చెల్లించాల్సి ఉంటుంది. త్వరలోనే యేడాదికి రూ.లక్ష వరకు లావాదేవీలనూ దీని పరిధిలోకి తీసుకురాబోతున్నట్లు పేర్కొంది. పేటిఎం యాప్‌లో పేమెంట్ ప్రొటెక్ట్‌ను ఎంచుకుని పేరు, మొబైల్ నంబర్ నమోదు చేసి, ప్రీమియం చెల్లించడం ద్వారా ఈ పాలసీని ఎంచుకోవచ్చని వెల్లడించింది. యుపిఐ ఆధారిత డిజిటల్ చెల్లింపులపై నమ్మకం పెంచడంతో పాటు, సైబర్ నేరాల వల్ల వినియోగదారులు ఆర్థికంగా నష్టపోకుండా చూసేందుకు ఈ బీమా తోడ్పడతుందని పేటిఎం చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ భవేశ్‌గుప్తా తెలిపారు. యుపిఐ, వ్యాలెట్ ద్వారా జరిగిన డిజిటల్ ఆర్థిక లావాదేవీలను హామీ ఇచ్చిన మేరకు కవర్‌చేస్తుంది. ఏదైనా యుపిఐ మోసపూరిత లావాదేవీలను ఈ పాలసీ కవర్ చేస్తుంది. మొబైల్ వ్యాలెట్ నుంచి అనధికారిక చోరీ నుంచి రక్షణ కల్పిస్తుంది. ఫిషింగ్, ఇ-మెయిల్ స్పూఫింగ్ ద్వారా వచ్చే నష్టాలను బీమా మొత్తం వరకు కవర్ చేస్తుంది. మోసపూరిత లావాదేవీల కారణంగా ఇఎంఐ చెల్లింపులు మిస్ అయినా, కనీస బ్యాలెన్స్ నిర్వహించక పోయినా బ్యాంకులు విధించే ఛార్జీలను హామీ ఇచ్చిన మొత్తం వరకు కవలర్ చేస్తుంది. కార్డు, మొబైల్, ల్యాప్‌టాప్, ఇతర డివైజులు దొంగిలించడం కారణంగా జరిగిన మోసాలను పాలసీ కవర్ చేయదు. పరిమితం చేసిన వెబ్‌సైట్‌లు, గ్యాంబ్లింగ్, ప్రొఫెషనల్, బిజినెస్ కార్యకలాపాల వల్ల జరిగిన మోసాలు, క్రిప్టో కరెన్సీ నష్టాలను కవర్ చేయదు.







## రంజీల్లోను రాణిస్తున్న సూర్యభాయ్!

### 80 బంతుల్లోనే 90 పరుగులు

**న్యూఢిల్లీ:** టీమిండియా 360 డిగ్రీస్ బ్యాటర్ సూర్యకుమార్‌యాదవ్ తన ఆటతీరుతో మరోసారి టాప్‌ట్రెండింగ్ అయ్యాడు. టెస్టుమ్యాచ్‌లో ఆడేందుకు బిసిసిఐకి దరఖాస్తుచేసిన ఎస్కేవై కీలక ఇన్నింగ్స్ ఆడుతున్నాడు. హైదరాబాద్‌తోజరుగుతున్న రంజీమ్యాచ్‌లో కేవలం 80 బంతుల్లోనే 90 పరుగులుచేసాడు. వీటిలో 15ఫోర్లు ఒకసిక్స్ ఉన్నాయి. తన ట్రేడ్‌మార్క్ షాట్లతో మైదానం నలువైపులా బంతిని తరలించి అలరించాడు. ఒక ఓవర్‌లో వరుసగా నాలుగుఫోర్లు బాది ఔరా అనిపించాడు. మూడేళ్ల తర్వాత టెస్టుమ్యాచ్ ఫార్మాట్ ఆడుతున్న సూర్య ఆడిన తొలి మ్యాచ్‌లోనే అద్భుతంగా రాణించి పునరాగమనం ఘనంగా చాటిచెప్పాడు. అజింక్య రహానె సారథ్యంలోని ముంబై జట్టు ప్రస్తుతం హైదరాబాద్‌తో రంజీట్రోఫీ మ్యాచ్ ఆడుతోంది. టాస్ ఓడి తొలుత ముంబై జట్టు బ్యాటింగ్‌చేసింది. జట్టు ఆటగాడు ఎస్కేవై 112.50 స్ట్రైక్‌రేట్‌తో కేవలం 80 బంతుల్లో 90 పరుగులతో మంచి ఇన్నింగ్స్ ఆడాడు. సూర్యకుమార్ ఇన్నింగ్స్ చూస్తుంటే రెడ్‌బాల్‌కాదు వైట్‌బాల్‌క్రికెట్ ఆడుతున్నాడేమో అనిపించింది. ధాటిగా ఆడిన సూర్య సెంచరీ మాత్రం పూర్తిచేయలేకపోయాడు. 90 పరుగుల వ్యక్తిగత స్కోరువద్ద శశాంక్ మల్హోత్రా ఆడిని ఔట్‌చేసాడు. సూర్య ఔట్ అయ్యే సమయానికి ముంబై జట్టు రెండు వికెట్ల నష్టానికి 176 పరుగులుచేసింది. సూర్య ఇన్నింగ్స్‌పై సోషల్‌మీడియాలోప్రశంసల జల్లు కురుస్తోంది.

## సొంతగడ్డపై పాక్‌కు ఘోర పరాభవం

### సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన ఇంగ్లండ్





**కరాచి:** సొంతగడ్డపై పాకిస్థాన్‌కు ఊహించని పరాభవం ఎదురైంది. కరాచీ టెస్టులోనూ ఓడిన పాకిస్థాన్ 0:3 తేడాతో సిరీస్‌ను కోల్పోయింది. ఇంగ్లండ్ జట్టు క్లీన్ స్వీప్‌చేసింది. స్వదేశంలో పాక్‌జట్టు టెస్టుల్లో వైట్‌వాష్‌కు గురవడం చరిత్రలో ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈసిరీస్‌లో అన్ని విభాగాల్లోను విఫలమైన పాకిస్థాన్ దారుణ ఓటమిని మూటగట్టుకుంది. ఇంగ్లండ్ బేజ్ బాల్ దెబ్బకు పాక్ చిత్తుగా ఓడిపోయింది. కరాచి టెస్టులో 112/2తో నాలుగోరోజు ఆటప్రారంభించిన ఇంగ్లండ్ ముంగిట 55 పరుగుల టార్గెట్ ఉంటే 11.1 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి ఆజట్టు 8 వికెట్లతేడాతో గెలిచింది. పాక్‌పై తొలిసారిగా టెస్టుసిరీస్‌ను 3:0తేడాతో క్లీన్‌స్వీప్‌చేసింది. బెన్‌స్టోక్స్ కెప్టెన్సీలో బేజ్‌బాల్ అప్రోచ్‌తో దూకుడైన క్రికెట్ ఆడుతున్న ఇంగ్లండ్ గత 10 టెస్టుల్లో తొమ్మిది మ్యాచ్‌లు గెలిచి ఒక్క టెస్టులోనే ఓడటం గమనార్హం. 17 ఏళ్ల తర్వాత టెస్ట్ సిరీస్ ఆడేందుకు పాక్ గడ్డపై అడుగు పెట్టిన ఇంగ్లండ్ రావల్పిండి వేదికగా జరిగిన తొలిటెస్టులో 74 పరుగుల తేడాతో గెలిచింది. చివరిరోజు మరికాసేపట్లో ముగుస్తుందనగా చివరి వికెట్‌తీసిన ఇంగ్లండ్ బైలర్లు ప్లాట్ పిచ్‌పై జట్టును గెలిపించారుజ. ఇక ముల్తాన్ వేదికగా జరిగిన రెండోటెస్టును డ్రాగా ముగించేందుకు పాక్ పోరాడినా ఫలితం లేకపోయింది. చివరి సెషన్‌లో పాకిస్థాన్ వికెట్లుకోల్పోయి 27 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌కు వదిలేసింది. దీనితో మరో టెస్టు ఉండగానే సిరీస్ ఇంగ్లండ్ పరం అయింది. రెండుటెస్టుల విజయం ఊపుతో ఉన్న ఇంగ్లండ్ కరాచీ టెస్టులోనూ సత్తాచాటింది. తొలి ఇన్నింగ్స్‌లో పాక్ 304 పరుగులకు ఆలౌట్ కాగా హ్యారీబ్రూక్‌సెంచరీతో ఇంగ్లండ్ 354 పరుగులుచేసింది. రెండో ఇన్నింగ్స్‌లో అరంగేట్ర స్పిన్నర్ రెహాన్ అహ్మద్ ఐదు వికెట్లు, జాక్‌లీచ్ మూడు వికెట్లతో సత్తా చాటడంతో పాక్ 216 పరుగులకే పరిమితం అయింది. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం కారణంగా 166 పరుగుల విజయయలక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ మూడోరోజు ఆటముగిసేసమయానికి 17 ఓవర్లలోనే రెండు వికెట్ల నష్టానికి 112 పరుగులుచేసింది. నాలుగోరోజు ఉదయం 11.1 ఓవర్లు ఆడిన ఇంగ్లండ్ లక్ష్యం సాధించింది. బెన్‌డకెట్ 78 బంతుల్లో 82 పరుగులుచేస్తే బెన్‌స్టోక్స్ 43 బంతుల్లో 35పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు.



## సన్‌రైజర్స్ జట్టులోకి మయాంక్ అగర్వాల్

**ముంబయి:** ఐపిఎల్ 2023 వేలానికి సమయం వచ్చేకొద్దీ ఫ్రాంఛైజీలు ఆసక్తిచూపిస్తున్న ఆటగాళ్ల జాబితా పెరుగుతోంది. మయాంక్ అగర్వాల్‌ను ఆరెంజ్ ఆర్మీ వేలంలో దక్కించుకుంటుందని మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ అన్నాడు. మాజీ క్రికెటర్ ఆకాశ్‌చోప్రాసైతం ఇదే తరహా అభిప్రాయం వ్యక్తంచేసాడు. సన్‌రైజర్స్ మయాంక్ అగర్వాల్‌ను ఎంపికచేస్తుంది. జట్టుకు దూకుడు చూపించే ఓపెనర్ అవసరం. చాలా ఏళ్లపాటు జట్టును ముందుకు నడిపిన కేన్ విలియమ్సన్‌కూడా ఇపుడు సన్‌రైజర్స్‌లో లేడు. మయాంక్‌అగర్వాల్‌కు కెప్టెన్‌గా పనిచేసిన అనుభవం ఉంది. స్వేచ్ఛగా షాట్లు ఆడతాడు. స్వార్థంలేకుండా ఆడతాడు. మయాంక్‌ను కెప్టెన్‌గా నియమించే యోచనలో ఆరెంజ్ మేనేజ్‌మెంట్ ఉండొచ్చని ఇర్ఫాన్ అన్నాడు. ఐపిఎల్‌సీజన్‌కోసం మయాంక్‌స్థానంలో శిఖర్‌ధావన్‌ను కెప్టెన్‌గా నియమించిన పంజాబ్‌కింగ్స్ మయాంక్ అగర్వాల్‌ను వేలానికి వదిలేసింది. గతంలో ఆర్సీబి, ఢిల్లీ కేపిటల్స్, రైజింగ్‌పూణె, సూపర్‌జెయింట్స్ తరపున ఆడాడు. ఈ వేలంలో తొలిసెట్‌లో మయాంక్‌పేరు కనిపిస్తోంది. సన్‌రైజర్స్ జట్టులోప్రస్తుతం అబ్దుల్ సమద్, ఐడెన్‌మార్‌క్రమ్, రాహుల్‌త్రిపాఠి, గ్లెన్‌ఫిలిప్స్ వంటి బ్యాటర్లున్నారు. అభిషేక్‌శర్మ, వాషింగ్టన్ సుందర్ పరంగా స్పిన్ ఆల్‌రౌండర్లున్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.